# The
# Andhra Pradesh Legislative Assembly Debates

*[ Part II - Proceedings other than Questions and Answers ]*

OFFICIAL REPORT

---

## *41st Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**Wednesday the 12th March, 1958**

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

*( See Part I )*

### STARTING OF THE ENGINEERING COLLEGE AT WARANGAL

శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ):—అధ్యక్షా, Central Sponsered ఇంజనీరింగ్ కాలేజి వరంగల్‌లో పెట్టడం విషయమై విద్యార్థిలోకంలో, కొన్ని ఊహాగానాలవల్ల ఆందోళనగా ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేసి ఊహాగానాలకు, ఆందోళనకు అవకాశం లేకుండా చేస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

విద్యాశాఖామంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) :— అది decide కాలేదు. సెంట్రల్ గవర్నమెంట్ యింకా పూర్తిగా decision తీసుకొనలేదు.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి):- ఈ విషయం మొన్న ఎవరో mention చేసినప్పుడు చెప్పాను. కొంతమంది మిత్రులు శాసన సభ్యులు, deputation గా వచ్చినప్పుడు వరంగల్‌లో ఆ కాలేజే పెట్టుతామని చెప్పాను. ఇంజనీరింగ్ కాలేజి పెట్టాలని చాలా రోజులక్రిందటే నిర్ణయానికి వచ్చాము. దానికేమీ సందేహంలేదు. కాని ఎందుకు ఈ సందేహాలు వస్తున్నాయో నాకు అర్థంకావటంలేదు.

వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజీ పెట్టుతామని, – సెంట్రల్ కాలేజీ వస్తుందో రాదో అనే సమస్య ఉన్నప్పటికీకూడా – చెప్పాము. సెంటరుయొక్క కాలేజీ రానీ, రాకపోనీ – వరంగల్‌లో ఒక కాలేజీ పెడుతుంది స్టేట్ గవర్నమెంటు – అని చెప్పాము. ఇంతలోపల సెంట్రల్ గవర్నమెంటు కాలేజీ వస్తుందన్నారుగాని, యింతవరకు finalise కాలేదు. "మాకు అదేకావాలి" అన్నారు. అదేపుచ్చు కోండి, నాకు ఏమీ ఆక్షేపణలేదని చెబుతున్నాను. కాని సెంట్రల్ గవర్నమెంటు కూడా ఒప్పుకోవాలి. ఇక్కడనే పెట్టాలి, అక్కడనే పెట్టాలి, అని నేను చెప్పితే కాదు. డబ్బుయిచ్చేది సెంట్రల్ గవర్నమెంటు. మేము రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ కాలేజీని వరంగల్‌లో పెట్టమని నిస్సందేహంగా చెబుతాము. వారుకూడా దానికి అంగీకరించాలి. సెంట్రల్ కాలేజీ అనేది ఒక్క రాష్ట్రానికేకాదు, నాలుగు రాష్ట్రాలకో, అయిదు రాష్ట్రాలకో కలిపి ఒకచోట పెడతామంటున్నారు. అది వారు వరంగల్‌లో పెట్టితే సంతోషిస్తామని, వరంగల్‌లో పెట్టమని, మీ అందరి తరపున కోరతాను. వారుకూడా ఆ స్థలము పరిశీలించి అక్కడ పెట్టుటకు అంగీకరిస్తే నేను మీ అందరి కన్న ఎక్కువ సంతోషిస్తాను. కాని ఈ విషయం పలుచోట్ల, పలుమార్లు చెపుతూ ఉండటం నిజంగా కాలేజీ కనేకాదు. నాకు తెలుసు సుదర్శనరావుగారు ఆ బాధతోనే ప్రశ్నలువేస్తున్నారు. నేను వారికి చెప్పాను ఈ కాలేజీ అక్కడనే ఉంటుంది. సెంట్రల్ కాలేజీ పెట్టటానికి నాకు ఏమీ ఆక్షేపణలేదు. కాని బయట కొందరు చేస్తున్న దుష్ప్రచారమునకు సరైన సమాధానం యిస్తే మంచిదనే ఉద్దేశంతో వారు ఈ ప్రశ్నవేశారని తెలుసు. కాబట్టి ఏ సందేహం పెట్టుకోవద్దని, ఏదో కొందరు రాజకీయ ప్రయోజనాలకోసము చేస్తున్న ప్రచారానికి లొంగవద్దని నేను యిక్కడ శాసనసభ్యులకు బయట ఉన్న ప్రజానీకానికికూడా తెలియచేసుకుంటున్నాను. (హర్షధ్వానాలు)

## *Announcement re-change of date in receipt of nominations to public Accounts Committee etc.*

మిస్టర్ స్పీకర్:—Public Accounts Committee, Estimates Committee, Privileges Committee ఈ మూడు కమిటీలకు nominations 18వ తేదీ ఒంటిగంటకని యిదివరకు నేను ప్రకటించాను. కొన్ని యిబ్బందులు ఉన్నవన్నారు. అందువల్ల 28 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు మార్చిన విషయం గౌరవ సభ్యులందరు గమనించవలెనని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం):—ఆ యిబ్బందులు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:— చెప్పనవసరంలేదు. ఇప్పుడు 28 వ తేదీ అని నిర్ణయించాము. దానిలో మార్పులేదు.

## Nomination of members to House Committee

మిస్టర్ స్పీకర్:—22 వ ఫిబ్రివరి వాయిదాపడిన ప్రశ్నలు 13 మార్చికి తీసు కొందామని చెప్పాను. కనుక అవిరేపు తీసుకొనబడును.

హౌస్ కమిటీకి 202 రూలు ప్రకారం యీ క్రిందివారిని నియమిస్తున్నాను

1) శ్రీ కె సుబ్బారావు
2) ,, ఎ. పి. సుబ్బారెడ్డి
3) ,, మంతెన వెంకటరాజు
4) ,, దావర్ హుస్సేన్
5) ,, ఇ. బసప్ప
6) ,, కె. సుదర్శనరావు
7) శ్రీమతి వాణీ రమణారావు
8) ,, ఎ. కమలాదేవి
9) శ్రీ బి. ధర్మభిక్షం
10) ,, ఎ. ఎరుకునాయుడు
11) ,, పి. నరసింహప్పారావు
12) ,, రాజా సాగి సూర్యనారాయణరాజు
13) ,, పేట బాపయ్య
14) డా॥ యమ్. రంగయ్య
15) శ్రీ మాధవరావు.

డిప్యూటీ స్పీకర్ ఛైర్మెన్‌గా ఉంటారు.

## Select Committee Report on the Andhra Pradesh urban Areas Surcharge Property Tax Bill 1958.

*The Minister for Local Administration (Sri K. Brahma nanda Reddi)*: Sir, I beg to present the report of the Select Committee on the Andhra Pradesh Urban Areas Surcharge Property Tax Bill, 1958.

*Mr. Speaker*: The report is presented.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, సెలక్టుకమిటీ రిపోర్టులో, ఆ కమిటీ ప్రొసీడింగ్స్‌కూడ వేయాలని మేము అనుకొన్నాము. కాని ఆ ప్రొసీడింగ్స్ రాలేదు. ఆ ప్రొసీడింగ్స్‌ను సప్లమెంటరీగానన్నా సప్లయి చేయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- డిటెయిల్డ్ ప్రొసీడింగ్స్ ఇవ్వటం అలవాటు లేదని సెక్రటరీగారు చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- లేదంటి. ఇదివరకు ఇచ్చారండి. ఇది వరకు డౌరీ బిల్లుమీద ఎవరెవరు ఏ అభిప్రాయాలు ఇచ్చారో, అవికూడ సెలక్టుకమిటీ రిపోర్టుతోపాటు ఇచ్చారు. మేము కమిటీ సమావేశంలో అడిగాము. వారు అప్పుడు డిటెయిల్డ్ ప్రొసీడింగ్స్ ఇస్తామని చెప్పారు. ఆ విధంగా వారు అంగీకరించటం జరిగింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, వారు కొంచెం అపార్థం చేసుకొన్నట్లు ఉన్నారంటి. అట్లా డిటెయిల్డ్‌గా ఇస్తే, అది ఒక పెద్ద వాల్యూమ్ అవుతుంది. "Gist of what is said by each member" ఇవ్వవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ లెక్క ప్రకారం చూసినా, అదికూడా రాలేదండి. ఆ కమిటీ సమావేశంలో మేము ఫుల్ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరినట్లు వారు అంగీకరించారు. ఆ ప్రొసీడింగ్స్ మొత్తంగా పబ్లిష్ చేస్తామని చెప్పారు. కాని "జిస్ట్ ఇస్తామన్నాము" అని అంటున్నారు. మేము మిస్అండర్‌స్టాండ్ చేశామేమో.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఈ బిల్లు వచ్చేటప్పటికి జిస్టుకూడ సభ్యులకు అందజేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : జిస్టుకాదు మేము అడిగింది ; మొత్తం ప్రొసీడింగ్స్ అడిగాము. ఆ విధంగా కమిటీలో అడిగాము. వారు ఇవ్వటానికి ఎగ్రీ అయ్యారు.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : మేము ఆ కమిటీలో ప్రొసీడింగ్స్ ఇవ్వాలని అడిగాము. ప్రెసిడెంటుగా ఉన్న గోపాలరెడ్డిగారు కూడ అందుకు ఎగ్రీ కావటం జరిగింది. ఇప్పుడు అది జిస్టు రూపంలో గాని, మరొక రూపంలోగాని ఎందుకు ఇవ్వబడుతుందో అర్థంకావటం లేదు. ఆ నాడు షార్టుహేండ్ రిపోర్టర్స్ ఉన్నారు. వాళ్ళను కనుక్కొని అయినా, మినిస్టర్‌గారు స్పష్టమైన నిర్ణయానికి వస్తే మంచిది. ఫుల్ ప్రొసీడింగ్స్ ఇవ్వటానికి ప్రెసిడెంట్‌గా గోపాలరెడ్డి గారు స్పష్టంగా యాక్సెప్టు చేశారు. అప్పుడు ప్రసిడెంటుగా గోపాలరెడ్డిగారు ఉన్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అప్పుడు వారూ ఉన్నారు. నేను కూడా ఉన్నాను.

శ్రీ యస్. సంజీవరెడ్డి: అదికాదండి. అక్కడ ఉన్న రిపోర్టర్స్, వాటి పైన జేస్ చేసే యీ జిస్ట్ ఇస్తామన్నారు. అక్కడ మినిస్టర్ ఉన్నారు. కన్సర్న్డ్ మెంబర్సు ఉన్నారు. ఇప్పుడు ఫర్దర్‌గా వెరిఫై చేసుకోవాలన్న క్వశ్చన్ ఎట్లా ఎరైజ్ అవుతుందో నాకు తెలియదు. వారు ఒపీనియన్ ఎక్స్‌ప్రెస్ చేసి ఉండవచ్చు. "నేను అక్కడ ఉన్నానని" మినిస్టర్‌గారు చెప్పినపుడు తిరిగి ఫర్దర్ వెరిఫికేషన్ కోరటం సరైందికాదు.

శ్రీ కె. యల్. నరసింహారావు: మేముకూడ మెంబర్సుగా అక్కడ ఉన్నాము. అక్కడ మంత్రిగారు ఉన్నారు. అందరంకూడ ఉన్నాము. అక్కడ మేము అడగటం జరిగింది. మాటవరుసకే అనండి, హృదయపూర్వకంగా అనండి, వారు ఫుల్ ప్రొసీడింగ్స్ ఇవ్వటానికి యాక్సెప్ట్ చేశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (నెల్లూరు): వారు యాక్సెప్ట్ చేసినట్లు మాకు ఎక్కడా వినపడలేదు, మేముకూడా అక్కడ ఉన్నాము.

మిస్టర్ స్పీకర్: కొందరు ఇస్తామన్నారని అంటున్నారు. కొందరు అనలేదని అంటున్నారు. మనం మధ్యస్థంగా ఆలోచిద్దాము. మంత్రిగారిని తప్పకుండా జిస్ట్‌ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:. ఇస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అధ్యక్షా, అసలురానిందే జిస్టండి.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మినిస్టర్‌గారు 'రిపోర్టు ఆఫ్‌ది సెలక్ట్‌కమిటీ' ఇచ్చారు. మెంబర్సు ఏమేమి చెప్పింది ఇవ్వలేదు. డిసెంటింగ్ మినిట్స్ ఇచ్చారు. వారు ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు. వారు జిస్ట్ ఇస్తామని చెబుతున్నారు. సభ్యులు అంతటితో తృప్తిపొందండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- తృప్తిపొందటం అన్నది కాదండి. ఒకచిన్నమనవి తమదృష్టికి తీసుకువస్తున్నాను. ఆ రోజు చర్చజరిగినపుడు మేము డిసెంట్ ఇస్తామన్నప్పుడు "మీరు డిసెంట్ ఎందుకు ఇస్తారు, మొత్తం రిపోర్టు ఇస్తున్నాము కదా" అని అన్నారు. మొత్తం ప్రొసీడింగ్స్ వచ్చినప్పటికి, మేము డిసెంట్ చేయవలసినటువంటి అవసరం ఉన్నది. అందువల్ల మేము ఇస్తామని చెప్పాము. అందువల్ల జిస్ట్‌కాకుండా ఒరిజినల్ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీ డిసెంటింగ్‌నోటు వచ్చింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మేము డిసెంట్ వ్రాస్తామంటే, "మీరు డిసెంట్ వ్రాయనక్కరలేదు, మీరు ఒపీనియన్స్ ఇచ్చారుకదా, అవన్నీ వస్తాయని" ఛైర్మెన్‌గారు అన్నారు. అదివచ్చినప్పటికికూడ, డిసెంట్ చాలా క్లియర్‌గా, కన్‌సైజ్ ఫారమ్‌లో చాలా షార్ప్‌గా ఉండవలసిన అవసరం ఉందిగనుక, మేము ఇస్తామని చెప్పాము. సరే, రెండూ వస్తాయని అన్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఆదినం జరిగింది అదికాదు. జరిగింది ఏమిటంటే, మనమంతా ఎగ్రీఅయి చేసుకొన్నాం కాబట్టి మినిట్ ఆఫ్ డిసెంట్ ఎందుకు అని అంటే, "మేం పెట్టాలని" వారు అన్నారు. అయితే పెట్టుకోండని చెప్పాము. అంతేగాని, జిస్ట్ ఇస్తామని ఎవరూ చెప్పలేదని నా అభిప్రాయము.

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) : ఇది తెలుగులో ఇవ్వలేదండి, ఇది తెలుగులో ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : తెలుగువర్షన్ ఇవ్వబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : కమిటీ ఛైర్మెన్‌గారు "నేను ఆ మాట అనలేదని" అంటే నేను విత్‌డ్రా చేసుకొంటాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ప్రమాణాలు, అప్రమాణాలు అడగటం మన అసెంబ్లీయొక్క గౌరవానికి చాలా భంగం. అటువంటి విషయమ్మే అవసరంలేదు. ఆ కమిటీ ఛైర్మెన్ జిస్ట్ ఇస్తామన్నారు. వారిని జిస్ట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను, ఇంతటితో అది క్లోజ్ కావలసిందే. తప్ప "మీరు కమిటీ మీటింగ్‌లో పూర్తి ప్రొసీడింగ్స్ ఇస్తామని చెప్పారా, లేదా" అని ప్రమాణాలు కోరటం తప్పు. ఆవిధంగా ఇకముందు కోరవద్దు.

## *Calling attention to matters of urgent public Importance Extension of Minor Irrigation Works in Shahbad Dt.*

రెవెన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు) : అధ్యక్షా, రూలు 74 క్రింద శ్రీ పోతుల గున్నయ్యగారు శ్రీకాకుళం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ఎక్కువ చేయించాలని ఒక కోరిక కోరారు. మీరు దానికి జవాబు చెప్పమంటే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ : తప్పకుండా చెప్పండి.

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాకు అకాలపరిస్థితుల్లో 5 లక్షల రూపాయలు ఎక్కువగా ఇచ్చింది ప్రభుత్వం. ఆ డబ్బును త్వరగా ఖర్చుపెట్టటానికి ఎక్కువ మైనర్ ఇరిగేషన్ పనులు చేయడానికి ఆలోచించవల

సిందిగా వారి ప్రశ్నలో అడిగిన కోరిక. ప్రతి తాలూకాకు ఒక ఎడిషనల్ మైనర్ ఓవర్‌సీర్‌ను, ఇద్దరు మేస్త్రీలను ఎక్కువగా వేయవలసిందిగా గవర్నమెంటువారు ఆ ప్రాంతానికి ఉత్తరువులు చేశారుగనుక, వారి కోరిక నెరవేరిందని మనవి చేస్తున్నాను.

## BUDGET - DEMANDS FOR GRANTS

### *Demand No xxvi — Other Miscellaneous Departments*

*Rs. 1, 04, 31, 600*

***The minister for Social welfare & Labour*** (SRI D. SANJIVAYYA) Mr. Speaker, Sir. on the recommendation of the Governor I beg to move:

that the Government be granted a sum not exceeding Rs. 1,04,31,600 under demand No. XVI - Other Miscellaneous Departments."

Mr. SPEAKER : Motion moved.

*శ్రీ డి. సంజీవయ్య :- అధ్యక్షా, 26 వ డిమాండ్‌ను నేను ప్రతిపాదిస్తున్నాను. ఇందులో చాలా విషయాలు ఉన్నవి. కార్మికశాఖ, ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్, బాయిలర్స్, నేషనల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, రెలిజియస్ అండ్ ఎండోమెంట్స్, స్టేటిస్టిక్స్ — ఇవన్నీ ఇందులో ఉన్నవి.

మొట్టమొదట కార్మిక శాఖకు సంబంధించిన కొన్ని విషయాలు మనవి చేస్తాను. మామూలుగా ఈ కార్మికశాఖలో లేబర్ కమీషనర్స్, అసిస్టెంట్ కమీషనర్స్ లేబర్ఆఫీసర్స్ పనిచేస్తున్నారు. తెలంగాణాలో తగినంతమంది ఉద్యోగస్థులులేనికారణంచేత, షాప్స్అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్టును సరిగా తెలంగాణాలో అమలుజరపవీలులేకుండా పోయినది. అందువల్ల ఈ సంవత్సరం పదిమందిని అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ లేబర్ ఉద్యోగులుగా నియమించటం జరిగింది. 1958–59వ సంవత్సరంలో ఇంకా అదనంగా నలుగురు అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్‌ను వేయాలనే ఉద్దేశ్యం ఉన్నది. అంతేగాకుండా కార్మిక సంక్షేమానికి సంబంధించి ఆరు వెల్‌ఫేర్ సెంటర్స్ ఏర్పాటు చేయదలచుకొన్నాము. అవి తెలంగాణాలో 5, ఆంధ్రప్రాంతంలో 1, ఉండగలవు. వెల్‌ఫేర్ సెంటర్స్ ఆర్గనైజర్స్‌గా ఉండబోయే టటువంటి ఉద్యోగుల నియామకం ఈ విషయంలో ఒక కమిటీని ఏర్పాటు చేసినారు. ఆ కమిటీ నిన్నటినుంచి ఇంటర్‌వ్యూస్ ప్రారంభించారు. త్వరలోనే కేండిడేట్స్‌ను సెలక్ట్‌చేసి, ఉద్యోగాలలోకి పంపిస్తారు.

మన ఆంధ్రప్రదేశ్‌లో బాయిలర్స్ డిపార్టుమెంట్, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్ కలిసే ఉంటున్నాయి, కాని, ఇతర రాష్ట్రాలలో ఆ విధంగా లేవు. ఇతర రాష్ట్రాలలో ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు, బాయిలర్స్ డిపార్టుమెంటు వేరుగా ఉన్నాయి. భారత ప్రభుత్వంవారు వీటిని వేరువేరుగా ఉండాలనే ఉద్దేశాన్ని ప్రకటించారు. ఆ కారణంచేత మన రాష్ట్రంలో కూడ వీటిని వేరుచేసి, ఒక చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్

బాయిలర్స్ అనేటటువంటి ఉద్యోగాన్ని ఏర్పాటు చేసినారు, ఆ కార్యక్రమం బాగానే జరుగుతున్నది. కార్మిక శాఖకు సంబంధించి మనకు చాలా చట్టాలు ఉన్నవి. ఇండియన్ ట్రేడ్ యూనియన్ యాక్టు అనేటటువంటది ఉన్నది. ఆ చట్టం ప్రకారం ఏ ఏడుగురు కార్మికులైనాసరే, చేరి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకో వచ్చును. దానివల్ల చాలా తగాదాలు ఏర్పడుతున్నాయని నేను అనుకొంటున్నాను, ఒక ఫాక్టరీకి ఒకే యూనియన్ ఉంటే బాగుంటుందనేటటువంటి విషయం కార్మిక ఉద్యమాలలో పనిచేసినటువంటి పెద్దలు సలహా ఇస్తున్నారు, కాని యీచట్టప్రకారం ఏడుమంది కార్మికులు చేరి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొంటున్నారు. ఆ కారణంచేత ఒకే ఫ్యాక్టరీలో రెండు, మూడు యూనియన్స్ ఉండటం తటస్థిస్తోంది. రెండుమూడు యూనియన్స్ ఉండేటప్పటికి, ఆ సంఘాలకు కొంచెం పొలిటికల్ ఎఫిలియేషన్ కూడా ఉంటూ వస్తున్నాయి. ఆ కారణంచేత కాన్‌ఫ్లిక్ట్ ఎస్తున్నది. అందుకని, దీనిని గురించి ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

బొంబాయి రాష్ట్రములోను, మద్రాసు రాష్ట్రములోను మిగిలిన ఇంకాయితర రాష్ట్రాలలోకూడాను ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఒక్కొక్క Factory కి వేరువేరు unions లేకుండా ఒక్కటే union ఉండేటట్లుగా చేస్తే, యీ తగాదాలు లేకుండా పోతాయని నా నమ్మకము.

Industrial Disptues Act అనేది చాలా ప్రధానమైనది. ఈ యాక్టుక్రింద కార్మికులకు, యజమానులకు మధ్యవున్న తగాదాలు అన్నీ పరిష్కరింప బడు తున్నవి. కాని ఇందులోకూడ కొన్ని కష్టములు ఉన్నవి. ఈ కష్టములన్నీ తొలగించ టానికి కొంతవరకు ప్రయత్నించవలసి యుంటుంది. ఏమైనప్పటికినీ ఇది కేంద్ర ప్రభుత్వమువారు ఎర్పాటుచేసిన చట్టము గనుక, యిందులో ఏమార్పు చేయాలన్నా అది కేంద్ర ప్రభుత్వమే చేయాలి, లేకపోతే రాష్ట్రప్రభుత్వం చేసేటట్లుగా ఉంటే అందుకు కేంద్రప్రభుత్వము వారియొక్క అనుమతి పొందవలసి యుంటుంది. అందువల్ల యిలాంటి మార్పులు ఎవైనను కేంద్రప్రభుత్వమువారే చేస్తే అది అన్ని రాష్ట్రాలకు వర్తించే టట్లుగా ఉండగలదు. గనుక నేను దీనిని గురించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాయాలని అనుకుంటున్నాను. త్వరలోనే జరుగుతుందని ఆశిస్తున్నాను.

తరువాత Working Journalists Act అని ఒకటి యున్నది. ఇది క్రొత్తగా వచ్చిన యాక్టు దానిక్రింద కొన్ని కార్యక్రమములు జరుగుచున్నవి. ఇందులోని లోపములు రెండు, మూడు నెలల క్రిందనే కేంద్రప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకొని రావడమైంది. అంతేకాకుండా కార్మిక శాఖామాత్యుల సమావేశములో ఢిల్లీలో జరిగినప్పుడు దీనిలో ఉన్న లోపాలను ఆ సమావేశములో వారి అందరి దృష్టికి తీసుకువి రావడము జరిగింది. ఈ లోపములన్నీ తొలగించవలసి యున్నదని

కోరాము, ఇందులో ఉన్న ముఖ్యమైన లోపము ఏమిటంటే News Papers Establishment వారు ఏవైనా Wage Board Decisions అమలు పరచక పోయినట్లైతే వారిమీద చర్య తీసుకోవటానికి యింతవరకు ఎలాంటి అధికారము రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఇలాంటి అధికారము ప్రభుత్వానికి ఉండమ అవసరమని, యీ యాక్టును సవరించాలని కోరాము. ఈవిషయములో కేంద్రప్రభుత్వమువారు ఎలాంటి చర్యా ఇంతవరకూ తీసికొనలేదు. అలాంటి చర్య తీసుకుంటే, working journalists అందరికీ కూడా సరైన సదుపాయాలు కలుగటానికి అవకాశము ఏర్పడు తుంది.

తరువాత Factories Act ఉన్నది. దీనిప్రకారము పదిమంది కార్మికులు ఉన్న ప్రతిఒక్క Factory కూడ యీ యాక్టుయొక్క Purview లోనికి వస్తుంది. అయిదువందలకు పైగా కార్మికులు ఉండే ప్రతి ఫ్యాక్టరీలోను ఒక Labour Welfare Officer ను వేయవలసి ఉంటుంది. ఈ Factories Act క్రింద Canteens, Rest Sheds, Crecies ఏర్పాటు చేయవలసి ఉన్నది. అలాంటివి సరిగా ఏర్పాటు చేస్తున్నారా, లేదా అని Factory Inspectors, Regional Inspectors, Chief Inspector of Factories, వీరందరు పోయి అప్పుడప్పుడు తనిఖీ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు Industries లో పారిశ్రామికులకు కొన్నిప్రమాదాలు జరుగుచున్నవి. అప్రమాదాలు జరగకుండా prevent చేయటానికి మార్గము ఏమిటి అని ఆలోచిస్తున్నారు. దానికి మార్గము ఒక్కటి నాకు స్ఫురించింది. అది ఏమిటంటే ఇంగ్లండులో Industrial Safety Musium అనేది ఒకటి ఏర్పాటు చేశారు. ఆప్రకారము ఇక్కడ మనము గూడ ఏర్పాటుచేస్తే మంచిదేమోనని అనుకుంటున్నాను. దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చుచేయవలసి యుంటుంది. ఆసొమ్ముకు యీబడ్జటులో provision ఏర్పాటు చేయబడింది. కాని ఒక్క లక్ష రూపాయలతో యీ Musium ఏర్పాటు చేయుటానికి వీలుండదు. ఇంకా హెచ్చు సొమ్ము అవసరమున్నది. రాష్ట్ర ప్రభుత్వము యింతకంటె ఖర్చుచేయలేని పరిస్థితిలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే, ప్రస్తుత ఆర్థిక పరిస్థితినిబట్టి మేము ఏమాత్రము సహాయము చేయలేమని అంటున్నారు. ఇక నాకు ఒక్కటే మార్గము కనబడుతున్నది. కార్మికుల ప్రతినిధులను, Factory యజమానులను అందరినీ ఒకచోట సమావేశపరచి ఒక సంఘముగ ఏర్పాటుచేసి దీనికి ధనం సేకరించటానికి వారినందరిని సంప్రదించితే ఏదైనా కొంత ధనము చేకూర్చటానికి అవకాశము ఉంటుందని నా విశ్వాసము. అధనముతో ఒక మ్యూజియమును కట్టిస్తే, కార్మికులుగాని, యజమానులుగాని అందరువచ్చి చూచి ఎలాంటి పరిస్థితులలో యీ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయో అవి రాకుండాను, వస్తే తప్పించుకోగల పద్ధతులను అందులో కనబరచవచ్చు. అవిచూచి ప్రమాదముల నుంచి తప్పించుకోటానికి అవకాశము ఉంటుంది. దీనికి ఒక కమిటీని వేశాము. వారందరు యీ పనిలో పూనుకున్నారు. త్వరలోనే ఒకమ్యూజియము కట్టబడుతుందని ఆశిస్తున్నాను.

తరువాత Minimum Wages Act అని ఒకటి ఉన్నది. దీని ప్రకారము దాదాపు పన్నెండు రకాల ఉద్యోగులకు wages ఏర్పాటు చేయబడినవి. కాని యివి చాలాకాలము క్రింద ఏర్పాటు చేయబడినవి గనుక యిప్పుడు వీటిని revise చేయవలసిన అవసరము ఉన్నది. ఇవి revise చేయటానికి ఒక కమిటీని వేయడము అవసరము. Committee కూడ ఏర్పాటు అయింది. ఇందులో ప్రధానమైనది Agricultural Minimum Wages Act అనేది ఉన్నది. దానికి ప్రతిసారికూడ ఒక సంవత్సరము, రెండు సంవత్సరములు, యీవిధముగ కాలము పొడిగించడము జరుగు చున్నది. ఇకమీదట ఏపొడిగింపు చేయకుండా చివరిసారిగా 31—12—1959 వ సంవత్సరములోగా యీ వ్యవసాయ కూలీలకు వేతనములు నిర్ణయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వమునుంచి వత్తిడివస్తున్నది. ఆవిధముగ చట్టమును సవరించారు. ఇప్పుడు దానిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వము ఒకకమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీలో వ్యవసాయదార్ల తరఫున కొంతమంది, వ్యవసాయ కూలీల తరఫున కొంతమంది ప్రతినిధులను వేయడము సంభవించింది. ఆకమిటీవారుచేసే సిఫార్సులను బట్టి ప్రభుత్వము తగిన నిర్ణయములు చేస్తుంది. అదిగూడ త్వరలోనే జరుగుతుందని ఆశపడుతున్నాను.

తరువాత State Employees Insurance Scheme అనేది ఒకటి ఉన్నది. ఇప్పుడు కొన్ని రాష్ట్రాలలోను, మద్రాసు రాష్ట్రములోనూ, యీలాంటి యాక్టు అమలులో ఉన్నది. ఆంధ్రప్రాంతములో చిట్టివలస, నెల్లిమర్ల, విశాఖపట్టణము, ఏలూరు విజయవాడ, మంగళగిరి, పెదకాకాని, గుంటూరు, హైదరాబాదు, సికిందాబాదు సిటీలలో ఇది అమలు జరుపబడుతున్నది. ఇంకా కొన్ని ప్రాంతాలకుకూడ దీనిని విస్తరింపజేయాలని ప్రభుత్వానికి ఆలోచనఉన్నది. దీనివల్ల కార్మికులకు సదుపాయాలు చేయడమేకాకుండా, వాళ్లయొక్క కుటుంబాలకుగూడ సహాయము కలుగ జేయటానికి ఆలోచిస్తున్నాము. దానికి 8.8 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ ఖర్చును State Insurance Corporation తరువాత State Government ఇరువురుభరించాలి. ఈ ఖర్చుమ ఎనిమిది భాగాలుచేసి, Insurance Corporation 7 వంతులు, State Government ఒకవంతు భరించాలన్నట్లుగా ప్రయత్నము చేస్తున్నాము. కార్మికుల కుటుంబాలకుకూడ వైద్య సదుపాయాలు కలుగుతాయి. Shops and Establishment Act ను గురించి ఇంతకుముందుగానే చెప్పాను. ఈ యాక్టు ఇదివరకు మనము మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు ప్యాసు అయినయాక్టు. అది యిప్పుడు ఆంధ్ర ప్రాంతములో అమలులో ఉన్నది. ఈ రెండు సమన్వయపరచటానికి బిల్లు తయారుగా ఉన్నది. కాని దీనిని ప్రవేశపెట్టటానికి సమయము ఎప్పుడు చిక్కుతుందా అన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఎప్పుడు వీలుఅయితే అప్పుడు దానిని శాసనసభ ఎదుటపెట్టి ప్యాసు చేయించటానికి ప్రయత్నిస్తాము.

ఇదేవిధముగ Maternity Benefit Act అనికూడ ఉన్నది. ఈ యాక్టు హైదరాబాదులో ఒకటి ఉన్నది. ఆంధ్రలో ఒకటి ఉన్నది. వీటిని రెంటినీ సమన్వయ పరచవలసిన అవసరమున్నది. తరువాత యీ State Labour Advisory Board ఒకటి మామూలుగా ఉన్నది. దానికి ఒక బోర్డు నిర్మాణముకూడా జరిగింది. అయితే యీ బోర్డులో సభ్యులుగా ఎవరినైతే ఏర్పాటు చేయదలచామో, వారు ఇందులో పని చేయటానికి అంగీకారము కూడ పొందవలసి ఉన్నది. వారియొక్క అంగీకారము రాగానే, అందులో పనిచేసే సభ్యుల పేర్లు బైటికి వస్తాయి. తరువాత Two men committee అనేదికూడ నిజంగా చాలా రోజులుగా pending గా ఉన్నది. దీనిని గురించి రెండుమూడు పర్యాయములు మంత్రివర్గము వారుకూడ పరిశీలించారు. దానికి సంబంధించిన లెక్కలు కూడ సేకరించవలసి వచ్చింది. ఏ ఏడిపార్టుమెంటు క్రింద పని చేసేవారికి ఎంతెంత అదనంగా యివ్వవలసి ఉంటుందో, వారియొక్క recommendations accept చేస్తే, తేలుతోంది. దీనికొరకు ఒక చిన్న sub-committee ని వేసి, పరిష్కరించవలెనని అనుకొన్నాము.

తరువాత employment exchange ను గురించి ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ exchanges ఆంధ్రలో ప్రతిజిల్లాలోను ఉన్నవి. తెలంగాణాలో రెండుజిల్లాలలో, అంటే వరంగల్లులోనూ, హైదరాబాదులోనూ మాత్రము ఉన్నవి. ఇటీవల నిజామాబాదులోను, అదిలాబాదులోనూ, నల్లగొండ, నాగార్జున సాగర్ వద్ద కొత్తగా ఎర్పాటు చేశాము. అవి బాగా పని చేస్తున్నవి. మిగిలిన చోట్లలో కూడ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది. అన్ని చోట్లలోనూ నిర్మించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. త్వరలోనే ఏర్పడుతాయని ఆశిస్తున్నాను.

తరువాత Religious and Charitable Endowments ను గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను ఈ శాఖను చూచేవారు భగవంతరావుగారు ఇక్కడనే కూర్చుని ఉన్నారు అయిననూ, నాకూ తోచినవి కొన్ని విషయాలు చెబుతున్నాను. ఇదివరలో Madras Hindu Religious and Charitable Endowments Act అని మద్రాసులో మనము ఉన్నప్పుడు ప్యాసు అయినది ఉన్నది. అదే ఆంధ్రలో అమలుజరుగుతున్నది. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత కొన్ని amendments కూడ చేశారు. ఇప్పుడు రాష్ట్రములో ఉన్న దేవాలయములు యీ యాక్టు ప్రకారము రెండు భాగములుగ చేయబడినవి. 20 వేల రూపాయలు అంతకుతక్కువ ఆదాయము గలవి ఒక category, 20 వేలకు పైగా వచ్చేవి. ఇంకో category 20 వేలకు తక్కువ వచ్చే దేవాలయముల అజమాయిషీ జిల్లాలలో ఏర్పాటు చేయబడిన

Area Committees చేస్తున్నవి. 20 వేలకు పైగా ఆదాయము వచ్చేవి, Endowments commisson స్వంత అజమాయిషీ క్రిందనే చూడబడుతున్నవి. ఈ సంస్థల నుంచి వచ్చే ఆదాయములో నుంచి అయిదు పరసెంటుకు మించకుండా దేవాలయముల అజమాయిషీ సిబ్బంది ఖర్చులు వగైరాలకు ప్రభుత్వము వసూలు చేస్తున్నది. ఇందులో సొమ్ము ఖర్చులు, అంటే for service rendered అనేదాని క్రింద ఉపయోగిస్తూన్నారు.

తెలంగాణాకు సంబంధించి Endowments శాఖకు ఒక డైరెక్టర్ ఉన్నారు. ఇక్కడకూడా 5 మొదలు 10o/o వరకూ సదుపాయాలు కల్పించేందుకు ఖర్చు చేస్తారు. దానిని 'హసి-కీ-ఇంతజామ్' అంటారు. ఇక్కడి administration accounts మొదలైన పన్నీకూడా endowment director గారే చూస్తున్నారు. ఆంధ్ర-తెలంగాణా రెండు చట్టాలను సమన్వయం చేసి ఒకే చట్టంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

Women Welfare Department అనేది నూటికి 50 మంది పైగా ఉండే స్త్రీజన సంక్షేమానికి సంబంధించిన శాఖ. ఈ శాఖలో అనేక ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. Maternity centres ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా చిన్న పిల్లలకు primary education, cultural activities,craft training మొదలయినవన్నీ ఏర్పాటు చేస్తున్నారు. ఒకసారి నేను కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల అనే పల్లెటూరికి వెళ్ళినాను. అక్కడ దాదాపు 2 వేల మంది స్త్రీలు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నన్ను ఆహ్వానించి "మేము 2 వేలమంది ఉన్నాము, మాకు ఏదైనా చేతివృత్తులు కల్పించండి, అంబర్ చర్ఖా ట్రైనింగు ఇప్పించండి" అని అర్జీలు వ్రాసి నాకుఇచ్చారు. ఆ సంఘటన నాకు చాలా సంతోషాన్ని కలిగించినది. ఈనాడు ప్రతి పల్లెలోనూ పట్టణంలోనూ ఉండే స్త్రీలందరూ తమకు వచ్చే ఆదాయం చాలదనీ, ఆదాయాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నామనీ వారు అన్నారు. Assistant women welfare officers గాని, Organisers గాని planning department లో వుండే Social Educational Organisers (women) గాని స్త్రీలలో సమాజాలను ఏర్పాటు చేసి స్త్రీలకు ఉన్న హక్కులను రక్షించు కోవడమే కాక, కొత్త హక్కులను సంపాదించు కొనుటకు ప్రయత్నించడమే కాక, జీవన భృతికి సంబంధించిన విషయాలను ఆలోచించి ఆర్థిక సమస్యలను దృష్టియందుంచుకొని, ఆదాయాన్ని పెంపుచేసి కొనడానికి చిన్నచిన్న చేతివృత్తులను కల్పించు కొంటే బాగుంటుంది.

విశాఖ పట్టణంలో ఒక సహకార సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. వారు Navy కి Military కి కావలసిన దుస్తులను తయారుచేసే పరిశ్రమను నిర్వహిస్తున్నారు.

లక్షలాది జనం ధనాన్ని గడిస్తున్నారు. ఆ వృత్తివల్ల ఎన్నోవేల కుటుంబాలు సంతోషంగా బ్రతుకుతున్నట్లు తెలుస్తున్నది.

ఇక, Central Social Welfare Board ఒకటి ఉన్నది. వారు రాష్ట్రస్థాయిలో కూడ ఒక బోర్డును ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ శాఖక్రింద Family Welfare Community Services అనాధలైన స్త్రీలకు సహాయం; ఇతర చెడురాస్తాలలో ఉండే వారికి సరైన మార్గానికి మళ్ళించడం మొదలయిన పనులు జరుగుతున్నాయి. ఇప్పుడు 5 state homes కొన్ని district centres ఏర్పాటు చేస్తున్నారు. వీటివలన చాలా లాభాలు కలుగుతున్నాయి. మన శాసనసభ్యులందరూ తగిన కృషిచేసి, వారు ఎక్కడికి పోయినా స్త్రీ సమాజాలు ఏర్పాటు చేసే మన ప్రభుత్వం చేసే కార్యకలాపాలను వారికి తెలియజేసి, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖవారు చేసే సహాయాన్ని వారికి అందచేసినట్లయితే ఎంతో మేలుచేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

ఇక, Education Department కు సంబంధించి ఆంధ్రకు సంబంధించిన ప్రభుత్వ పరీక్షలను గురించి ఒక చిన్న item ఉన్నది. తెలంగాణాకు సంబంధించిన examinations గురించి అసలు education demand లో వస్తుంది. 1957 వ సంవత్సరం మార్చి నెలలో S.S.L.C. examination కు 44,066 మంది హాజరు అయినారు. ప్రభుత్వ పరీక్షలవల్ల మొత్తం రూపాయలు 13,00,262 ఆదాయం వచ్చినది. రూపాయలు 10,44,874 ఖర్చు అయినది. రూపాయలు. 2,55,388 మిగిలినది. తెలంగాణా, ఆంధ్రల పరీక్షల పద్ధతిని సమన్వయం చేస్తే యింకా ఎక్కువ ఆదాయం రావచ్చును అని ఇందులో వ్రాయబడినది.

Record Office కు సంబంధించి ఒక చిన్న item ఉన్నది. ఇందులో research చేసి పాత రికార్డులన్నీ భద్రపరిచే నిమిత్తం పని జరుగుతున్నది.

Photography of rare and deteriorated records; mending and binding of records, supply of transcripts of historical papers, organising exhibitions of historical papers.

అంతే కాకుండా స్వాతంత్ర్యోద్యమ చరిత్రను వ్రాసే నిమిత్తంకూడా ప్రయత్నం జరుగుతున్నది.

History of freedom struggle in respect of erst-while Hyderabad State during the period from 1800–1885.

1886–1920 కి సంబంధించిన చరిత్ర ఇప్పుడు printing లో ఉన్నదని యిందులో వ్రాయబడినది.

ఈశాఖ చాలా ఉపయోగకరమైన పనులనే చేస్తున్నది. (Interruption) ఇక్కడ హైదరాబాదుకు సంబంధించినవి ఉన్నవి. దానిని గురించి ఆంధ్రలో ఒక

కమిటీని వేసినట్లు నాకు జ్ఞాపకం. ఆ కమిటీవారు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

Fire services కు సంబంధించిన item ఉన్నది. ప్రస్తుతం 33 fire stations ఉన్నాయి. ఈ సంవత్సరం అమలాపురం, నిజామాబాద్‌లో కొత్తగా fire stations ను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు. అవసరమైన అన్ని స్థలాలలోనూ మనం fire stations ఏర్పాటు చేయడానికి అవకాశం లేకపోవడంవలన 9,625 గ్రామాలలో అక్కడ వుండే యువకుల నందరినీ ఉత్సాహపరచి, కొన్ని కమిటీలుగా ఏర్పరచి, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకొన వలయునో బోధించడం జరిగింది. వారు చక్కగా పనిచేస్తున్నారు. Fire services వారు చేసినసేవ అమోఘంగా ఉన్నది. వీరు యీ సంవత్సరం 3 కోట్ల 85 లక్షల ఆస్థిని అగ్నిపాలు కాకుండా కాపాడ గలిగినారు. కాబట్టి యిదికూడా చాలా ఉపయోగకరమైన ప్రభుత్వశాఖయని అందరకూ తెలుసు.

Economics and Statistics Bureau కు సంబంధి ఒక iteam ఉన్నది. దానికి ఒక డైరెక్టరు ఉన్నారు. ఇందులోకూడా చాలా మంచిపనులే జరుగుతున్నాయి.

Economic research and price statistics, review of agricultural and food situation; collection of agricultural statistics; crop-cutting experiments; industrial and labour statistics season and crop reports; compilation of cost of living index; compilation of periodical reports and prices of cotton and other crops. ఈ విధంగా చాలామంచి పనులు జరుగుతున్నాయి.

ఈ సంవత్సరం ప్రారంభించిన కొత్త స్కీములు.

Socio-economic surveys; establishments of Public Finance Units; investigation of the economics and cottage and small scale industries. Establishment of unit for estimation of national income, development of industrial and labour statistics; and improvements of prices statistics; scheme of reduction of work, Work-load of Karnams అనేది postpone అయినది.

ఈ విధంగా చాలా మంచి పనులు జరుగుతున్నాయి.

ఇప్పుడు నేను చెప్పిన అంశాలన్నీ యీ డిమాండు క్రిందకు వస్తాయి. Scheduled Castes and Scheduled Tribes Backward classes కు సంబంధించి రేపువస్తుంది. ఈనాడుమాత్రం labour, factories, boilers, national employment services, relgious endowments, Govrenment Examinations, Statistics,

Fire Services — — వీటిపై గౌరవ సభ్యులు తగు సూచనలు చేస్తే ఆఖరున నేను జవాబు చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- 26వ డిమాండు ఇతర చిల్లర డిపార్టుమెంటు అనే పద్దు క్రింద 1,04,31,000/- రూపాయలను శాంక్షను కావలెనని సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు ప్రతిపాదించారు. దానిపైన ఉన్న కోత తీర్మానాలు ప్రతిపాదించ గోర్తాను.

## *Demand No. XXVI—Other Miscellaneous Departments* *Rs. 1,04,31,600*

*Sri K. Muthiam Reddy (Nirmal)* I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To criticise the failure of the Government to eliminate evil practices like early marriage, poligomy, gambling and even the sacrifice of cattle.

*Sri Gopidi Ganga Reddy*: I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the failure of the Govenment to enquire into the disputes of the beedi workers of Nirmal and the question of payment of compensation to them.

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To criticise the failure of the Government to check the practice of the managements to deny Sunday holidays and other facilities to workers and clerks at Biamsa village and thereby strengthening the hands of the managements.

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the failure of the Government to estimate the crop yields on right lines and producing undependable figures.

*Sri Baswa Maniah (Andole)*: I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To criticise the failure of the Government to show the precise accounts but only so many heads which is unjust vaguely.

*Sri Gopidi Ganga Reddy*: I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the failure of the Government to eradicate untouchability, early marriages and poligamy.

*Sri Pillulamarri Venkateswarlu (Nandigama)*: I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

For the failure of the Government to publish the recommendations of the Wage Boards constituted by the previous Hyderabad Government.

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

For the failure of the Government to refer Industrial disputes in the Government or quasi - Government concerns to Tribunals or Industrial Courts.

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the constitution of Industrial Courts and Tribunals and their functions

*Sri S. Vemayya (Buchireddipalem Reserved)*. I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the delay in extending the minimum wages Act to the agricultural labour in the whole State.

*Sri Uppala Malsur (Suryapeta-Reserved)*: I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Micsellaneous Departments by Rs. 100

To discuss the hardships caused by the Agricultural Labour in villages on account of the fact that their wages are not regulated by Minimum Wages Act.

*Sri K. Rajamallu (Sirpur-General):*

I beg to move:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the Gevernment labour policy,

*Sri B. Dharma Bhiksham (Nakrekal)*

I beg to move :

To reduce the allotment of Rs, 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the failure of the Government to agree to the demands of the Labour of the Nagarjunasagar.

*Mr. Speaker* : All these cut motions are now before the House.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా ఈ పద్దు మిసిలేనియస్ డిమాండుగా చిత్రించబడినది. గతములో లేబర్‌కు ప్రాముఖ్యత లేనప్పుడు స్టాటెస్టిక్సు ఎండోవ్ మెంట్సు ఎగ్జామినేషన్సు, లేబర్ వీటిన్నంటిని కలిపి ఒక డిమాండుగా క్రోడీకరించడం జరిగింది. కాని యీనాడు లేబర్ అనునది ఒక ప్రధాన సమస్యగా తయారైనది. దాని క్రింద ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి, ఇండస్ట్రియల్ చట్టములు, కోర్టులు మొదలగునవి ఉన్నవి. కాబట్టి ఇకముందైనా దీనిని ప్రత్యేక డిమాండుగా తయారు చేయవలయును. భగవంతరావుగారికి అసలేచిన్న పోర్టు ఫోలియోస్ ఉన్నవి. దానిలో కొంతభాగం సంజీవయ్యగారి పోర్టుఫోలియోలో కలపడం సమంజసముగా లేదు. లేబర్‌కు 17 లక్షల 50 వేలు, Inspection staff కు 7 లక్షల 26 వేలు మొత్తం 24 లక్షల 76 వేలు ఖర్చు పెట్టబడుచున్నది. మంత్రిగారి ఉపన్యాసంలో లేబర్ గురించిగాని, labour policy గురించిగాని ఏమీ చెప్పలేదు. ఎన్ని ఫ్యాక్టరీలు ఉన్నవి, ఎంతమంది లేబర్ ఉన్నది, ఎన్ని అడ్జుడికేషన్సు పంపబడిన విషయం కూడ మంత్రిగారు తెలియజేయలేదు. 1956 లో కంటె 1957 లో ఫ్యాక్టరీల సంఖ్య బాగా పెరిగింది, కాని Inspection staff పెరగలేదు. ఫ్యాక్టరీలలో జరిగే accidents విషయంలోను, social measures ను implments చేయుటకు తగినంత staff ను వేయాలి. I. L. O. convention గాని భారత ప్రభుత్వ ప్రకటనలను బట్టిగాని ప్రతి 150 ఫ్యాక్టరీలలో ఒక inspecting staff ఉండాలి. కాని మన రాష్ట్రంలో 337 ఫ్యాక్టరీలకు ఒక ఇన్స్పెక్టింగ్ స్టాఫ్ ఉన్నది.

మనప్రభుత్వంనకు లేబర్ విధానము అంటూ ఉన్నదా? లేదా? లేక లేబర్ కమిషనర్ పంపినవాటిమీద మంత్రిగారు ఆలోచించి కొన్నిమార్పులు చేసిరో చేయకో

సంతకాలు పెట్టి పంపించడం వరకేనా అన్నది ప్రధానమైన విషయం. ఈవేళ కమ్యూనిస్టుపార్టీ అధికారంలో ఉంటే ఏమి చేస్తుంది? ఏమిచేయాలి అనినేను సూచించడం లేదు. కాంగ్రెస్‌వారు, కాంగ్రెస్‌ప్రభుత్వాలు కలిసి ద్వితీయ పంచవర్షప్రణాళికలో వివరించిన విషయములనే మీ దృష్టికి తీసుక వస్తున్నాను. ద్వితీయ ప్రణాళికలో లేబర్ పాలసీ ఏవిధంగా ఉండాలో స్పష్టపరిచారు. దానిని చదివి వినిపిస్తాను.

" In its essentials, the labour policy and approach to the industrial relations outlined in the First Five Year Plan will also hold for the period of the Second Plan, although necessarily some change and adoptions will be needed in view of the determination to achieve a Socialistic pattern of society. Increase in the scope of public sector will place heavy responsibility on workers in that sector. Also if conditions of work in the public undertakings are expected to act at an example for the private sector. The administrators in charge of these undertakings have to be especially watchful of the interests of the workers. A labour policy secures this objective and receives the general support from the interests concerned if evolved through the work of a representative panel on labour which was constituted by the Planning Commission about the middle of 1955. The suggestions which are briefly explained below are in the main the result of deliberations of this Panel."

[*Smt. T. Lakshmi Kanthamma in the Chair*]

దీనినిబట్టి సోషలిస్టిక్ పాటరన్ ఉండాలని తెలుస్తున్నది దానికి అనుకూలంగా లేబర్ పాలసీ మారాలని స్పష్టం చేసినారు. అందువల్ల పబ్లిక్ సెక్టార్ ఆదర్శప్రాయంగా ఉండాలి. లేబర్ విధానమును నిర్ణయించుటలో ఆ రెండు ప్రధానమైన గీటురాళ్ళుగా ఉండాలి. మన ప్రభుత్వం ఎంత అమలు చేయగలిగిందో దానినిబట్టి మన లేబర్ విధానమును లెక్కకట్టవలసిన అవసరమున్నదని మీ దృష్టికి తెచ్చుచున్నాను. లేబర్ విషయంలో Industrial Disputes Act ను apply చేయడంలో కాని, Provident Fund Act ను apply చేయడంలో నికా ఇంకా ఇతర చట్టాలను అమలుచేయుటలో గాని ప్రభుత్వం exemption కోరుటకు వీలులేదు. ఈ రోజున ప్రావిడెంటు ఫండ్ విషయంలో Private Concerns ఐతే అప్లై చెయ్యాలని ఉన్నది. కాని Public Concerns కు అట్లు చేయనవసరంలేదట రాష్ట్ర ప్రభుత్వంనకు exemption తీసుకొనుటకు అవకాశమున్నదట. మన ప్రభుత్వం ఎలెక్ట్రిసిటీ వర్కర్సుకు దానిని వర్తింప చేయుటలేదు ఈ విధంగా చేయడం socialistic pattern of socitey ని సృష్టించుటకు సహాయపడుతుందా? అని నేను అడుగదలచుకున్నాను ప్రైవేటు ఆపరేటర్సు, పరిశ్రమల దార్లు కలుగజేసే సౌకర్యములనైనా ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకు కలుగచెయకపోతే ప్రభుత్వం

ఆదర్శప్రాయంగా ఉండడం పోయి, ప్రైవేటు సెక్టార్‌లో వుండే వారిని గూడ ఇలాగే చేయుటను ప్రోత్సహించినట్లు ఔతుంది. ఆదర్శప్రాయంగా ఉండవలసిన ప్రభుత్వం కార్మికులను అణగద్రొక్కుటకు, వారిహక్కులను భంగం కలుగచేయడానికి ఈ వేళ సిద్ధమౌతున్నప్పుడు ఈ ప్రభుత్వం బ్యూరాక్రటిక్ క్యాపిటలిస్టుగా తయారౌతున్నదని అనడంలో ఆశ్చర్య మేమీ లేదు

ఈ రోజు ప్రభుత్వ సెక్టారులో వున్న కార్మికులకు ఎంప్లాయిలకు, పబ్లిక్ సెక్టారులోని వారికంటె తక్కువ సౌకర్యములు వున్నవి.

పబ్లిక్ సెక్టారులో ప్రైవేటు సెక్టారులోకంటే వేజెస్ పెరగలేదని తెలుస్తున్నది. చీపురుపల్లివద్ద మాంగనీసు గనిలో పనిచేయుచున్న 6 వేలమంది కార్మికులను రిట్రంచ్ చేశారు. వారిని పనిలో తిరిగిపెట్టుకోనే స్థితి మన ప్రభుత్వమునకు లేదు. ప్రస్తుతము వున్న చట్టము ననుసరించి మనము ఆ హక్కులను తీసుకోవాలి. 6 వేల మంది కార్మికులు నిరుద్యోగులైనా, ప్రభుత్వము శ్రద్ధ వహించకపోవటం సోష లిస్టిక్ పాట్రన్ అని అనిపించుకోదు. కేంద్రప్రభుత్వం సహాయము చేస్తుందని పబ్లిక్ సెక్టార్‌లోని వారికి 6 రు॥ లు ఇస్తామని ప్రభుత్వము వారు చెప్పారు. ఆ 6 రు॥ లు N M. R కు P. W. D. వారికి. ఎలక్ట్రిసిటీ శాఖలోని వారికి, industrial concerns లోని కార్మికులకు కూడా ఇస్తామని చెప్పారు. కాని కేంద్రప్రభుత్వం ఆ సహాయము చేయకపోవటం వలన 6 రు॥లను వీరికి ఇవ్వటం ఆపివేశారు. ఈ నాడు కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి కలగటానికి ఈ ప్రభుత్వం అనుస రిస్తున్న విధానమే ప్రధమకారణమని నేను మనవి చేస్తున్నాను. మొదట 6 రు॥ లు ఇస్తామని చెప్పి. కొన్ని నెలలు ఇచ్చి తరువాత ఆపివేసే హక్కు ప్రభుత్వానికి లేదు. ఇచ్చినసొమ్ముకూడా తిరిగిరాబట్టుకోవటం అనేది బురాక్రసి అనిపించుకొంటుందని తెలియజేస్తున్నాను. మద్రాసు ప్రభుత్వం industrial concerns కు P. W. D. వారికి electricity Department వారికి 12 రు॥ ల చొప్పున ఇచ్చింది. కాని చేసిన వాగ్దా నాలను నిలబెట్టుకోలేని మన ప్రభుత్వ విధానం ఏమిటో నాకు బోధపడటం లేదు. మొదట 6 రు॥ లే కాక సిటీ ఎలవెన్స్ఆని హైదరాబాదులోని వారికి మరో 6 రు॥లు ఎక్కువ చేశారు. ఈ 12 రు॥ లను రాష్ట్రంలోని అందరి ఉద్యోగులకు ఇవ్వవలసిన అవసరం వుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మంత్రిగారు కాబినెట్‌లో లేబర్ రిప్రెజెంటేటివ్ గావుండాలికాని, కాబినెట్ నిర్ణయించినట్లు చేస్తాననే ధోరణిని అవలం భించరాదు. కాబినెట్ తీర్మానములు తనకు వ్యతిరేకముగా వున్నప్పుడు మంత్రి ఏమిచేయాలో కేంద్రములో గిరిగారు ఆచరించి చూపించినారు.

కంపోజిట్ హైదరాబాదుస్టేటులో వేజ్ కమిటీని వేశారు. శ్రీ బూర్గుల రామ కృష్ణారావుగారి ప్రభుత్వమే హనుమంతరావు కమిటీని వేసినది. వారు ఏ సిఫార్సులు చేసినారో ఇంతవరకు ప్రకటించలేదు. కాంగ్రెసు లేబర్ సంఘాలు, కమ్యూనిస్టు,

సోషలిస్టు లేబర్ సంఘాలు అన్నీ కూడా ఆ సిఫార్సులను ప్రకటించమని కోరుతున్నాయి. కాని ప్రభుత్వము వాటిని ప్రకటించటానికి ఎందుకు భయపడుతున్నదో మాకు అర్థం కావటంలేదు. మరొక సబ్ కమిటీని వేశామని మాత్రమే చెబుతున్నారు. పూర్వం ఏవైనా రికమెండ్ చేస్తే వాటిని మార్చటానికి ప్రయత్నిస్తున్నారా? అని నాకు అనిపిస్తున్నది. పూర్వపు కమిటీ చేసిన రికమెండేషన్స్ ప్రకటించకుండా మరో సబ్ కమిటీ నిర్ణయాలు ప్రకటిస్తామని చెబితే కార్మికులు సంతృప్తిపడరు. వారు ప్రభుత్వ విధానానికి ఎదురుతిరుగలేరు. అందుచేత మంత్రిగారు తమ సమాధానములో దీనికి సంబంధించిన అన్ని విషయాలను వివరముగా చెప్పాలని కోరుతున్నాను.

R. T. D. ప్రభుత్వ concern గా వున్నప్పటికి ఈ నాడు seperate corporation క్రిందనే ప్రభుత్వము డబ్బుతో, ప్రభుత్వ యాజమాన్యము క్రిందనే నడుస్తున్న సంస్థ దాని నిర్వహణలో పెద్ద పెద్ద ఉద్యోగస్తులు కొన్ని లోట్లు చేస్తున్నప్పటికి, కరప్ట్‌గా ఉన్నప్పటికి దానిలో ఒక మంచి ఉన్నది. ఆంధ్రప్రాంతములో లేని ఎక్కువ జీతాలు ఇక్కడ కార్మికులకు వున్నవి. మన మంత్రివర్గం Integration పేరుతో ఇక్కడి కార్మికుల జీతాలను తగ్గించడానికి ప్రయత్నించారు. మినిమమ్ వేజ్‌ని fix చేశారు. రు, 18-0-8-0— 25 వుండాలని నిర్ణయించారు. 1946 సంవత్సరములో మునిసిపల్ వర్కర్సుకు కూడా ఇదే విధంగా fix చేశారు. అప్పుడు కాంగ్రెస్ సోషలిస్టిక్ పాటర్న్ అనేది లేదు. ఆనాడు అలా fix చేస్తే కార్మిక నాయకులు, ఇతరులు కూడా దానిని వ్యతిరేకించారు. 10 సంవత్సరములు దాటిన తరువాత ఈనాడు మన మంత్రివర్గం అదేవిధంగా రు. 18— 0-8-0 —25 ను మినిమమ్ వేజ్‌గా నిర్ణయించటం హర్షించదగినదో లేక విమర్శించదగినదో కాంగ్రెస్ సభ్యులు కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

మిగతా రాష్ట్రములలో ఆ విధంగా fix చేయటం జరుగలేదు. ఇబ్బందులు అన్నిచోట్ల వుంటాయి. కేరళలో రు. 32—50 అని fix చేశారు. అక్కడ మనకంటే ఎక్కువ వనరులు లేవు. దానివల్ల ఆంధ్ర ప్రభుత్వవిధానం Anti-labour Policy అనే స్పష్టమవుతున్నది. 1946లో వున్న మినమమ్ వేజ్‌నే ఈ నాడు పెట్టటం హర్షించదగినది కాదని నేను మనవిచేస్తున్నాను. పెద్ద పెద్ద ఉద్యోగస్తుల జీతాలను తగ్గించటానికిమాత్రం మన ప్రభుత్వము ఏమి ప్రయత్నించదు. ప్రభుత్వ concernsలో కనీస వేతనమును నిర్ణయించి Private Concerns లో ఎక్కువచేయమని ప్రభుత్వము చెప్పలేదు. తక్కువ వేజ్‌ను మినిమమ్ వేజ్‌గా fix చేయటం సరైనది కాదని అన్ని పార్టీల వారికి నేను మనవిచేస్తున్నాను. Government undertakings తెలంగాణాలోనూ, ఆంధ్రలో కూడా వున్నాయి. శాసనాలను integrate చేస్తున్నారు. కాని service conditions ను మాత్రం integrate చేయటము లేదు. కార్మికులకు,

ప్రజలకు కష్ట, నష్టములు ఏటివల్ల వస్తాయో వాటిని integrate చేయటానికే ప్రభుత్వము పూనుకుంటున్నది. తెలంగాణాలో వున్న వనరులను, వసతులను ఆంధ్రలో తీసుకురాకుండా, అక్కడ సర్విస్ కండిషన్స్‌ను తెలంగాణాపై మోపటానికే ఈ ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. "విశాలాంధ్ర వచ్చి మా గొంతుకలు కోస్తున్నది" అని అనుకుంటున్నారు. "తెలంగాణ, తెలంగాణ" అనేవారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు కావాలని అంటున్నారు. ఈ ప్రత్యేక రక్షణలకు ముందు కార్మికుల హక్కులను రక్షించవలసిన అవసరం ఉన్నది. ఈ రోజున తెలంగాణాలో కార్మికులకు ఉన్నటువంటి కొద్ది సౌకర్యాలుకూడ, లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందరూ ముందుకు వచ్చి దీనిని అరికట్టవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం సెంట్రల్ పే కమీషన్‌ను వేశారు. అదే విధముగా కార్మికులయొక్క, ప్రభుత్వోద్యోగులయొక్క వేతనాల గురించి విచారించడానికి ఒక కమీషనును నియమించమంటే. "కమీషన్ యెందుకు, మేమంతా మంత్రులం ఉన్నాం కదా" అంటారు లా కమీషన్ వేయమంటే "డాక్టర్ ఆఫ్ లాస్ పుచ్చుకొన్నవారం ఇద్దరం ఉన్నాం" అంటారు. సర్వీసు కమీషన్ లాంటి ఒక కమీషన్‌ను appoint చేసి కార్మికులయొక్క జీతాల గురించి, ఉద్యోగస్థుల జీతాల గురించి, వారి కష్టాలను విచారించటానికి ఒక కమీషన్‌ను వేయమంటే, యెందుకు వేయడం లేదు. ఒక కమీషన్‌ను appoint చేసి వాళ్ళ కోర్కెలను refer చెయ్యమని కోరుతున్నారు, అంతకంటె యెక్కువ ఏమీ లేదే! అందుచేత వెంటనే, ఒక కమీషన్ వేయమని ఈ సందర్భములో మనవిచేస్తున్నాను. తిరువాల్ మ్యునిసిపల్ కార్మికులకు రు. 25లు నిర్ణయించారు రు. 25 లు చాలటలేదని వారు మొరపెట్టుకుంటె కొన్ని మ్యునిసిపాలిటీలు యెక్కువచేయుటకు తీర్మానాలు చేసినప్పటికికూడ, పానకంలో పుడకలాగ, ప్రభుత్వం అడ్డం వస్తోంది. ఈ సందర్భంలో private sector లో కూడ ఒక Wage Board ను constitute చేయడం చాలా అవసరం అని నేను సూచిస్తున్నాను. ట్రైపార్టైటు కాన్ఫరెన్సులోకూడా యిట్లాంటి నిర్ణయం చేశారు తప్పకుండా ట్రైపార్టైటు కాన్ఫరెన్సు సూచనల ప్రకారం Wage Board ను constitute చెయ్యాలని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రధానమైన విషయము ఇంకొకటి ఉన్నది. కార్మికవర్గానికి ఆందోళన కలుగజేసే లేబర్ డిపార్టుమెంటు, లేబర్ ట్రిబ్యునల్స్ యే విధముగా పనిచేస్తున్నదీ ఆలోచించాలని కోరుతున్నాను. కొన్ని విషయాలు మంత్రిగారికి తెలుసు. కొన్ని తెలియని విషయాలు ఉంటాయి. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్ యిచ్చే తీర్పులు ఎన్ని కార్మికులకు అనుకూలంగా ఉన్నాయి?

ఎన్ని తీర్పులు వ్యతిరేకంగా ఉన్నాయి ? ఈ విషయాలన్నీ ఆలోచించాలి. ఈనాంవారుల గురించి చట్టాలు చేశారు. ఆ చట్టం గురించి కోర్టులకు వెళ్ళి [illegible] హైకోర్టు జడ్జి కూర్చుని పంచాయితీ చేసి, ఆ చట్టాన్ని నిరుపయోగం చేసి రైతులకు లాభం లేకుండా చేసిన సందర్భాలు ఉన్నాయి. అట్లాగే లేబర్ ట్రిబ్యునల్స్‌కు పంపుతున్నారు కొన్ని కేసులు. లేబరు అంటే యేమిటో ఆ జడ్జికి తెలియదు. లేబరు మీద అభిమానం ఉండదు. పూర్తిగా కేపిటలిస్టు దృక్పథము తప్ప మరేమీ ఉండదు. అలాంటి వాళ్లు ఈ రోజున ట్రిబ్యునల్స్‌లో ఉంటున్నారు. ట్రిబ్యునల్స్ సక్రమంగా పనిచేసి, ప్రజలకు వాటిమీద గౌరవము కలగాలంటే, కార్మికులకు సంబంధించిన సమస్యల మీద, యావన్మంది ప్రజలకు సంబంధించిన సమస్యలమీద అవిసరిగా పనిచేయాలి అని చెప్పుతున్నాను. ఎవరిని పడితేవాళ్ళను

శ్రీ డి. సంజీవయ్య : శ్రీ వెంకటేశ్వర్లు గారిని consult చేసి. వారి రికమెండేషన్స్ తీసుకొని జడ్జీలను appoint చేయాలంటారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : చేస్తే లేబరుసంతోషిస్తుంది. తప్పకుండా consult చేయాలి. నన్నే కాకపోయినా లచ్చన్నగార్ని consult చేయండి. పి. వి. నరసింహారావుగార్ని consult చేయండి. లేబరు representatives ను consult చేయండని కోరుతున్నాను.

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు): ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు జడ్జిని ప్రభుత్వం appoint చేసినప్పుడు, "ఆయన నిర్వహించిన పని న్యాయంగాలేదు, ధర్మంగా లేదు," అనడం చట్ట విరుద్ధం కాదా ? అని అడుగుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : న్యాయమో, ధర్మమో, చట్ట విరుద్ధమో, ఆ మాట అటు ఉంచండి. కార్మికుల కడుపులు కాలుతున్నాయి, అని మాత్రం కొండయ్యచౌదరిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

***Sri D. Kondayya Chowdari*** : Suppose a High Court Judge is appointed. Can any hon. Member......

***Sri Pillalamarri Venkateswarlu*** : My time is going, Sir.

***Sri D. Kondayya Chowdari*** : What I submit is this. Suppose, on the recommendation of this Government, the Central Government appoints a High Court Judge. Can any hon. Member say that the Judge does not know law ? So also, when this Government appoints a District Judge or a retired High Court Judge as a Tribunal, can any hon. Member pass a remark to the effect that he does not know Law ?

శ్రీ డి. సంజీవయ్య : వారు రిటైర్డు హైకోర్టు జడ్జి.

*Sri M Satyanarayana Raju (Cheepurupalli-General)* : What the hon. Member says is not about the ignorance of Law. But he is pointing out that the moral aspect may be lacking.

మిస్టర్ ఛైర్మన్ : ఈ విధముగా జడ్జీలను విమర్శించడం కూడదు. ఆ విమర్శ మానుకోవాలి.

శ్రీ డి. సంజీవయ్య : ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు హైకోర్టులో పని చేస్తూండే జడ్జీలను లేక రిటైర్డు జడ్జీలను వేయాలనిఉంది. ఇందులో రిటైర్డు హైకోర్టు జడ్జీని వేశాము. ఈ తీర్పులు కార్మికులకు ప్రతిరేకంగా ఉన్నవి, కడుపులు కొలు తున్నవని ఒక జడ్జిమెంటును రిటైర్డు హైకోర్టు జడ్జిని attack చేయడం మంచిది కాదేమో అనుకొంటాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా ! నా టైము అయిపోతోంది. ఎంతమంది interrupt చేసినా నాకు అభ్యంతరం లేదు. నా టైము నాకు reserve చేయండి.

మిస్టర్ ఛైర్మన్ అన్నిసార్లు ఈ పక్షంనుంచే ( ప్రతిపక్షం ) కోర్టులను విమర్శించడం జరుగుతోంది. కాబట్టి, కోర్టులను, courts appoint చేసిన జడ్జీలను వారి నిర్ణయాలను respect చేయాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Point of order raise చేశారు. మీరు నేను చెప్పినది కూడ వినిన తరువాత మీ తీర్పు యివ్వడం సహజము. లేకపోతే స్పీకర్ వచ్చేదాక పోస్టుపోన్ చేయండి. అందువల్ల నేను suggest చేసేది యేమిటంటే

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా! ఇది మీ మీద aspersion. స్పీకరు వచ్చే వరకు కూడ. నిర్ణయించే అధికారం మీకులేదని దాని అర్థం!

మిస్టర్ ఛైర్మన్ : ఎవరు Chair లో కూర్చున్నా స్పీకరు పనిగదా నిర్వర్తించేది. సభ్యులు అలా అనడం తప్పు. ఉపసంహరించుకోవాలి.

*Sri D. Sanjivayya* : Very good.

*Sri Pillalamarri Venkateswarlu* : Very good.

శ్రీ డి. సంజీవయ్య : అలా కాదండి. ఉపసంహరించుకోమని చెప్పాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : నా టైము చాలా అమూల్యమైనది . .

*Mr. Chairman:* It is not only contempt of Court but contempt of Chair also

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Contempt of Court యిక్కడ లేదండి. Contempt of Chair..

శ్రీ డి. సంజీవయ్య :- వారు ఆమాట ఉపసంహరించుకో లేదండి.

[illegible] *nkateswarlu* . I am not yielding

[illegible] ask the hon. member to withdraw that [illegible]

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు -: మిమ్మలను అగౌరవ పరచడం కాదు. అలా అర్థం చేసుకుంటే పొరపాటు. స్పీకరు కానీయండి, డిప్యూటీ స్పీకరు కానీయండి, Panel of Chairmen లో వారు ఎవరైనా కానీయండి. ఎవరు అధ్యక్ష స్థానంలో కూర్చున్నా స్పీకరుగానే వ్యవహ రిస్తారు.

శ్రీ డి. సంజీవయ్య :- ఏమైనాసరే ఉపసంహరించు కోవాలి. లేకపోతే Chair కు అగౌరవం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అయిందా కేకలు వేయడం ?

శ్రీ డి. సంజీవయ్య :- కేకలు వేయడం అనేది చాలా అమర్యాద కరమైన పదం. అన్ పార్లమెంటరీ మాట, దానిని కూడ ఉపసంహరించుకోవాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- మిమ్మలను అగౌరవ పరచడం నా అభిప్రాయం కాదు.

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ):- ముందుఆమాట withdraw కావాలండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా! నేను చెప్పింది కూడ, మీరు, కావాలంటే విన్నతరువాత withdraw చేయమంటే చేస్తాను. నేనుచెప్పిందియేమంటే "స్పీకరుతో కూడ సంప్రతించి, తీర్పు యివ్వవచ్చునని" చెప్పాను. ఇది మిమ్మలను యేవిధముగా అగౌరవ పరచడం ? నేను చెప్పేది అర్థంచేసుకోకుండా ఊరికే disturb చేయడం- నా ఉపన్యాసాన్ని disturb చేయడానికి మాట్లాడుతున్నారా ? అన్న అనుమానం కలుగుతోంది.

శ్రీ డి. సంజీవయ్య :- అటువంటి అనుమానాన్ని ఎప్పుడూ పెట్టుకో నక్కర లేదు

*An hon. Member :-* That also he must withdraw

మిస్టర్ ఛైర్మన్ :- మెంబర్లు ఎవరూ మధ్యన యింటరప్టు చేయవద్దు. Point of information, point of order ఉంటేనే జోక్యం కలిగించుకోవాలి. ఆయన చెప్పేదానిలో లోపాలు ఉంటే నేను చూస్తాను

శ్రీ డి. సంజీవయ్య :- అధ్యక్షా, వారు ఆ వాక్యాన్ని ఉపసంహరించు కొన్నారా లేదా ? అనే information కావాలి నాకు.

మిస్టర్ ఛైర్మన్ :- ఆయన స్పీకరుతో సంప్రతించమని అన్నారు గాని Chair కు అగౌరవం చేయలేదని ఆయన మాటలవల్ల తెలుస్తున్నది, కాబట్టి ఇంక ఏవిధంగాను ఆయన ఉపన్యాసాన్ని interrupt చేయవద్దని కోరుచున్నాను. Let him carry on.

శ్రీ డి. సంజీవయ్య :- మీరు ఉపసంహరించుకోమని రూలింగు యిచ్చిన తరువాత, దానిని యెందుకు అమలు పరచడం లేదు, అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన చెప్పిన దానిని అర్థంచేసుకోకుండా ఉపసంహరించుకోమన్నాను. తరువాత వారు clarify చేశారు కాబట్టి ఉపసంహరించుకో వలసిన అవసరం లేదు.

శ్రీ డి. సంజీవయ్య :- ఆ clarification తప్పు. ఆయన యేమన్నారంటే స్పీకరు వచ్చేంతవరకు...

*Mr. Chairman.* Order- order - no further interruption please:-

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- నా టైముPoint of orderలో పోతున్నది

*Sri D. Kondaiah Chowdary :* on a point of order, Sir.

*Mr. Chairman* : If there is no point of order, I will take serious action.

*Sri D. Kondaiah Chowdary* : I beg your pardon.

*Mr. Chairman* :If there is no point of order and if the hon member say Point of order, just to get a chance to speak, I will object to it.

*Sri N. P. Changalraya Naidu (Vepanjari)* I am raising a point of order.

*Mr. Chairman* : There is no point of order on this. Please resume your seat. I have given a decision and the hon. Member need not...

శ్రీ యన్. పి. చంగల్‌రాయ నాయుడు:- మీరు Pass చేసి order కు value యివ్వాలా ! Carry out కావాలా అక్కరలేదా ? నేను Point of order అడుగుతున్నాను, దీనిపై రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

*Mr. Chairman* :Hon. Member Sri Venkateswarlu will please continue his speech.

శ్రీ. యన్. పి. చంగలార్రాయ నాయుడు :- నాకు రూలింగు కావాలండి.

మిస్టర్ ఛైర్మన్ :- దానిలో point of order లేదు.

శ్రీ యన్. పి. చంగలార్రాయ నాయుడు.- ఉన్నది.

*Mr. Chairman* : లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- రామాయణంలో పిడకల వేటలాఉంది.

శ్రీమతి కె. కనకరత్నమ్మ (వర్ధన్నపేట):- అధ్యక్షా! ఒక్కసారి రూలింగు ఇచ్చిన తరువాత, దానిని అందరూ ఒప్పుకోవాలి. ఈ విధంగా అందరూ disturb చేయడం అన్యాయం.

*Sri D. Kondaiah Chowdari* : - I am raising a different matter

శ్రీ యన్. పి. చంగలార్రాయ నాయుడు :- ఆర్డరును carry out చేయక పోతే అన్యాయం అంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్:- సభ్యులు, సభ్యతకు మితిమీరకుండా behave చేయాలని కోరుతున్నాను. Point of order ఉంటేనే తీసుకొని రావాలి. అనవసరంగా అభ్యంతర పెట్టడం సబబుగా ఉండదు. జాగ్రత్తగా ఆలోచించి అడగాలని కోరుతున్నాను.

శ్రీ యన్. పి. చంగల్రాయనాయుడు:- ఎట్లా జాగ్రత్తగా ఉండాలో చెప్పండి.

[MR. DEPUTY SPEAKER IN THE CHAIR]

*Sri N. P. Changalraya Naidu:* On a point of order, Sir.

*Sri D. Kondaiah Chowdary:* I raise a point of order, Sir.

*Mr. Deputy Speaker*: Let the hon. Members take their seats. The whole matter will be considered. The proceedings are recorded and the matter would be taken up tomorrow. So let hon. Member Sri Pillalamarri Venkateswarlu proceed with his speech.

*Sri D. Kondaiah Chowdary :* On a point of Order. Mr. Speaker, Sir.

*Mr. Deputy Speaker*: I do not want to hear anything now. Every thing will be considered tomorrow. The matter will be brought before the House.

*Sri D. Kondaiah Chowdary*: It is quite a different matter, Mr. Speaker. I am raising a point of Order on the speech of Sri P. Venkateswarlu,

*Mr. Deputy Speaker*: Let the hon. Member take his seat first.

*Sri D. Kondaiha Chowdary*: You please hear me. You please give me a hearing first.

*Mr. Deputy Speaker*: Let the hon. Member take his seat first please.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : High Court, Tribunals ఇచ్చిన తీర్పులను అగౌరవ పర్చాలని నేను చెప్పడంలేదు. Tribunals ను నిర్మాణం చేసేటప్పుడు labour ను దృష్టిలో పెట్టుకొని, labour సమస్యలపై సానుభూతి అనుభవం ఉన్న వారిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు ఈ Tribunals అనుసరించవలసిన rules కాని, చట్టాలు కానీ ఏమీ లేవు. ఇటువంటివి లేనినాడు Judges కానీ, మరొకరు కాని కార్మిక సమస్యలను ఏవిధంగా పరిష్కరించగలుగుతారు? అందుచే కార్మికుల కనీసపు వేతనం ఎంత వుండాలి? సెలవలు ఎన్ని వుండాలి? Bonus ఎంత ఇవ్వాలి?అనే సూత్రాలను పొందు పరచిన ఒక code ను తయారు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని సానుభూతితో ఆలోచించమని కోరుతున్నాను. Labour Tribunals గురించి శ్రీ వి. వి. గిరిగారు చెప్పిన అభిప్రాయాలతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. Indian Labour Gazette లో వారు ఈ విధంగా చెప్పారు.

"In my view, as long as compulsory adjudication is present in the picture as a machinery for the settlement of disputes, the voluntary system can hardly succeed. Unless compulsory adjudiciation is totally removed from the Statute Book—lock, stock and barrel– the parties, during the period of mutual negotiation or voluntary arbitration, will not place all their cards on the table but will reserve Ace 1 for the final game of compulsory adjudication. There is no need for fear that there would be a large scale unrest in industries leading to chaos and anarchy by the total abolition of compulsory method for the State part. The State as a supreme guardian of the vital subjects of law and order can always have recourse to emergency legislation or ordinances."

కొన్ని rules, regulations పెట్టకుండా Tribunals ను Judgements ఇవ్వమంటే సర్వ సాధారణంగా labour లో అసంతృప్తి పెరుగుతోంది. ఈ Tribunals కార్మికులను ఏవిధంగానూ సంతృప్తిపరచడంలేదు. Conceliation Officers యిన్ని నెలల్లో conceliate చేయాలనే నిబంధనలేదు. Labour Conceliation Officer Labour చెప్పిందంతా సరిగా record చేస్తున్నాడా? అని అడుగుతున్నాను. అనేక సందర్భాలలో labour చెప్పింది, చెప్పినట్లు వ్రాయక, వారికి వ్యతిరేకంగా వ్రాసినారు. అనేక instances నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురాగలను. ఉయ్యూరు

Sugar factory విషయం ఒకటి చెబుతాను ఒకనెల 24వ తేదీన Labour Conceliation officer తాను వచ్చి తీర్మానం చేస్తానని చెప్పాడు తరువాత 24వ తేదీన రావడంలేదని wire ఇచ్చాడు. ఆ 24వ తేదీనే నలుగురు కార్మికులను డిస్మిస్ చేశారు. Conceliation proceedings ఆచరణలో వుండగా ఏమీ చేయకూడదు గనుక, Conceliation Officer ను purpose గా రాకుండాచేసి. కార్మికులను dismiss చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఈరకమైన instances అనేకం ఉన్నాయి. Labour Conceliation Officer త్వానుపంపే report తో confidential report వేరే పంపిస్తారట ఈ Labour Conceliation Officer పంపే confidential report ఏమిటో నాకు అర్థంకావడంలేదు. Labourers దగ్గరనుంచి, capitalists దగ్గరనుంచి statements తీసుకొని పంపడానికి మారుగా ఈ confidential reports కూడా దేనికి Labourers కు సంతృప్తికరంగాను, అనుకూలంగాను వుండి, వారి interests ను అభివృద్ధి చేయవలసిన Department ఈరోజున ఆవిధంగా లేదని మంత్రివర్గం దృష్టికితీసుకువస్తున్నాను. High Courts లో Social Justice అనే దానిని ప్రాముఖ్యంగా తీసుకోవడంలేదు. ఈ Tribunals Social Justice ను ప్రధానంగా తీసుకోవడంపోయి, కార్మికులను దోచుకోవచ్చునని తీర్పు యివ్వడం జరుగుతోంది. Supreme Court Judges కూడా ఇటువంటి సంఘటనలను గుర్తించారని మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను. Definition of a workman అంటే ఏమిటో Supreme Court ఒక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పునుకూడా ఖాతర్ చేయకుండా తమ యిష్టంవచ్చినట్లుగా Tribunals తీర్పు ఇచ్చిన సందర్భాలు కూడా వున్నాయి.

*The Minister for planning (Sri V. B. Raju)* :- Tribunals are, no doubt, appointed by the Government. But, they are independent and autonomous bodies.

*Sri R. Narayan Reddy (Bhongir)* :- The hon. Member has a right to criticise, I suppose.

*Sri V. B. Raju* :- I do not object to the criticism. The point is whether the Government can be criticised for the decisions of the tribunals.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :- ఈ మంత్రిగారు, నేను ఇదివరకు చెప్పింది సరిగా follow కాలేదు. ఈ Tribunals ఇచ్చిన తీర్పులనుకూడా సక్రమంగా యజమానులు అమలు జరపడంలేదు. ఏవైన ఒకటీ, అర కార్మికులకు అనుకూలంగా ఉంటే వాటినికూడా అమలు జరపడంలేదు. ప్రభుత్వానికి Motor workers గురించి report చేస్తే main recommendations ను accept చేసింది. వాటిని అమలు జరుపవలసిన అవసరంలేదా? 1956 సంవత్సరంలో Eluru Motor workers

వివాదంలో, tribunal కార్మికులకు కొంత compensation ఇవ్వాలని తీర్పుఇచ్చింది. అది ఈనాటి వరకు అమలు జరగలేదు. ఈవిధంగా ఏనాటికీ అమలు జరుగకుండా వుంటే కార్మికులలో సంతృప్తి కలుగుతుందా? అసలు ఈ Tribunals ను నిర్మాణం చేసే విధానం ఇంకొక రకంగా వుండాలి. Social Justice అనేది ప్రధానంగా పెట్టాలి. రెండవ ప్రణాళికలో labour గురించి ఏమి చెప్పామో దానిని తు. చ. తప్పకుండా అమలు జరిపేందుకు కొన్ని rules తయారుచెయ్యాలి. ఏ విధంగా Criminal Procedure Code, Civil Procedure Code ఉన్నాయో అదేవిధంగా ఈ విషయంలో కూడా ఒక Code తయారు చెయ్యాలి. ఈనాడు ఎవరంతట వారు స్వయంగా Tribunal కు వెళ్లే అధికారం లేదు, పైన అధికార్లు (executive) sanction చేస్తేనే Tribunals కు వెళ్ళడానికి వీలుంది. Murder చేసినవాడు కోర్టుకు వెళ్ళడానికి వీలుంది. Property కోసం court కు వెళ్ళడానికి వీలుంది. నన్ను డిస్మిస్ చేశారు. నాకు జీతం చాలదు, నా కడుపు మాడుతోందని చెప్పుకోవడం కొరకు కోర్టుకు వెళ్ళడానికి ఎందుకు వీలు లేకుండా చేస్తున్నారని అడుగుతున్నాను. ఈ రోజున సమాజంలో ప్రతి ఒక్కరికి తమ హక్కులకోసం కోర్టుకు వెళ్ళే అధికారం ఏ విధంగా వుందో, అదేవిధంగా హక్కు option labour కు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని నేను మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను. తమయొక్క విధానాలు, కేంద్రంలోనూ, ఇక్కడా, యిందుకు అనుకూలంగా మార్చాలని మేము ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాము.

Labour Unions, ఆంధ్రతెలంగాణా intigration కానప్పటినుంచీ, ఈ మంత్రివర్గము అధికారంలోనికి రానప్పటినుంచీ, అనేక చోట్ల, ఎన్నో సంవత్సరాల నుంచీ పని చేస్తున్నాయి. ఈ Labour Unions ను అన్నింటిని కలిపి labour ను సమన్వయ పరిచే బాధ్యత నాపై ఉన్నదని సంజీవయ్యగారు చెప్పారు. కాని ఈ నాడు ఎన్నిచోట్ల rival Unions పెట్టడానికి కృషిచేశారో, ఒక్కసారి ఆత్మవిమర్శనా దృష్టితో ఆలోచించాలని కోరుతున్నాను. Nagarjun Sagar project, Singareni Colleries, R. T. D, వీటికి సంబంధించిన ప్రతి ఒక్క union లో rival union ను పెట్టడానికి ప్రయత్నము చేశారు. ఏదో ఒక 26 మంది కార్మికులను తీసుకువచ్చి ఒక సంఘంగా పెట్టి, వాళ్ళకు ప్రత్యేకమైన సౌకర్యాలు ఇస్తూ, ప్రక్కన కొన్ని సంవత్సరాల నుంచి register అయ్యి దానికి సంబంధించిన department తో సంప్రదింపులు జరుపుతున్న union లను ఖాతరు చెయ్యకుండా ఉండడము ఇది ఏ రకమైన విధానమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఒక industry లో ఒకే union యొక్క సిద్ధాంతాన్ని అమలు జరపాలి. Labour representatives అందరినీ సమన్వయ పరచి, democratic గా election జరిపించి, వాళ్లను unity చెయ్యడానికి ఎందుకు ప్రయత్నించరో అర్థం

కాకుండా ఉన్నది. 1952 లోనో ఎప్పుడో Electricity department లో ఉన్న కార్మికులు ఒక union ను ఏర్పాటు చేసికొని సక్రియంగా పనిచేస్తుంటే, నిన్న కాక మొన్న ఒక union పెట్టిన వాళ్ళకు office పెట్టుకోవడానికి ఒక గదిఇచ్చి, వాళ్ళతో correspondence జరుపుతూ, లేనిపోని దెబ్బలాటలకు అవకాశాలు కల్పిస్తున్నారంటే ఇది discrimation కాదా ? అని అడుగుతున్నాను.

ఇంకో విషయము! ఈ Factory Act ను implement చెయ్యడానికి staff సరిగ్గాలేదు. అందువల్లనే ఆ Act implement కావడంలేదు. దీనివల్ల కలిగే పర్యవసానం ఏమంటే, Guntur Jute mill లో మంచినీళ్ల గురించి సమ్మె నోటీస్ ఇచ్చారు. రాత్రివేళలో పనిచేసే వాళ్లకు మంచినీళ్ళు provide చెయ్యండని కోరారు. అదేవిధంగా పందలపాక, ఉయ్యూరులో కూడ ఈ Factory Act అమలు జరపాలని సమ్మె నోటీస్ ఇచ్చారు. దీనినిబట్టి ఆలోచిస్తే ఈ Act లేనందువల్ల కార్మికులకు ఎట్టి సౌకర్యాలుగానీ, ఎట్టి రక్షణగాని కలగటంలేదని విదితమవుతున్నది. అంతే కాకుండ, Provident Fund Act ఒకటి ఉన్నది. దీనిని అమలుపరచే సందర్భములో ప్రభుత్వము ఎందువల్ల ముందుకు రావడంలేదో తెలియడంలేదు. వీటి అన్నింటి కారణంగా factory యజమానులు లక్షలకొలది లాభాలు సంపాదించుకుంటూ factory Act లను వర్తింప చెయ్యవద్దని, ఆందోళన చేస్తూ ఉన్నారు. కావున Tobacco Concerns, ఇతర Industrial Concerns లోని కార్మికులకు సంబంధించిన, శాసనాలు ఖచ్చితంగా అమలు పరిచేటట్లు చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇక Minimum Wages Act గురించి మంత్రివర్గ దృష్టికి కొన్ని విషయాలు తీసుకరావలసిన అవసరం ఉన్నది. Minimum Wages Act లో Section 6, 7 ప్రకారం The Government shall appoint an advisory board. They will revise and fix the minimum wages.

ఈ ప్రకారంగా Board ను Constitute చెయ్యబోతున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ Board లో ఎవరినో ఒకరిని ప్రభుత్వాన్ని సంతృప్తిపరిచే వాళ్లనువేస్తే లాభం లేదు. అన్ని పక్షాలవారిని, అందరియొక్క ప్రతినిధులను దీనిలో చేర్చుకున్నప్పుడే అది సక్రియంగా పనిచేస్తుందని మనవి చేస్తున్నాను. వారికి నచ్చిన వాళ్ళను, వారిపార్టీకి సంబంధించిన వాళ్ళను వేసుకుంటే, కేవలం పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, వారు నిర్ణయాలు చేస్తారు. దేశాభివృద్ధికి, కార్మికులను ఉద్ధరించడానికి, వారు ఇచ్చే నిర్ణయాలు ఏ మాత్రము ఉపయోగపడవు.

Protective workers ను గురించి కూడా కొంత చెప్పవలసిన అవసరం ఉన్నది. Section 33 (4) of Industrial Disputes Act of latest amendments ప్రకారం 1% of the establishment ను protective workers గా declare చెయ్య

వలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా ఇంతవరకు ఎందువల్ల చెయ్యలేదో అర్థము కావడంలేదు. కేరళ ప్రభుత్వము కార్మికులకు అనేక రకాలుగా ఉపకారం చేస్తున్నది. సమ్మెల సందర్భంలో police లను పంపించి క్షోభ్యము కల్గించుకొని, కార్మికులపై Lathi లు ప్రయోగించడం లేదు.ఎవరిని అయినాపనిలో నుంచి dismiss చేస్తే, adjudication report వెలువడేటంతవరకు, మొత్తం జీతంలో సగము చొప్పున ప్రతినెల ఇచ్చేటట్లుగా తీర్మానము చేసినది. కావున మనం కూడ ఆ రకమైన విధానాన్ని అమలు పరచాలి. Labour యొక్క ఐకమత్యాన్ని సాధించాలి. రెండవ పంచవర్షప్రణాళిక జయప్రదంగా అమలు జరగాలంటే వాళ్ళ కోరికలు నెరవేర్చాలి. వాళ్ళ మధ్య ఐక్యతను సాధించాలి.

ఏటికొప్పాకలో సమ్మెజరుగుతుంటే, ఏదో ఒక section ప్రకారం వాళ్ళను arrest చెయ్యడానికి తాను సిద్ధంగా ఉన్నానని, మొన్న సంజీవయ్యగారు చెప్పారు. ఈ బెదరింపులకు కార్మికులు భయపడుతారని అనుకోవడం చాలా పొరపాటు అని మనవి చేస్తున్నాను.

ఇటీవల Madras Government, Trade Union Recognition Bill ను అన్ని పార్టీల యొక్క ఆమోదంతో ప్రకటించింది.

కావున అట్టిదానిని ఆదర్శప్రాయంగా తీసికొని, మన రాష్ట్రంలో కూడ అమలు పరుస్తారని ఆశిస్తూ నా ఉపన్యాసాన్ని ఇంతటితో ముగిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - 12-20 నిమిషముల వరకు చర్చకు అవకాశం ఇవ్వబడుతుంది. Opposition side నుంచి 12- 25 నిమిషములకు Last speech కాగలదు. కావున 12- 25 నిమిషాలకు పూర్వము ఎందరు మాట్లాడ దలచుకున్నారో, వాళ్లు తమ పేర్లను పంపించాలని మనవి చేస్తున్నాను. 5 నిమషాలలో పేర్లను నాకు పంపితే ప్రతి ఒక్కరికి ఎంత Time ఇచ్చేది నిర్ణయించ గలను. ఇక్కడకు వచ్చి ఇయ్యవలసిన అవసరం లేదు. Peon ద్వారా పంపితే చాలు.

ఇప్పుడు గౌతు లచ్చన్నగారు ఉపన్యసించెదరు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :- అధ్యక్షా : Labour demand మీద ముఖ్యంగా Labour యొక్క గృహవసతి గురించి ప్రభుత్వము చెయ్యగలిగిన పనిని కూడా పూర్తిగా చెయ్యలేదు అని చెప్పవలసివస్తున్నందుకు విచారిస్తున్నాను.

పూర్వపు ఆంధ్ర ప్రభుత్వము కార్మికులు ఇండ్లు కట్టుకోడానికి కొన్ని scheme లను Sanction చేసి కేంద్రప్రభుత్వము యొక్క ఆమోదాన్ని కూడ పొందింది. వాటిని ఇంతవరకు అమలు పర్చడానికి తగిన చర్యలు తీసుకున్నట్లు తెలియ జేయబడలేదు.

గౌరవ మంత్రిగారు వారి ఉపన్యాసంలో ఇండస్ట్రియల్ లేబర్ హౌసింగ్ స్కీము గురించి ఏ విషయమూ ప్రస్తావించలేదు. వారిని నేను సంప్రదించగా, "ఇది లోకల్ అడ్మినిస్ట్రేషన్ క్రింద వున్నది. నా పోర్టుఫోలియో కాకపోయినందువల్ల నేను దీనిగురించి ఎక్కువ ప్రస్తావించే అవకాశం కలుగలేదు" అని శలవిచ్చారు. ఆ ఇళ్ళు కట్టేపని యే శాఖదైనప్పటికీ ఇండస్ట్రియల్ లేబరు యొక్క హౌసింగ్ స్కీము గురించి ప్రస్తావించి దానికి తగిన చర్యలు తీసుకుని కృషిచేయవలసిన బాధ్యత లేబర్ పోర్టు ఫోలియోదేననే సంగతి ప్రత్యేకంగా మనవి చేయవలసిన పని లేదు. ఈనాడు ప్రతి బస్తీలోను ఇండస్ట్రియల్ లేబర్ యొక్క జీతభత్యాలు పక్రమంగా వున్నాయా లేదా అని కాదు నేను మనవి చేసేది. వారికి యే జీతభత్యాలున్నా వారు ఉండే ఉనికిని గురించి ప్రశ్నిస్తున్నాను. కాలువ గట్లమీద గుడిసెలపై గుడిసె వేసుకుంటూ వారి ఆరోగ్యమునకు భంగకరంగా వున్నాయి. వారనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వీటి గురించి కేంద్రప్రభుత్వం ప్రత్యేకమైన కృషి చేయడానికి పూనుకున్నట్లు ప్రకటించడం, స్కీములు తయారు కావడం జరిగింది. కాని యింతవరకు తెలంగాణాలో జరిగిన పనిగురించి గాని, జరపాలనే ఆలోచనల గురించి గాని పూర్తి వివరాలు నాకు తెలియవు. యింతవరకు దానిని గురించి శ్రద్ధ తీసుకోకపోవడం నిజముగా విచారించవలసినవిషయం. ఇప్పటికప్పుడే మార్చినెల పూర్తికావస్తున్నది. ఈ ఏడాది అలాట్మెంట్సు ఎన్ని వచ్చాయో, అవి యేమయినాయో, అసలు అలాట్మెంట్సు వున్నాయో, లేవో అనే సంగతికూడా గౌరవనీయులైన కార్మిక శాఖామంత్రిగారు ప్రకటించే అవకాశం వారికి లేదని చెప్పవలసివచ్చినందుకు విచారంగా వుంది. ఇది కార్మికశాఖకు సంబంధించిన అంశము. ఆ వివరాలు ప్రకటిస్తే చాలా బాగుండేది. లేబరు పాలసీ గురించి అనేక సమస్యలున్నాయి. దురదృష్టవశాత్తు యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని యిబ్బందులు లేకపోలేదు. కార్మిక చట్టాలను సవరించే అవకాశంగాని, సంపూర్ణమైన అధికారంగాని రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనే సంగతి నాకు తెలుసును. కాని కేంద్ర ప్రభుత్వాన్ని పదేపదే ఒత్తిడి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పడానికి అవకాశం లేదు. ఒక ప్రక్కన ఉత్పత్తిని అధికం చేసి నిరుద్యోగమును నివారించవలెననే ప్రధాన సూత్రంమీద, సోషలిజమ్ అనే సిద్ధాంతంమీద ఆధారపడి అనేక ప్రణాళికలు తయారు చేసుకుంటూ ఉన్న ఈ సమయంలో చిన్న disputes పరిష్కారం చేయడానికి కూడా—నెలలు, సంవత్సరాలు పడుతున్నదంటే అది నిజముగ శోచనీయమైన విషయము; సిగ్గుపడవలసిన విషయం అనికూడా మనవి చేస్తున్నాను. అది సరియైన మార్గంకాదు. ఈ రోజున ఏటికొప్పాకలో ఒక dispute వున్నది. సమ్మె సాగుతున్నది. అది సరియైన సమ్మె అవునాకాదా అనికాదు నేను మనవి చేసేది. ఈ

రోజున అక్కడ జరుగుతున్న సమ్మె ఉత్పత్తికి భంగకరం. ఎందుకీ సమస్య వచ్చింది ? అవసరమైతే మంత్రిగారే స్వయముగా పోయి ఉభయ పార్టీలను పిలిపించి సరిదిద్దాలి; లేనప్పుడు వీలులేదని విడిచిపెట్టాలి; కాని చావు బ్రతుకుల మధ్య "ఏది జరిగితే అది జరుగుతుంది" అనే పద్ధతిలో వ్యవహారాలు చేయడం సరియైన మార్గం కాదు. వెంటనే కార్మికులకు, ఉత్పత్తిదారులకు సామరస్యం కలిగిద్దాం అనే సూత్రంమీద యీనాడు పంచవర్ష ప్రణాళికల విధానాలు, పద్ధతులు ఆధారపడి వున్నాయి. కాని ఆ సూత్రాన్ని అమలు పరచడానికి ప్రభుత్వముగాని, ప్రభుత్వ సిబ్బందిగాని ఏమి చర్య తీసుకుంటున్నది ? అని చెప్పవలసివచ్చినపుడు "చట్టరీత్యా మాకు arbitration అధికారం వుంది మా మాట ఎవరూ వినరు" అని చెప్పవలసిన దౌర్భాగ్య స్థితిలో యీ కార్మికశాఖ నడువవలసినదేనా ? అటువంటి దౌర్భాగ్య స్థితిలో ఎంతకాలం నడుస్తుంది. ఆ దౌర్భాగ్య స్థితిలో కార్మికశాఖ వుండేదానికంటే దానిని రద్దు చేసుకోవడం మంచిదని మాత్రం మనవి చేస్తున్నాను. ఇది సరియైన దృక్పథం కాదు, సరియైన మార్గము కాదు. కేంద్ర ప్రభుత్వానికి నచ్చ చెప్పండి. మీరు అధికారం పుచ్చుకోండి. అధికారాలతో నిమిత్తం లేకుండా ఒక మనవి ఈ శాసనసభలో చేయడం సాహసం కాదని నమ్ముతున్నాను. నిజముగా జిల్లా అధికారులుగాని, మంత్రులుగాని, ప్రభుత్వంగాని "మీరు చేసినది తప్పు; దిద్దుకుంటారా లేదా" అని చెప్పినపుడు ఇటు కార్మికులుగాని, అటు ఉత్పత్తిదారులుగాని ధిక్కరించగలరా అని అడుగుతున్నాను. సరియైన శ్రద్ధ ఉంటే, సరియైన పట్టుదల ఉంటే, దిక్కరించలేరు. అందుచేత ఆ దృక్పథంతో మనం వ్యవహారం చేయడం అవసరం. లేకుంటే పంచవర్ష ప్రణాళికలు, సోషలిజం అనే సిద్ధాంతాలు బూటక నాటకాల క్రింద పరిణమించి దేశంలో అనవసరమైన ఆందోళనకు, అల్లకల్లోలములకు దారి తీస్తుంది. అది సరియైన మార్గం కాదని మాత్రం మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఒక ప్రధానమైన సిద్ధాంతమును వారి ఉపన్యాసంలో చెప్పినారు. ఒక పరిశ్రమకు ఒకే సంస్థ ఉండాలన్నారు. ఎన్నాళ్లనుండో కేంద్ర ప్రభుత్వంలోని కార్మిక నాయకులు కార్మిక శాఖామాత్యులు రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సిద్ధాంతాన్ని గూర్చి చెబుతూనే వున్నారు. కాని దానిని ఆచరణలో పెట్టడానికి తగిన విధానాన్ని రూపొందించక పోవడం శోచనీయమైన విషయం. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన బాధ్యతగా మనవి చేయడం లేదు. కాని రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భాగం యున్నది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వంలో దానిని గురించి తగిన తొందర లేనప్పుడు హెచ్చరించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకుంది; హెచ్చరించాలి. త్వరత్వరగా ప్రధానమైన యీమూల సిద్ధాంతాల మీద తగిన చర్య తీసుకోవలసిన అవసరం వుంది. దురదృష్ట వశాత్తు యీనాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, మజ్దూర్ సభలు అనే వేరువేరు సంస్థలున్నాయి.

ఆ రాజకీయ పక్షాల సిద్ధాంతాల గురించి గాని, ప్రమేయముల గురించి గాని మనవి చేయడం లేదు. ఈ సంస్థలు కార్మిక రంగంలో పని చేస్తున్నవి. ఒకటితో ఒకటి పోటీ పడడం సహజం. దానిని గురించి ప్రసంగం అనవసరం, అసందర్భం అనే సంగతి కూడా నాకు తెలుసును. కాని వాటికి జరుగుతున్న పోటీలలో ప్రభుత్వాలు, ప్రభుత్వ శాఖలు, వాటిని నిర్వహించే పెద్దలు భాగస్థులు అయిన సందర్భాలు లేవని మాత్రం ఎవరూ చెప్పలేరు. ఉన్నాయి. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లోనే కొట్లాటలు, బుఱ్ఱలు పగల కొట్టుకోవడాలు జరిగినాయి. ఇందులో మంత్రులకు కూడా ప్రమేయం ఉన్నదన్న సంగతి లోకం అంతా 'కాకిగోల' గా చెప్పుకుంటున్నది. ఇది సరియైన ధోరణికాదు. వారు కార్మికుల ఐక్యతే కోరు తున్నప్పుడు మితా రాజకీయాలను కార్మిక సంఘాలలో ప్రవేశింప చేయడం చాలా దురదృష్టకరమైన విషయం; విచారకరమైన విషయము. అది సరియైన మార్గం కాదని మనవి చేస్తున్నాను. మంత్రులజోక్యం అవసరమే. కాని ఏ సందర్భములలో? ఏదయినా తగాదాఉంటే కార్మిక నాయకులను పిలిపించండి. ఆ సమస్య మీద ఆధార పడి, "అయ్యా, ఇది న్యాయం, మీరు ఇలా నడచుకోండి" అని సలహా యివ్వండి. వారిని సఖ్య పరచే పద్ధతి మంచిది గాని వారిని విడగొట్టడానికి సలహా లివ్వడం, ప్రోత్సహించడం, నినాదాలు చేయడం సరియైన మార్గం కాదనిమాత్రం మనవి చేస్తున్నాను. కార్మిక సంఘాల దైనందిన నిర్వహణ గురించికూడా కార్మిక శాఖకు అధికారం ఉంది. కార్మిక శాఖ ఎంతవరకు తన అధికారాన్ని వినియోగించు కుంటున్నది? రిజిస్టరయిన కార్మిక సంఘాల గురించి మనవి చేస్తున్నాను. రిజిస్టరయిన సంఘాలలో ఏదయినా అన్యాయం జరుగుతున్నదని ఫిర్యాదువస్తే దానిని సక్రమంగా విచారణచేసే విధానంలో చాలా లోపాలున్నాయి. అభిమానం చూపినందు వల్ల లోపాలు జరుగుతున్నాయి. అది సరియైన మార్గం కాదు. జాతీయాభివృద్ధికి, పంచవర్ష ప్రణాళిక విజయానికి కార్మికుల సహకారము, శక్తి, సానుభూతులు చాలా ప్రధానం. అదిలేనిదే పంచవర్ష ప్రణాళిక ఆశయాన్ని సాధించ కలుగుతామని ఎవరూ చెప్పలేరు. వారు తమ ఉపన్యాసంలో అనేక సిద్ధాంతములను చెబుతున్నారు. కాని కార్మికుల సానుభూతిని సహకారమును సంపాదించి వారు ఉత్సాహంగా పని చేయ డానికి మనం యేమి చేస్తున్నాం అనే విషయంలో మనం చేయవలసినది చేయలేదని అంగీకరించక తప్పదు. ఆ విధానం మార్చుకోవలసినదని మనవి చేస్తున్నాను. రిజిస్టర్డు సంఘాలలోని సభ్యులు ఫిర్యాదు చేసినప్పుడు అది సరియైనది అవునా కాదా అని సక్రమంగా విచారణజరిపించాలి. ఈనాడు విశాఖపట్టణం నుంచి అనేక ఫిర్యాదులు వచ్చినవి. శాసనసభ్యులుకూడా ఫిర్యాదుచేస్తే దానిని acknowledgement కూడా చేయలేకపోవడం నిజముగా శోచనీయమే కాదు, గర్హనీయమైన విషయమని మనవి చేస్తున్నాను. ఈ ధోరణి మార్చుకోకపోతే వారు తప్పనిసరిగా కార్మికుల తీవ్ర

అసంతృప్తినే కాదు, తీవ్ర ప్రతిఘటనను కూడా ఎదుర్కోవలసిన అవసరం ఉంటుందనీ, అట్టి పరిస్థితి రాకుండా జాగ్రత్త పడతారనీ ఆశిస్తున్నాను. ట్రిబ్యునల్ గురించి మనవి చేశారు. ఇదివరలో ప్రభుత్వంలో ఒక నిర్ణయం జరిగివున్నది. దానిని మార్చే అధికారం ఈ ప్రభుత్వానికి లేదనికాదు. ఒకప్పుడు చేసుకున్న నిర్ణయం మార్చుకోవచ్చు. ఈ రోజు ఏ సభ్యులైనా ట్రిబ్యునలు జడ్జిమెంటులు పక్షపాత దృష్టితో వున్నాయని చెబుతున్నారంటే అలా చెప్పడానికి అవకాశాలు లేవని చెప్పడానికి సాహసించలేను. ఉన్నాయి. అయితే దానికి Retired Judges ను వేయడం సరియైన సూత్రం కాదని నా సంపూర్ణమైన విశ్వాసం.

సర్వీసులోవున్న జడ్జీలను వేసినట్లయితే తమ విధులను నిర్వర్తించడానికి వీలు ఉంటుందని క్రిందటి ఆంధ్రప్రభుత్వము నిర్ణయించింది. వారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ఉండడానికి అవకాశము ఉంటుంది. Retired man ను appoint చేసిన ఏపూట అయనకు భగవంతుడు ఏఆలోచన కలిగిస్తాడో? సర్వీసులో వున్న judges ను నియమించాలని ప్రభుత్వము ఇదివరకు తీర్మానము చేసింది. ఈ తీర్మానము ఎందుకు మార్చవలసి వచ్చినదో నాకు తెలియదు. మార్పు చేసే అధికారము వారికి లేదనను. కాని ఈ పద్ధతిలో తప్పు చేశారని చెప్పక తప్పదు. ఇది సరియైన మార్గముకాదు. Tribunal judgement లను విమర్శించే అధికారము ఏ సభ్యునికి లేదనుకొనడము పొరపాటు. అది contempt of court కానేరదు.

మిస్టర్ డిప్యూటీస్పీకర్:- ఇప్పుడు 13 పేర్లు వచ్చినవి. ఇంతకు వెన కాల 8 పేర్లు ఉన్నవి. ఇప్పుడు 13 పేర్లు వచ్చి ఉండుటచే ఒక్కొక్కరికి 5 నిమి షాలు ఇవ్వడానికి వీలుంటుంది. మొత్తము 70 నిముషాల టైమువుంది. ప్రతి వారికి 5 నిమిషాలు చొప్పున ఇచ్చిన 65 నిమిషాలుఅవుతుంది. 4 నిముషాల తరు వాత మొదటి bell 5 నిముషాల తరువాత second bell. మీరు అందరు దయచేసి నాతో co-operate చేస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు:- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ నాకుతోచిన కొన్ని సూచనలు తమద్వారా వారి దృష్టికి తీసు కొని రావడము అవసరమని భావిస్తున్నాను. ఇప్పుడువున్న labour department కార్మికుల యజమానుల సంపదను అభివృద్ధి పరచడానికి తప్ప, మరియు కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తప్ప welfare విషయంలో అంత ఎక్కువ ప్రాధాన్యము యివ్వడంలేదు. కొద్ది సంవత్సరాల నుంచే కొంచెము ఎక్కువగా యీ welfare centres ను దానిలో organisers ను ఏర్పాటుచేసి వృద్ధిపరచడానికి కృషి చేస్తున్నట్లు కనపడుతున్నది. ఇది ఎంత ఎక్కువ జరిగితే అంతబాగుంటుంది. కార్మి

కుల జీతాలు. వారిబోనసు, బత్తాలు వగైరా ఎక్కువ చేయడంకొరకు ప్రయత్నించడము ఎంత ముఖ్యమో ఇటు welfare side వారి సౌఖ్యము కార్యక్రమాలవైపుకూడా దృష్టి వుంచుట అంత ముఖ్యము. Labour Department లో పనిచేసే ఆఫీసర్లుకూడా వారి సంక్షేమాన్ని కోరుతూ పనిచేయాలని నా భావము. కార్మికుల సంక్షేమం కొరకై ఎక్కువడబ్బు కేటాయించి వారికవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరము ఎంత అయినా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి చాలాకాలమయినప్పటికి ఇతర laws వలెనే ఈ labour laws కూడా integration జరుగవలసిఉంది. దాని బిల్లు వస్తుందని అంటున్నారు. అది మంచిదే Shop Establishmnet Act తెలంగాణాలో ఒక పద్ధతిలోను, ఆంధ్రలో ఇంకొక పద్ధతిలోను ఉంది. అది ఎంత త్వరగా పూర్తి చేసి, ఎంత త్వరగా అసెంబ్లీముందు ఉంచితే అంత బాగుంటుందని భావిస్తున్నాను. Shops and Establishmentsలో పనిచేసేవారికి, కార్మికులకు చాలఅసంతృప్తి వుంది. వారికి అన్యాయం జరుగుతూవుంది. ప్రభుత్వము సత్వరచర్యలు తీసుకొని వీలైనంత వరకు చట్టం అమలు జరపడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఇక wage board సమస్యవుంది. దానిని గురించిఆలోచిస్తామని మంత్రిగారు చాలా రోజులనుంచి చెపుతున్నారు. ఇంతకు పూర్వము మంత్రిగారు 2, 3 నెలలలో ఈ సమస్యను పరిష్కారము చేస్తాము, wage board తీర్పును త్వరలోనే తెలియ జేస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఆ తీర్పు ఆ recommendations ప్రజల దృష్టికి రాలేదు ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరి ఎన్నో ఊరేగింపులద్వారా, తీర్మానాలద్వారాను తమ delegations ద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ two men committee report ప్రచురించి అమలు జరుపవలసిన అవసరము ఎంతయినా ఉంది. హాలీ, కల్దారుమార్పు వచ్చినవుడు నాణాలు మారకం జరిగినపుడు wage board తయారుచేయబడ్డది. వచ్చిన పరిణామాలు వేరుగా ఉన్నవి. ధరలు ఎక్కువ కావడము జరిగింది. కార్మికులలో చాలఅసంతృప్తి ఉంది. ఇప్పటికైనా దానిప్రాధాన్యాన్ని గుర్తించి 4,5 రోజులలో నిర్ణయము తీసుకొని దాన్ని అమలుచేయడానికి పూనుకొంటారని ఆశిస్తాను.

ఇకManagement లో కార్మికులకు representation కల్పించేపద్ధతిని అమలు చేయడానికి పూనుకోవాలి. చెప్పవలసినవి చాలా వుండుటచే points గా మాత్రమే చెపుతాను. Agricultural labour విషయములో త్వరగా wage fixation జరుగవలసి వుంది. దానిమీద మంత్రిగారు చర్యతీసుకోవాలని కోరుతున్నాను. "Training coithin industry" అని ఒకటి ఉంది. అందులోను, ఇతరప్రాంతాల్లోను కార్మికులుగా పనిచేస్తున్నవారి పిల్లలకు పరిశ్రమల్లో Training ఇస్తారు. అట్లాగే మనమూకూడా చేయాలని కోరుతున్నాను. Lock outs ఎక్కువగా ఏర్పడి ఉన్నాయి.

Factories మూసివేయబడినందువల్ల కార్మికులకు చాల అసౌకర్యము జరుగుతోంది. ఒకవైపున strikes వద్దంటూ మరొకవైపున యీ lock outs కు అవకాశములు కల్పించడము మంచిదికాదు. Lock outs జరిగిన చోటల్లా అవి కార్మికులకు వశపరచి వారిచేత నడిపించి వారి అదాయమును పెంచే పరిస్థితిని కల్పించాలని కోరుతున్నాను. వీలైనంతవరకు రెండుమూడు నెలలకొకసారి గవర్నమెంటు, యజమానులు, కార్మికసంఘాల సమావేశములు జరిపి వారికి వున్న సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలి. ఇక Shops Establishment Act ను ఏ పరిస్థితులలో అమలు పర చాలి. పెదపల్లిలో నిజామాబాద్ లో, భువనగిరిలో, ఆలేరులో Act క్రింద అయిన ప్పటికి అవి జరుగుటలేదు. Weekly holidays అమలు జరుగుటలేదు. ఎన్నో చిక్కులు వున్నాయి. ప్లానింగ్ కొరకు మనము చాలా ప్రాధాన్యము యిస్తున్నాము. Statistics department ను విస్తరింపచేసి దాని ప్రాధాన్యాన్ని ఎక్కువచేసి, దానిలో సమర్థులైన వారిని నియమించి దానిని సరిగా పనిచేయించడానికి పూనుకోవడము అవసరము. Inspectors, Asst. Inspectors ను నియమించినపుడు అన్యాయము జరుగుతోంది. హైదరాబాదు పట్టణములో 10 మంది నియమము చేసేటపుడు నలు గురిని మాత్రమే temporary గా హైదరాబాద్ కు సంబంధించిన వారిని తీసుకొని తక్కిన ఆరుగురిని ఎక్కడనుంచో తీసుకొనివచ్చి నియమించారనే అసంతృప్తి ఉంది. దానిని పరిశీలనచేసి ఇకముందు జరుగకుండా పూనుకోవాలని కోరుతున్నాను.

ఒకగౌరవ సభ్యుడు :- అధ్యక్షా, ఒకచిన్న clarification. కార్మికులలో పనిచేసే కార్యకర్తలకు మాట్లాడుటకు ఎక్కువ సమయం కావాలని కోరుతున్నాను. ఇది Labour కు సంబంధించిన విషయము కనుక మాకు ఎక్కువకాలము ఇవ్వ వలయును.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఆర్డర్! ఆర్డర్! గౌ॥ సభ్యులు దయచేసి కూర్చోండి.

*శ్రీ పి. నరసింగరావు :- అధ్యక్షా, కార్మికశాఖామంత్రిగారు డిమాండు ప్రవేశపెడుతూ గత సంవత్సరము ఏ విషయములు అయితే చెప్పినారో అవే యీ సంవత్సరము సమావేశములోనూ చెప్పిరి. Wage board గురించి యితర department లలో జరిగే అన్యాయములగురించి ప్రతిసంవత్సరమూ చూస్తాము, చేస్తామని చెప్పుతూ అమలులో పెట్టుటలేదు. Wage board ను నియమించ డము. అది report సమర్పించడము అయి ఒక సంవత్సరము కావస్తున్నది. గత సంవత్సరమునుంచి report తొందరగా సభ్యులకు అందజేస్తామని, యీ report పరిశీలిస్తామని ప్రభుత్వం చెప్పడము జరిగింది కాని తిరిగి రెండవ బడ్జెటు వచ్చినాకాని ఇప్పటి వరకూ రాలేదు, Cabinet sub-committee వి. ఏర్పరచుకుని

వారు చెపుతున్నారు. "ఆలోచిస్తున్నాము" అనడమువల్ల ప్రభుత్వము కార్మికులకు వ్యతిరేకమని స్పష్టమవుతున్నది. హైదరాబాదులో ఈ మధ్య university మజ దూరు కూలీలు దాదాపు 40 రోజులు సమ్మె చేసినపుడు ప్రభుత్వం అవలంభించిన విధానము ఈ కార్మికులకు వ్యతిరేకముగా ఉన్నట్లు మనకు స్పష్టముగా కనపడు తుంది. ఆ issue ను కనీసము industrial tribunal కు అయినా refer చేయ కుండా విశ్వవిద్యాలయం autonomons body అని అందులో interfere కావడానికి వీలులేదని కార్మికులకు నష్టము చేయడము జరిగింది. కార్మికులు సమ్మెచేసిన సంద ర్భములో దాదాపు 92 వేల రూపాయలు ఖర్చు పెట్టింది. కార్మికుల కోర్కెలను విచా రిస్తే ఒకలక్ష 20 వేలు ఖర్చు అయ్యేది. ఈ విధముగా సమ్మెలను అణచడానికి, వారి కోర్కెలను suppress చేయడానికి ఎన్నోలక్షల రూపాయలు ఖర్చు పెడుతారు వాటికి డబ్బు ప్రభుత్వమువద్ద వుంటుంది కాని కార్మికుల న్యాయమైన కోర్కెలను మన్నించడానికి ప్రభుత్వం వారి దగ్గర డబ్బు లేనట్లు కనబడుతుంది.

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో జరుగుతున్న అన్యాయాన్ని గురించి ఇంతకు ముందు సభ్యులెవరో చెప్పారు. కన్‌సీలియేషన్ ఎగ్రిమెంట్సు జరిగి రెండుమూడు సంవత్సరములైనప్పటికీ వాటిని అమలు పర్చటం జరగలేదు. ఎవరో 10,12 మంది కార్మికులను ప్రోత్సహించి రైవల్ యూనియన్సును ఏర్పాటు చేయించి కార్మికులలో గల ఐక్యతను విచ్ఛిన్నము చేయడానికి ప్రభుత్వము వైపునుండి కూడా ప్రయత్నము జరుగుతున్నది. లోకల్‌బాడీస్ వేజ్ బోర్డువారు ఏకగ్రీవంగా చేసిన సిఫార్సులను భారత ప్రభుత్వంలోని అన్ని రాష్ట్రాలు—పాత ఆంధ్రాతోకూడ కలిపి—అంగీకరించి నప్పటికీ కూడ తెలంగాణాలో మాత్రము గత మూడు సంవత్సరములుగా అమలు పరచలేదు. దీనికి కారణమేమని మంత్రిగారిని అడుగుతున్నాను ఏటికొప్పాకలోని పంచదార మిల్లు కార్మికుల సమ్మెగురించి ఇదే సమావేశములో చర్చ జరిగింది. ఆ చర్చకు సమాధానమిస్తూ మంత్రిగారిచ్చిన జవాబు విచిత్రముగా యున్నది. ఈ తగాదా కార్మికులకు, యజమానులకు మధ్య కాదనిపిస్తున్నది, ఈ తగాదాను ఇండ స్ట్రియల్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేసే విషయంలో ఫ్యాక్టరీ యజమానులకు అభ్యంతరం లేనట్లున్నది. దీనివిషయమై ప్రభుత్వం వెంటనే ఎడ్యుడికేషన్‌కు పంపవలెనని కోరగా మంత్రిగారు ఈ కేసుయొక్క మెరిట్సు, డీమెరిట్సు ఆలోచించిన తరువాత ప్రభుత్వము చర్యతీసుకుంటుందని సమాధానమిచ్చారు. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు ఈ తగాదాను పరిశీలించమని చెప్పడానికి బదులు ప్రభుత్వము జాప్యము చేయడానికి కారణమేమో తెలియడంలేదు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వము నిర్వ హిస్తున్న కార్మికశాఖ ఏమిచేస్తున్నదో బోధపడడంలేదు. కార్మికుల హక్కులను రక్షించడానికి, కార్మిక సంక్షేమాన్ని సాధించడానికి కృషిచేయవలసిన ఈ శాఖ ఏ విధమైన చర్య తీసుకోవడము లేదు. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు

లను అమలు పరచేవిషయంలో చాలా జాగుచేయడం జరుగుతున్నది. కొన్ని సంద ర్భములలో ఉద్దేశపూర్వకంగానే జాగుచేస్తున్నారు. సాధారణంగా అవార్డు యిచ్చిన తరువాత దానిని అమలు పరచక, ఏండ్ల తరబడి ఆలస్యము చేస్తున్నప్పటికీ ప్రభు త్వము ఎట్టిచర్య తీసుకొనలేదు. కార్మికుల క్షేమం ప్రభుత్వ ఆశయమైతే ఈ విధంగా జాప్యం చేయడం తప్పు. మినిమమ్ వేజెస్ ఇచ్చే విషయంలోకూడ ప్రభుత్వము సక్రమమైన చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఉపేక్షభావం వహించడం న్యాయం కాదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- యీనాడు 11-5 గంటలవరకు పేర్లు ఇచ్చిన వారికే ఉపన్యసించుటకు అవకాశముంటుంది. వీరిలో ఎవరైన మాట్లాడదలచుకుంటే ఆ సమయం ఇతరులకు యిచ్చుటకు ప్రయత్నము చేస్తాము. ఒక్కొక్కరు 5 నిము షములు మాత్రమే ఉపన్యసించమని కోరుతున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్): అధ్యక్షా, సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించేటప్పుడు నిర్మాణాత్మకమైన సలహాలను ఇవ్వడము అవస రము. కాని ప్రభుత్వాన్ని విమర్శించడమనేదే పనిగా పెట్టుకొని ప్రసంగించడం నాకు చాలా విచారమును కలిగిస్తున్నది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కార్మిక సంక్షేమం నిమిత్తము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో శాసనములను పాస్ చేశాయి. కార్మికుల గురించి ఎంతో శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా ఆంధ్ర ప్రభుత్వం కార్మికులకు రక్షణ కల్పించే నిమిత్తము కొన్ని చక్కని పనులు చేయకలిగింది. Provident Fund facilities, Employees State Insurance, Maternity benifits, Compensation for accidents, sickness benifits వారానికి 48 గంటల పని, fixation of minimum wages, settlement of disputes by conciliation and adjudication compensation for reternchments మొదలైనటువంటి రక్షణలను కలుగ చేసినది. ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వము కార్మికుల పట్ల ఎంతో సానుభూతితో ప్రవర్తించుచున్నది. సమ్మెల వల్ల 1955వ సంవత్సరములో 3,92,643 రోజులు నష్టమైతే 1956 లో 69,603 రోజులు మాత్రమే నష్టమైనాయి. అంటే వెనుకటికన్న ఇప్పుడు తక్కువ నష్టము కలిగినదన్నమాట. ఈ పాటి నష్టమైన సంభవించెడిది కాదు. లేబరు ఆఫీసరులు తెలివిగా ప్రవర్తించి సమ్మె జరిగే వరకూ ఉపేక్షాభావం వహించకుండా ఉండి ఉంటే ఈ పాటి నష్టమైనా ఉండి ఉండేది కాదు. సమ్మెచేసే హక్కు కార్మికుల కున్నది. ఏటికొప్పాక విషయంలో దానిని ఎడ్యుడికేషన్‌కు రిఫర్ చేసినందువల్ల నష్టమేమని మంత్రిగారిని అడుగుతున్నాను. లేబర్ ఆఫీసరుకు జుడిషియల్ హక్కు ఉండవలసిన అవసరం లేదు. ఇరు పక్షాల వారి మధ్య సామరస్యము కుదర్చటమేకాని, డిస్క్రిమినేషనులు చూడవలసిన అవసరం వారికి లేదు. కాబట్టి

ఆ తగాయిదాను ఎడ్యుడికేషనుకు రిఫర్ చేయమని తెలియచేస్తున్నాను. లేబర్ వెల్ ఫేర్ ఆఫీసర్సుగా డిప్లొమా ప్యాసైనవారిని నియమిస్తే బాగుంటుంది. Man Power Planning చాలా ముఖ్యమైనదనీ తెలియచేస్తున్నాను. స్కిల్డ్ లేబర్, క్వాలిఫైడ్ పర్సనల్ తగినంతగా ఉండడము అవసరము. భారత దేశం మొత్తంమీద 139 మిలియనుల లేబరు ఉన్నది. దానిలో 103 మిలియన్లు ఎగ్రికల్చర్ సెక్టార్ లోను, 13 మిలియన్లు ఇండస్ట్రియల్ సెక్టారులోను, 22.3 మిలియన్లు సర్వీసెస్ లోను ఉన్నారు. అంటే దాదాపు 40 శాతము లేబరర్సుగా ఉన్నారని తెలుస్తున్నది, ఇంజినీర్లు, ఓవర్ సీర్సు, మెకానిక్ లు, టీచర్సు, మిడ్ వైవ్సు నర్సెస్ మొదలగు వారి కొరత ఉన్నది. ఎంప్లాయిమెంట్ ఎక్చేంజెస్ లో ఇటువంటి కాళీలకు నోటిఫికేషన్లు జారీచేసినప్పటికి కూడ తగినంతమంది లభించనందువల్ల వారిని క్యాన్సిల్ చేయవలసివచ్చింది. 1956 వ సంవత్సరం ఆంధ్రప్రాంతమునకు సంబంధించినంతవరకూ వివరములు ఈ విధముగా ఉన్నాయి. ఓవర్ సీర్సు 50 శాతము, డ్రాఫ్ట్సుమన్ 23 5 శాతము, మిడ్ వైవ్సు అండ్ నర్సెస్ 14 శాతము, కాంపౌండర్సు 10 శాతము, హైస్కూల్ టీచర్సు 33 శాతము, స్టెనోగ్రాఫర్సు 11.5 శాతము, టైపిస్టుసు 6 శాతము. ఈ విధముగా పై ఉద్యోగాలకు అభ్యర్థులు దొరకని కారణముచేత జారీచేసిన నోటిఫికేషన్లు రద్దుచేయవలసివచ్చింది. క్రాఫ్ట్సుమన్ కు తర్ఫీదు ఇవ్వడము చాలా కష్టము. ఈ ఎంప్లాయ్ మెంటు ఎక్చేంజెస్ కూడా బాగా పనిచేయడములేదు. అందువల్ల ఈ విషయాన్ని పరిశీలించి అవి సక్రమముగా పని చేసేటట్లు చూడమని కోరుతున్నాను. కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సువల్లకూడా సరిగా తయారుచేయబడటంలేదు. వ్యవసాయ కూలీల విషయం చాలావిచారకరముగాఉంది. కార్మికుల సంక్షేమశాఖ అభివృద్ధి పరచవలెనని కోరుతున్నాను. ఖమ్మంలో ఒక వెల్ ఫేర్ సెంటరును ఏర్పాటుచేస్తున్నట్లు యీ బడ్జట్ లో తెలియచేశారు. దానికి వారిని అభినందిస్తున్నాను.

శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) :- అధ్యక్షా, ఈనాడు కార్మికశాఖ పద్దుమీద చర్చజరుగుతున్నది. ఈ చర్చ సందర్భములో కొంతమంది గౌరవ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చినతర్వాత కొన్ని చట్టములను చేసినదని చెప్పారు. కార్మిక ఉద్యమంలో అనుభవంలేని, సంబంధంలేని వారే ఇట్టి అభిప్రాయములను వెలిబుచ్చగలరని నా సందేహము. కార్మికులు వాళ్ళ త్యాగంతో అనేక హక్కులను సాధించుకున్నారు. వాటినిగురించి ఇపుడు మనము క్రొత్తగా మాట్లాడ నక్కర్లేదు. ట్రేడ్ యూనియన్ మూవ్ మెంటుకు పెద్దచరిత్రఉన్నది. చాలా త్యాగములతో కూడుకొనిన సుదీర్ఘమైన చరిత్ర అది. ప్రస్తుతము ఆ విషయములను మీ దృష్టికి తీసుకురాదలచుకోలేదు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్టణము కార్మిక సమస్యల పట్ల చాలా విషయంలో చాలా ప్రాధాన్యత వహిస్తున్నది. విశాఖపట్టణము ఆ వరిసర

ప్రాంతాలలో కొన్ని భారీ పరిశ్రమలున్నాయి. ఇటీవలనే అక్కడ వేగన్ నిర్మాణ శాల అనేదానిని ఏర్పాటు చేయడము, తీసివేయడముకూడ జరిగింది. దానివల్ల ఎంతోమంది కార్మికులు నిరుద్యోగులైనారు. దానిని గురించి మంత్రిగారికి వ్రాయడం, ఎసెంబ్లీకి ప్రశ్న పంపడముకూట జరిగినది. అది యింతవరకు రాలేదు. వారు చాలా దుస్థితిలో ఉన్నారు. ఆ కార్మికులను మోసము చేసి ఉద్యోగాలు యిప్పిస్తామని మూడు రోజుల వేజెస్ తీసుకుని,అక్కడ వర్కులు ప్రెజంట్ చేయించుకొని కొంతమందికుహనా నాయకులు అర్ధరాత్రి నాయకత్వం కడతామనుకుంటే అది చాలా తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది. అనేక త్యాగాలతో కష్టపడి కట్టిన మూడు రంగుల జండా క్రింద I. N. T. U. C. ఆర్గనైజ్ చేయబడినది. వమ్మైపోయింది. వారు బడా నాయకులు అవుతున్నారు. ఆ వర్కులు ప్రెజెంట్ చేయటానికికూడా కొంతమంది బాధ్యత కలిగిన వారు వెళ్ళడం జరుగుతోంది, ఇట్లాంటి బిస్కట్ నాయకత్వముతో కార్మిక సమస్య క్లిష్టమైపోయింది. సర్దార్ పటేల్ నాయకత్వం క్రింద I. N. T. U. C. ఏర్పడి పనిచేస్తున్న కాలమునుంచిఉండి మేజర్ యూనియన్సులో పని చేస్తున్నవారు, ఈ నాడు వేరే విధంగా వెళ్ళడానికి అవకాశాలు యిస్తున్నామని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇటువంటి పరిస్థితులు ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి. Wagon Assembling Shop లో చాలా skilled labour ఉన్నది. ఎక్కడెక్కడో ఉద్యోగాలలో ఉన్న రాష్ట్రేతరాంధ్రులు అవి వదిలిపెట్టుకొని యిక్కడకు వస్తే నేడు ఉద్యోగాలు లేకుండా భంగపడి వీధులవెంట తిరుగుతున్నారు. తొందరగా వారి సమస్య పరిష్కారం చేయుటకు ప్రభుత్వం పూనుకోవాలి. లేకపోతే అశాంతి ఏర్పడుతుంది.

ఏటికొప్పాక విషయంలో మంత్రిగారితో స్వయముగా చెప్పియున్నాను — తొందరగా పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాను. గౌరవ ప్రదమైన పరిష్కారం జరగాలి. కార్మికులకు ప్రణాళికయందు పూర్తిగా విశ్వాసం కలిగించాలని కోరుతున్నాను.

సామ్యవాద సమాజం ఏర్పాటు చేస్తామని అంటున్నారు. కార్మిక శాఖ డిమాండు విషయం మాట్లాడేటప్పుడు ఆ విషయం మన దృష్టికి రాక తప్పదు. ఇక్కడ పెద్ద పెద్ద సిద్ధాంతాలు చెబుతాము. కాని పరిశ్రమలు జాతీయం చేయుటకు ఒప్పుకోము. భూములు జాతీయం చేసి సమిష్టి వ్యవసాయం, సహకార వ్యవసాయం పెట్టమంటాము. కాని sugar యిత్యాది industries ప్రభుత్వం తీసుకొని నిర్వహించి కార్మికులకు సరైన ప్రాతినిధ్యం యిచ్చి వారిని భాగస్వాములుగా గుర్తిస్తేనేగాని మనము చెబుతున్న సామ్యవాదం, సామ్యవాదం కాదని, అది వట్టి బూటకము అవుతుందని దృష్టిలో పెట్టుకొని, అందుకు తగిన radical changes తీసుకురావాలి.

ముఖ్యంగా ఫ్యాక్టరీ ఆక్టు క్రిందకు రాని షాప్ ఎంప్లాయీస్, మార్కెట్ కూలీల విషయంలో తగిన ఆదరణ లేకుండా ఉన్నది. నా వద్ద ఒక కేసు ఉన్నది. రెండు సంవత్సరాలైనది. ఆడారి జగన్నాధం అనే వ్యక్తిని అనకాపల్లి ఎక్స్‌పెల్లర్‌లో పనిలోనుంచి తీసేశారు. కాంపెన్సేషన్ గురించి ప్రభుత్వం నిర్ణయించినది యిప్పించటానికి దిక్కులేకుండా ఉన్నది. ఇప్పటికీ అది లేబరు కమీషనర్ కార్యాలయంలో ఉన్నది ఆఫీసర్సు రెస్పాన్సిబిలిటీ ఆ విధంగా ఉన్నది. అట్లాంటి delay జరుగుతోంది. వచ్చేది 200 లు అయితే తిరగడానికి 400 లు ఖర్చు అవుతోంది. అట్లాంటి delay లేకుండా దీనిని సరైన విధంగా సంస్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

*శ్రీ బసవ మానయ్య:— అధ్యక్షా, సమయసూన్యతవల్ల పెద్ద ఉపన్యాసం చేయకుండా ప్రభుత్వమునకు కొన్ని సూచనలు యివ్వదలచుకొన్నాను. ఇవాళ ఏదో సాధించినామని మనము గొప్పగా చెప్పుకుంటున్నాము గాని, సమగ్రంగా చూడదలచు కుంటే ఆంధ్రప్రదేశ్ యొక్క చరిత్ర ఏ దృష్టినుంచి కూడా యింతవరకు తయారు కాలేదు. ఆంధ్రుల చరిత్ర అవసరం. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు దీనికి డబ్బు అడిగారు. ఆంధ్ర, తెలంగాణాకు సంబంధించి, వారు ఒక సంఘాన్ని స్థాపించి ఆంధ్రుల చరిత్రను వ్రాయించుట చాలా అవసరం. మన తాళపత్ర గ్రంథాలు తంజావూరు మొదలైన చోట్లనుంచి, మెదకులోనుంచి తెప్పించి పరిశీలించాలి. కార్మికుల ఆరోగ్య, విద్య, నివాస వసతుల విషయం ఎంతేని శ్రద్ధ చూపించాలి. ప్రభుత్వం చట్టాలు, అవార్డులు ఆలస్యం చేయకుండా అమలులో పెట్టాలి. ఉస్మానియా విశ్వవిద్యాలయ కార్మికులు, ఏటికొప్పాక ఫ్యాక్టరీ కార్మికులు సమ్మెలు చేశారు. ప్రభుత్వం యొక్క అసమర్థతను శ్రీ గౌతు లచ్చన్న గారు గర్హించి, గద్దించి చెప్పినది అందరికీ విదితమే. లాడీ వర్కర్సు ఆక్టు చాలా అవసరం. వారినుంచి రాత్రింబవళ్లు పని తీసుకుంటున్నారు. దానిని గురించి ప్రభుత్వము ఆలోచించుట లేదు. సమ్మెలను గురించి ప్రభుత్వము ఆలోచించుట లేదు. సుప్రీమ్ కోర్టు యిచ్చిన న్యాయ తీర్పును కూడ ధిక్కరించుటకు సాహసిస్తున్నది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో, వారి ప్రవీణతానుగుణ్యంగా క్రమ పద్ధతిగా ఉద్యోగాలు ఇవ్వాలి. 10 ప్రతిశతి ఉద్యోగాలు ఇస్తుంటే, 90 మంది నిరుద్యోగులున్నారు. ఇది ప్రభుత్వం ఒప్పుకుంటున్నది. అగ్రికల్చరల్ యాక్టు అమలు వర్తింప చేయవలె. మేము దానికొరకు వ్రాసుకొన్నప్పుడు, ఈ సంవత్సరం తెస్తామన్నారు. ఇప్పుడు వచ్చే సంవత్సరం అంటున్నారు. ప్రభుత్వం యీ విధంగా త్రోసిపుచ్చటం మంచిదికాదు, భూసంస్కరణలు లేవి రెవిన్యూ పద్ధులు విర్జీవమని ప్రజలు అంటున్నారు. గోహత్యను ఆపకుండా ప్రభుత్వం తీసుకువచ్చే ఏ పశువైద్య పద్ధులూ అర్థము లేనటువంటివని ప్రజలు అంటున్నారు.

సరైన లెక్కలు ఉంటేనే ప్లానింగు విజయవంతంగా జరుగుతుంది. ఏ లెక్కలూ సరిగా లేవు. 5 లక్షల నుంచి 50 లక్షలు అంటున్నారు కళా వెంకటరావు గారు. హాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్‌టిక్సును లోగడ హైదరాబాదు ప్రభుత్వం వారు ప్రకటిస్తూండిరి. కాని యిప్పుడు అటువంటిది లేదు. దానిలో పాప్యులేషన్, ఏరియా విషయాలు ఏవిధంగా ప్రగతియుక్తంగా ముందుకు ఎప్తున్నదీ, సాంస్కృతిక, విద్యా దృష్టినుంచి వివరాలు ఉండేవి. అటువంటి పుస్తకము తొందరగా ప్రచురించాలి. పంచవర్ష ప్రణాళిక ప్రగతి, ప్రతి రంగంలో లెక్కలు కావాలి. అటువంటి పుస్తకము లేనిదే ప్రణాళికను గురించి ఏ తాలూకాలో, ఏ జిల్లాలో ఏట్లా జరుగుచున్నదీ తెలుసుకొన జాలము. ఇరిగేషన్, కమ్యూనిటీ ప్రాజెక్ట్సు, యన్. ఇ. యస్ బ్లాక్సు గురించిన స్టాటిస్‌టిక్సు కావాలి. గ్రామీణ ఆర్థిక పరిస్థితుల గురించి సెలవులలో విద్యార్థులు, అధ్యాపకుల చేత తయారు చేయించాలి. ఫైర్‌స్టేషన్సు తాలూకాకు ఒకటి ఉండాలి. ఇక్కడ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. ఆంధ్ర లోపల ఫైర్ స్టేషను లేని జిల్లా కనపడదు. తెలంగాణాలో హైదరాబాదు, వరంగల్‌లో తప్ప యింకెక్కడా ఫైర్‌స్టేషన్సు లేవు. అక్కడ 20 ఉన్నవి. రెండుకోట్ల రూపాయలు తెలంగాణాకు సర్‌ప్లస్ ఉండగా ఎందుకు ఖర్చు పెట్టరో తెలియుటలేదు. పిల్లల గురించి నర్సరీస్ పెట్టాలి. ఆటపాటల ద్వారా పిల్లలు అభివృద్ధి కావాలి. మహిళలకు వృత్తి విద్యలు నేర్పాలి. వృత్తి విద్య లేనటువంటి మహిళాసంక్షేమము నిరర్థకము, నిస్సార్థకంఅని తెలుసుకోవాలి.

ప్రభుత్వము మరియు వేతనం పొందే ఉద్యోగులు చిత్తశుద్ధిగా పని చేసినట్లయితే ప్లానింగులో ప్రజలు సహకరించటానికి సిద్ధంగా ఉన్నారు. విశ్వవిద్యాలయం, పురపాలక కార్పొరేషను, విద్యుచ్ఛక్తి శాఖా కార్మికులకు తాత్కాలిక పెంపు జీవన వ్యయభత్యమును అనువర్తింపజేయాలి. నాగార్జున సాగర్ మొదలయిన కార్మికుల కోర్కెలు ప్రభుత్వం ఆమోదించవలె.

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్టు రాష్ట్రమంతటా నెలకొల్పాలి ఎంప్లాయిమెంట్ ఇన్సూరెన్సు రాష్ట్రం మొత్తం ఫ్యాక్టరీలకు అనువర్తింపచేయాలి.

కిచ్చపల్లి దేవాలయం ఆందోల్ తాలూకాలో ఉన్నది. అది తిరుపతిలోని దేవాలయమునకు సమానం. దానికి గుడి, గోపురం, లక్షరూపాయల ఆస్తి ఉన్నది. అక్కడ ఉన్న పూజారులలో 6 గురు చనిపోతే మిగిలిన ఇద్దరూ ఆ భూములనన్నీ అమ్ముకొంటున్నారు. దేవునికి వున్న 400 ఎకరాలు మందికి పట్టాలు చేస్తామని అమ్ముకొని డబ్బు కాజేస్తున్నారు. దేవునియొక్క వెండి, బంగారు వస్తువులు వారు అమ్ముకున్నారు. ఈ విషయం ప్రభుత్వమునకు చెప్పాము. దానికి, మత ఆదాయ శాఖ ఏమిచేస్తున్నదో తెలియటం లేదు.

ఈ పరిస్థితులలో మన జవహర్‌లాల్ నెహ్రూగారు సోషలిస్టు పాటర్న్ సమాజం మీద చెప్పినది, నిన్న యిక్కడ కరపత్రాలు యిచ్చారు. ప్రజలలో అధిక సంఖ్యాకులకు సంతోషం కలిగించాలని చెప్పారు. ఆ అధిక సంఖ్యాకులు ఎవరు? వ్యాపారం చేసేవారికంటే గుమస్తాల సంఖ్య ఎక్కువ. భూస్వాములకంటే వ్యవసాయ కూలీల సంఖ్య ఎక్కువ. ఫ్యాక్టరీ యజమానుల కంటే కార్మికుల సంఖ్య ఎక్కువ. రైతు, కూలీ, ప్రజల సౌకర్యాల గురించి ప్రభుత్వం ఎక్కువ ప్రయత్నం చేయాలి అందుకు ఈ పద్దుక్రింద చాలా తక్కువగా ఉన్నది. ప్రభుత్వం ఈ సూచనలు గ్రహించి చర్యలు గైకొనవలెనని కోరుతున్నాను.

శ్రీ పి రాజగోపాల నాయుడు (తవనంపల్లి) :— అధ్యక్షా — ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు మన రాష్ట్రములో నిర్మాణము చేసినారు వీటికి లేబరు మార్కెట్ మీద కంట్రోలు తీసుకురావాలని ప్రభుత్వ ఆశయం. కాని యిది ఎంత వరకు నెరవేరుతున్నదో పరిశీలించాలి. టెంపరరీ ఉద్యోగాలు యివ్వటం లోనూ, ప్యూన్సు మొదలైన పర్మనెంటు ఉద్యోగాలు యివ్వటంలోనూ, ఇవి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల ద్వారా యివ్వవలసి ఉంటుంది. వారి సలహా ప్రకారం చేయవలసి యుంటుందని ఒక సాంప్రదాయం ఉన్నది. అయినప్పటికీ దీనిని ఏ డిపార్టుమెంటూ ఖాతరు చేయుట లేదు. అందువల్ల పక్షపాతము ద్వారా ఈ ఉద్యోగాలు యివ్వటానికి వీలు కలుగుతున్నది. సెంట్రల్ గవర్నమెంటువారు, ఇలాంటి తాత్కాలిక ఉద్యోగాలు యివ్వటానికి ఒక పద్ధతిననుసరిస్తున్నారు. నెల మొదటలో ఎన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉన్నదీ ప్రతి డిపార్టుమెంటూ నెలసరి రిటరన్ పంపుతుంది. వాటిని ఎలా భర్తీ చేయాలనే విషయం, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ద్వారా భర్తీ చేయబడేవి ఎన్ని, యితరత్రా భర్తీ చేయబడువెన్ని, వాటికి కారణాలు ఈ వివరాలన్నీ రిటరన్సులో ఉంటాయి. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ద్వారా పంపినవారిని వేసుకొనవలసిన అవసరం ఉంటుంది. కాని ఇక్కడ రాష్ట్రప్రభుత్వములో అలాంటి సాంప్రదాయం లేనందువల్ల ఉద్యోగాలు ఇవ్వటంలో పక్షపాతం ఏర్పడి, ప్రజలలో అసంతృప్తికి కారణం అవుతున్నది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మన రాష్ట్రంలో కూడా అనుసరించేట్లు మంత్రిగారు చర్యలు తీసుకొనవలెనని కోరుతున్నాను.

మన రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తమీదనే లారీస్ సంఖ్య పెరిగింది. లారీస్ మూలంగా రవాణాకూడ చాల హెచ్చుగా పెరిగింది. వాటిసంఖ్య పెరిగినందువల్ల, వాటిలో పనిచేస్తున్న డ్రైవర్స్, క్లీనర్స్ సంఖ్యకూడ చాల హెచ్చుగా పెరిగింది. వారికి రక్షణ కల్పించటానికి ఇంతవరకు ఏ శాసనాలులేవు. అందువల్ల బస్సుట్రాన్స్‌పోర్టుకు ఉన్న శాసనాన్ని లారీస్ వర్కర్సుకు కూడ వర్తింపజేసినట్లయితే వారికి

రక్షణ కల్పించినట్లు అవుతుంది. కాబట్టి ఆ శాసనాన్ని లారీస్ వర్కర్సుకు అను వర్తింప చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఏర్పడుతున్నాయి. ఈ డిస్ప్యూట్స్ ఏర్పడి నపుడు మొదట లేబర్ ఆఫీసరుగారు రాజీ చేయటానికి ప్రయత్నం చేస్తారు. కాని లేబర్ ఆఫీసరు గారికి ఇచ్చిన అధికారము చాలా పరిమితముగ ఉన్నది. అందు వల్ల వారు రెండు పార్టీలను దగ్గరచేర్చి రాజీచేయటానికి వీల్లేకుండా పోతోంది. ఫ్యాక్టరీ ఓనర్స్‌గాని, బస్సు ఓనర్స్‌గాని, ఇతర ప్రొప్రయిటర్స్‌గాని, లేబర్ ఆఫీసర్సు పిలిచినపుడు రావటమేలేదు. అందువల్ల రెండు పార్టీలను ఒకచోట చేర్చి, వాళ్ళ సమస్యలను చర్చించి, అందులోఉన్న గుణదోషాలను నిర్ణయించి, ఇద్దరిని రాజీచేయ టానికి వీలులేకుండా పోతున్నది. ఈ రెండు పార్టీలను సమన్వయం చేయటానికి, రాజీ కుదర్చటానికి లేబర్ ఆఫీసర్సుకు తప్పని సరిగా ఎక్కువ అధికారాలు ఇవ్వ వలసి ఉంటుందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా వారికి ఎక్కువ అధికారాలు ఇవ్వా లని మంత్రిగారిని కోరుతున్నాను. కన్సీలియేషన్ జరిగిన తర్వాత, రెండు పార్టీల వారు ఎగ్రిమెంటు చేసుకొంటున్నారు. ఈ ఎగ్రిమెంట్సు అమలుజరగటం చాలా కష్టంగా ఉంటున్నది. అట్లాగే అవార్డులుకూడ అమలు జరగటం చాలా కష్టంగా ఉంది. ఇదే విషయాన్ని చాలామంది సభ్యులు చెప్పారు. ఈ విషయం మంత్రిగారికి కూడ తెలుసు. కాబట్టి, వీటిని సక్రమంగా అమలు జరపటానికి ప్రత్యేకంగా ఒక ఆఫీసర్‌ను వేస్తే, రాజీచేసేవారు వేరుగా, ఎగ్రిమెంట్లు, అవార్డులు అమలు జరిపేవారు వేరుగా ఉన్నట్లు అవుతుంది. అప్పుడు సులభంగా ఈ ఎగ్రిమెంట్లు, అవార్డులు అమలు జరిపేందుకు వీలుగా ఉంటుంది. కాబట్టి మంత్రిగారు ఆ విధంగా చేయా లని కోరుతున్నాను. అంతేగాకుండా ఈనాడు చాలా యూనియన్స్ ఉన్నాయి. అవన్నీ పనిచేస్తున్నాయి. కాని, ఈ లేబర్ యూనియన్స్‌కు సంబంధించిన రూల్సు ఎలా మారుతున్నాయో, అవార్డులు ఏవిధంగా వస్తున్నాయో, యాక్టులు ఏవిధంగా ఎమెండ్ చేయబడుతున్నాయో, కార్మికులకు తెలియటంలేదు. వీటియొక్క ఇన్ఫ ర్మేషన్ కార్మికులకు తెలియజేసే విధంగా ఒక సెక్షన్ కమీషనర్ కార్యాలయంలోనే ఓపెన్‌చేసి, వారికి ఇన్‌ఫర్మేషన్ అందించటానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను. ఇంకా, వారికి ఇన్‌ఫర్మేషన్ అందించటానికి కొన్ని బులిటెన్స్ పంపిస్తే మంచిది...

శ్రీ కె. యల్. నరసింహారావు:— అధ్యక్షా సోషలిస్టు సమాజ నిర్మాణ సందర్భంలో ఈనాడు మనముందు ఈ చిల్లరమల్లర డిమాండ్ ఉన్నది. మనం శ్రేయో రాజ్యాన్ని, సోషలిస్టు నవసమాజాన్ని నిర్మించాలని అనుకొంటున్నాము. దానికి పునాది కార్మికులై ఉంటారని అంతా అనుకొంటున్నాము. కాని మనం నిర్మిం చాలనుకొన్నటువంటి నవసమాజానికి పునాది అయిన కార్మికులయొక్క డిమాండ్

చిల్లరమల్లర పద్ధుక్రింద పడిపోయింది. అయితే, ఈ చిల్లరమల్లర వ్యవహారాలతోనే మన నవసమాజం నిర్మింపబడుతుందా అన్నది ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఇక ముందైనా, ఈ కార్మికుల వ్యవహారాన్ని చిల్లరమల్లర వ్యవహారాలతో జోడించి తీసుకురాకుండా, దీనిని పటిష్టంగా, స్పష్టంగా ఒక డిమాండ్‌గా తీసుకురావటానికి మంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. అయితే ఈ లేబర్ డిమాండ్ విషయంలో మాట్లాడవలసివచ్చినపుడు, ముఖ్యంగా, "ఒక పరిశ్రమలో ఒకేయూనియన్" అన్న సమస్య గురించి మనం చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిఉన్నది ఎందుకంటే పారిశ్రామికులలో, లేదా అందులో పనిచేసే కార్మికులలో సత్సంబంధాలు ఏర్పడాలంటే వారి సమస్యలు సరైన పద్ధతిలో పరిష్కరింపబడాలి. ఎన్ని రాజకీయ అభిప్రాయ భేధాలున్నప్పటికి, ఎన్ని ఇతర అభిప్రాయ భేధాలున్నప్పటికీ, ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ ఉన్నట్లయితే వాళ్ళ సమస్యలు సత్వరంగాను, సరైన పద్ధతులలోను పరిష్కరింపబడే అవకాశం ఉన్నది. తప్పనిసరిగా, ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ ఉండేటట్లుగా మన ప్రభుత్వం ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది; అని నేను భావిస్తున్నాను. అంతే గాకుండా చాలామంది పెద్దలు—కాంగ్రెసువారు, ఇతరులు కూడ—కార్మికరంగాల్లో పనిచేసిన పెద్దలందరు, ఈ సిద్ధాంతాన్ని అంగీకరించారు. మన లేబర్ మంత్రిగారు కూడ ఈ సిద్దాంతాన్ని అంగీకరించారు. కాని దురదృష్టవశాత్తు, మన మినిస్ట్రీమాత్రం ఈ సిద్దాంతాన్ని అమలు పరచటానికి సిద్ధంగాలేదు అన్నదానిని మనం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చును, ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. ఎలక్ట్రిసిటీశాఖలో, ఒక యూనియన్ ఉంది. మజ్‌దూర్ సంఘంవారు దాదాపు ఒక దశాబ్దంపైగా దానిని ఆర్గనైజ్ చేస్తూ వస్తున్నారు. వాళ్ళకు అక్కడ గట్టి strength ఉంది. వాళ్ళు అక్కడ ఉంటూండగా, ఒక మినిష్టర్‌గారికి తానుకూడ లేబర్ నాయకుడుగా వ్యవహరించవలెననే ఆశ పుట్టింది. అసలు, ప్రజలతో, ప్రజల సమస్యలతో సంబంధం ఉన్నవారెవరూ ఆ సమస్యను ఆలోచించటానికి ప్రయత్నించేటప్పుడు వక్రి మార్గాన్ని స్వీకరించరు. ప్రజలతో ఎన్నడూ సంబంధం లేని ఒక మంత్రికి ఇటు లేబర్ వ్యవహారాలలో, అటు రైతుల వ్యవహారాలలో అడుగుపెట్టి, వాటినికూడ నడిపించినప్పుడే భవిష్యత్తు ఉంటుందని ఆశపుట్టి, వారు దాంట్లో అడుగు పెట్టటం వ్యవహారాలు చేయటం, జరుగుతున్నది. పది సంవత్సరాలుగా ఉన్న యూనియన్‌ను, ప్రత్యేకించి రిజిష్టర్ అయి ఉన్న యూనియన్‌ను దెబ్బతీయటానికి, కొంతమంది ముఠానాయకులను, కొంతమంది పెద్దలను లోబర్చుకొని, తమ డిపార్టుమెంటులోనే ఒక గది ఇచ్చి, వాళ్ళను ప్రోత్సహించటానికి, పోషించటానికి P.W.D. మంత్రిగారు ప్రయత్నం చేశారు. దానివల్ల దెబ్బలాటలు జరిగినాయి, అంతేకాదు. ఈ కార్మికులలో ముఠాలు తీసుకురావటానికి మంత్రులు రెండువైపుల 'కోపు' వేసుకొని, కుస్తీలు పట్టిన ప్రతిఫలమే, గాంధీగారి పేరుమీద కట్టిన గాంధిభవన్‌లో హాజ

నామా (సంఘటన) జరిగిందని అర్థం చేసుకోవచ్చు. అక్కడ తన్నులాట జరగటం పదిమందికి దెబ్బలు తగలటం, వాళ్ళు హాస్పటల్‌కు పోవలసిన దుర్దశ ఏర్పడటం జరిగింది. అంతేగాదు. దీనిలో మన చీఫ్‌మినిస్టర్‌గారి ముఖ్యపాత్రకూడ ఉంటూ ఉంది. ఆర్.టి.డి. యూనియన్ ఉంది. దానిలో, అక్కడ recognised and registered union ఉంది. ఆ యూనియన్ ప్రతినిధులను తమ సమస్యలు చెప్పుకోవటానికి చీఫ్‌మినిస్టర్‌ను కలవటానికి వస్తామంటే, వారికి ఆ అవకాశం ఇవ్వటానికి సిద్ధంగాలేక, సెక్రెటరీని కలవమని ఆర్డరిచ్చినచీఫ్‌మినిస్టర్‌గారు, ఇవాళ ఏదైతే 20,30 మందితో ఒక పోటీసంఘం ఏర్పడి "నేను తగుదునమ్మా" అని ముందుకు వస్తున్నదో ఆ పోటీ సంఘాన్ని ప్రోత్సహించటానికి ప్రత్యేకంగా పిలిపించుకొని, తాము మాట్లాడి, ఆ సమస్యలను పరిష్కరించినట్లుగా పత్రికలలోను, రేడియోలోను ప్రకటించటానికి ప్రయత్నం చేశారు. ఇక్కడ ఉన్నటువంటి యూనియన్స్‌ను, ప్రజా ఉద్యమాలను పోషించి, అవి సక్రమమైన పద్ధతిలో నడవటానికి, ముందుకు పోవటానికి ప్రోత్సహించటానికి బదులు, వాటిలో చీలికలు తెచ్చి, తమ ముఠాలను వాటిలో సృష్టించుకోవటం కొరకు "తాము అధికారంలో ఉన్న పార్టీవారు చెబితేనే వ్యవహారం నడుస్తుంది" అనే భ్రమలను అక్కడ కార్మికవర్గాలలోను, తదితర వర్గాలలోను కల్పించటం కొరకు మినిస్టర్సు పూనుకొంటున్నారు.

శ్రీ జి. వెంకటస్వామి (సిర్‌పూర్–రిజర్వుడు):– అధ్యక్షా, లేబరు డిమాండును కార్మికమంత్రిగారు ప్రవేశపెట్టియున్నారు. దానిని నేను welcome చేస్తున్నాను. నేను మొదటిసారిగా తెలుగులో మాట్లాడదలచుకొని మాట్లాడుతున్నాను. కాని స్పీకరుగారు నాకు ఎక్కువ సమయము లేదని అంటున్నారు. గనుక నేను చెప్పదలచుకున్న మాటలు ఉరుదులోనే చెప్పి విరమించదలచుకున్నాను.

مسٹر اسپیکر سر۔ لیبر ڈیمانڈس کے سلسلہ میں میں چند باتیں هاوز کے سامنے رکھنا چاھتا ھوں سب سے پہلے مجھے یہ کہنا ھے کہ سابقہ لیبر پالیسی میں اور موجودہ آندھرا پردیش گورنمنٹ کی لیبر پالیسی میں تھوڑا سا فرق ضرور ھوا ھے مگر پھر بھی جسطرح

کا سکون لیبر کو ملنا چاهئے وہ ابھی تک نہیں ملا ھے ۔ واقعتا مزدور لیبر ڈپارٹمنٹ سے یہ آشا رکھتا ھے اور انتظار کرتا رھتا ھے کہ مینجمنٹ کی جو ظالمانہ حرکتیں هیں ان کو ختم کریگا ۔ ان کا جو ظالمانہ پنجہ ھے وہ مزدوروں پر لاگو ھونے کی صورت میں لیبر ڈپارٹمنٹ ان کی مدد کریگا ۔ چنانچہ کئی جگہ ایسی وارداتیں ھوئی ھیں ۔ لیکن میں یہ نہیں کہنا چاھتا کہ سارے ھندوستان کے مینجمنٹس لیبر کو اس طرح ستاتے ھیں ۔ ھو سکتا ھے کہ بہت جگہوں پر مینجمنٹ لیبر کا ساتھہ دیتا ھو اور انہیں سہولتیں دیجاتی ھوں ۔ مگر جہاں کہیں دیکھیں عموماً ھم دیکھتے ھیں کہ لیبر کو ستایا جاتا ھے اور لیبر ڈپارٹمنٹ کی جانب سے کوئی ایسا خاص ایکشن نہیں لیا گیا ۔ آج سوشلیزم میں تو لیبر ڈپارٹمنٹ کو بہت ھی آگے رھنا چاهئے ۔

میں لیبر کے سلسلہ میں بہت ساری باتیں کہنا چاھتا تھا لیکن اب وقت کم ھے اسلئے چند باتوں کی حد تک اپنی تقریر کو محدود کرونگا ۔ ایک کاسٹ آف لیونگ انڈکس کو لیجئے ۔ آج سے سات آٹھہ سال پہلے سنہ ۱۹۵۰ع میں ریگے کمیٹی کی رکمنڈیشنس حکومت حیدرآباد کے زمانہ میں دیگئیں اور اسی بیسس پر یہاں کا ویج اسٹرکچر (Wage Structure) قائم کیا گیا ۔ یہاں پہلے تو کاسٹ آف لیونگ انڈکس بڑھ گیا پھر اسکے بعد فوراً ھی حالی اور کلدار کا مسئلہ پیدا ھوا ۔ چنانچہ اسوقت کے جتنے بھی آنریبل ممبرس ھیں وہ اس سلسلہ میں بات چیت کئے ھیں ۔ میں سمجھتا ھوں شری کے ۔ یل ۔ نرسمھوا راؤ صاحب جو پہلے بھی یم ۔ یل ۔ اے رہ چکے ھیں وہ اچھی طرح جانتے ھیں کہ ویج بورڈس کے قیام کیلئے آئی ین ٹی یو سی نے اس ضمن میں پوری طرح سے اپنا کام انجام دیا ۔ چنانچہ جنرل سکریٹری شری ھری ھر شاستری کو یہاں بلاکر اس سلسلہ میں ایک کامیاب اقدام کیا گیا ۔ لیکن

افسوس اس بات کا ہے کہ جیسے ہی ویج بورڈ قائم ہوا گرانی اور بڑھ گئی۔ حکومت کے اس اعلان سے کہ ویجس بڑھائی جائینگی مزدوروں کو یک گونہ سکون ملا مگر چار سال پہلے جو ڈکلریشن ہوا وہ آج بھی ویساھی موجود ہے۔ اسکو عمل میں نہیں لایا گیا۔ یہ ہماری لیبر پالیسی کیلئے ایک مایوس کن بات ہے۔

دوسری بات یہ ہے کہ گورنمنٹ آف آندھرا پردیش کے قیام کے بعد چھہ روپیہ سٹی الونس کے نام سے منظور کیئے گئے۔ لیکن یہ بھی بہت ھی غلط طریقہ سے کیا گیا۔ آج تک مزدور یہ سوچ رہے ہیں کہ کیا بات ہے کہ اسکا ایک سکشن میں عمل کیا گیا اور دوسری جگہوں پر دوسرے سکشن میں اس پر عمل نہیں ہوتا جبکہ یہ سب ایک ھی قسم کا کام کرنے والے لوگ ہیں۔ وہ بھی گورنمنٹ کے ملازم ہیں اور یہ بھی گورنمنٹ کے ملازم ہیں تو پھر ایک کو چھہ روپیہ کیوں ملتے ہیں اور دوسرا بارہ روپئے کیوں حاصل کرتا ہے۔ یہ ناانصافی ہے۔ برابر کا اضافہ سب کو ہونا چاہئے کیونکہ گرانی میں ان سب کیلئے برابر کا اضافہ ہوا ہے۔

اسکے بعد نگرجونا ساگر کے بارے میں مین چند باتیں بتلانا چاھتا ہوں وھاں کنسٹرکشن امپلائز ہیں۔ اکزیکیٹیو انجینیرس کی لائن میں جو مزدور کام کرتے ہیں وہ ان ورکرس کو دبانے کی کوشش کرتے ہیں۔ اگر انکی طرف سے کوئی مطالبہ ہوتا ہے یا وہ متحد ہوکر اپنے ڈیمانڈس کو للکارتے ہیں تو اکزیکیٹیو انجینیرس انہیں بیروزگار بنا کر گھر بھجوا دیتے ہیں۔ گویا وھاں جانا اپنے آپ کو چند روز میں بیروزگار بنانا ہے۔ چنانچہ وھاں پر لیبر اسٹرائک کیگئی۔ وھاں پر ڈیمانسٹریشنس (Demonstrations) کئے گئے اور انہوں نے

اپنے ڈیمانڈس پیش کئے اسکی ساری ذمہ داری لیبر ڈپارٹمنٹ پر عائد ہوتی ہے (The Bell was rung)

ان چند الفاظ کے ساتھ میں اپنی تقریر ختم کرتا ہوں ۔

శ్రీ సి.పి. తిమ్మారెడ్డి (సిర్వేల్):-అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు క్రింద ముఖ్యంగా దేవాదాయ, ధర్మాదాయములను గురించి, నేను కొన్ని ముఖ్య విషయాలు ప్రభుత్వము దృష్టికి తేదలచుకొని మాట్లాడుతున్నాను. పూర్వము ఎప్పుడో ధర్మప్రభువులు, పెద్దలు, రాజాధిరాజులు ఎందరో ఈ దేవాలయములను కట్టించి, వాటి పూజ పునస్కారముల కొరకు ఎన్నో భూములనిచ్చారు. ప్రభుత్వము వాటికి పన్నుకూడా మినహాయించింది. ఇటీవల మన కళా వెంకట్రావు గారు యీనాములన్నింటినీ రద్దుచేసి, పూర్తిగా శిస్తు విధిస్తూ వీటికి కూడ పూర్తి శిస్తు చేశారు. కాని ఈ దేవాలయ భూములన్నీ చాలామటుకు అనేక ప్రాంతాలలో బీద భూములుగా ఉన్నవి. ఆ కారణముచేత అర్చకులకు జీవనోపాధి జరగని పరిస్థితులు ఏర్పడినవి. కొన్నికొన్ని దేవాలయములలో అర్చనకూడా జరగకుండ నిలిచిపోయినది. కాబట్టి యిలాంటి బీద భూముల విషయములో పన్నులు తగ్గిస్తారని ఆశిస్తున్నాను. దేవాలయములను రెండు categories క్రింద విభజించామని మంత్రిగారు చెప్పారు. 20 వేల ఆదాయమునకు లోపల ఉన్నవి ఒక category అని, అంతకు పైగా ఆదాయము వచ్చేవి ఒక category అని అన్నారు. ఈ సందర్భములో తిరుపతి దేవస్థానమునకు సంవత్సరానికి సుమారు యాభై లక్షలకు పైగా ఆదాయము వస్తున్నది. ఆ ఆదాయమునుంచి Educational Institutions, అంటే యూనివర్సిటీలకు ఖర్చు చేస్తున్నారు. ఆ విధముగ ఆ ఆదాయమంతయు కేవలము యూనివర్సిటీలకే ఖర్చు చేయకుండా ఆదాయము రానటువంటి దేవాలయములకు గూడ ఖర్చుచేస్తే మంచిదని నా అభిప్రాయము. ఒక్క యూనివర్సిటీకే ఖర్చుచేయకుండా, దేవాలయములు హిందు మతముల అభివృద్ధి కొరకు ఏర్పడినవి గనుక కొంతసొమ్ము మతప్రచారమునకు కూడ ఖర్చుచేయటానికి మంత్రిగారు కేటాయిస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వము వారు Educational Institutions కు ఎన్నో గ్రాంట్లు యిస్తున్నారు. దేవాలయాలలో Sanskrit, శాస్త్రము, వేదము వగైరాలకు కూడా ఖర్చు చేస్తే మంచిదని నా అభిప్రాయము. ఇలాంటివాటికి ప్రభుత్వము ఏ మాత్రము allot చేయలేదు. నేను

ఇప్పటికి మూడు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని ఒక ఆశ్రిమము విషయములో కొంత గ్రాంటు యివ్వమని కోరుతూవస్తూన్నాను, ఆ నాడు దేవాలయముల మంత్రిగావున్న చంద్రమౌళిగారితో ఆ ఆశ్రిమము విషయము చెప్పి గ్రాంటు యివ్వమని కోరగా, నేను సెక్రటరీ నడిగాను, ఎందులోనుంచి యివ్వటానికినీ provision లేదు, నన్ను ఏమి చెయ్యమంటారు. అని అన్నారు. ఆ విధముగ ప్రభుత్వము గ్రాంటు యివ్వలేకపోయినను కనీసము యిలాంటి పెద్ద పెద్ద ఆదాయములు వచ్చే దేవస్థానముల ఆదాయములోనుంచి అయినా కొంత గ్రాంటు యిప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను మంత్రిగారికి బడ్జటులో సొమ్ము యివ్వటానికి వీలులేక పోవచ్చు. కనీసము హెచ్చు ఆదాయములుగల దేవాలయములనుంచి అయినా యివ్వ వచ్చును గనుక మంత్రిగారు ఈ విషయము ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత లేబరు విషయము మంత్రిగారు చెప్పారు. ప్రపంచములో ఏక దేశీయ సూత్రములు కొన్ని, అనేక దేశీయసూత్రములు కొన్ని వున్నవి. రాష్ట్రప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము లేబరును గురించి ఎన్నో చట్టములు చేసియున్నది. ఎక్కువ చట్టములుండుట వలననే, లేబరు విషయములో ఎక్కువ అనర్థాలు ఇబ్బందులు వస్తున్నవి. ఇప్పుడు లేబరును గురించి ఆంధ్ర, తెలంగాణాలో ఉన్న యాక్టులను సమన్వయపరచాలని మంత్రిగారు చెబుతున్నారు. ఇన్ని యాక్టులు తెచ్చే బదులు, ఈ లేబరును ఉపయోగించే పెద్దలు, ప్రతినిధులు, మంత్రిగారు అందరు ఒకచోట చేరి, వీరికి అవసరము అని తోచే విషయములు ఎక్కడివి అక్కడనే పరిష్కారముచేస్తే మంచిది కాని, ఇన్ని యాక్టులు ఉండడము అనవసరమని నా అభిప్రాయము. ఎక్కువగా యాక్టులుపెట్టినకొద్దీ కష్టాలు, అనర్థాలు ఏర్పడుతున్నవే గాని లాభము కన్పించడములేదు. చట్టములు ఎక్కువగా తీసుకొని రావడమువల్ల ఎక్కువగ యిబ్బందులు తప్ప మరేమికాదని చెబుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరాజు :- అధ్యక్షా, మన రాష్ట్రములో పనిచేసే కార్మికుల విషయములు గౌరవసభ్యులు చాలామంది మాట్లాడారు. లేబరు విషయములో ఒక నిర్దిష్టమైనవిధానం అవలంబించి, కార్మికుల యోగక్షేమములు కాపాడాలని ప్రభుత్వముయొక్క మనస్సులో లేదని నేను స్పష్టముగ facts and figures తో రుజువుచేయుటకు సిద్ధముగా ఉన్నాను. గరివిడి ఫ్యాక్టరీ విషయములో సుమారు పదివేల మంది కార్మికులను పనిలోనుంచి యిప్పటికి 8 మాసముల క్రిందట తొలగించారు. ఈ విషయమునుగురించి నేను విపులముగ మంత్రిగారికి ఆనాడే చెప్పాను. వాళ్ళు అక్కడ సత్యాగ్రహముకూడా చేశారు. సత్యాగ్రహము చేస్తే, శాంతముగ చేసుకోండి అని అంటారు. Strike చేస్తే, strike విరమిస్తే మాట్లాడుతామని చెబుతారు. Strike విరమించిన తరువాత చూస్తే, అసలే మాట్లాడరు. శాసన సభ్యులైన

నా బోటివారు మంత్రిగారికి చెబితే, చూస్తా మంటారుగాని, జోక్యముకలుగజేసుకోరు. ఇలాంటి పరిస్థితులు 8 నెలలనుంచి జరుగుతూంటే, ఇక ఆ పదివేలమంది కార్మికుల యొక్క జీవితము ఏ విధముగ గడవగలరో మంత్రిగారినే ఒక్కసారి ఆలోచించమని అంటున్నాను. తీరా ప్రభుత్వము తీసుకున్న చర్య ఏమిటంటే, సున్న అనే చెప్పవచ్చు. ప్రభుత్వము ఈ గరివిడి ఫ్యాక్టరీ విషయములో అనుసరిస్తున్నవిధానం చూస్తే చాలా విచారకరముగను, శోచనీయముగను ఉన్నది. అక్కడ కార్మికులు సత్యాగ్రహము చేసిన నెలరోజులు అయిన తరువాత, పెద్దలు చెప్పిన ప్రకారము శాంతియుతముగానే ఉండి, చివరికి కలెక్టరుగారు, మధ్యవర్తులు, యజమానులు అందరుచేరి పరిష్కారము చేశారు. పరిష్కారము అయినదిగదా అని సంతోషించటానికి వీలులేకుండా పోయింది. యజమానులు మధ్యవర్తుల పరిష్కారము ప్రకారం అయినా అమలుజరిపారా అంటే, అదేమీ కన్పించదు. కలెక్టరుగారి ద్వారా పరిష్కారము చేసినను, మేనేజిమెంటులోని వారు పాటించడములేదు. ఈ విషయముకూడ ప్రభుత్వముయొక్క దృష్టికి తెచ్చాము. ముఖ్యమంత్రిగారు స్వయముగ గరివిడి వచ్చి విచారిస్తానని వచ్చి నాలుగు రోజులు ప్రయత్నిస్తేకూడ ప్రయోజనము లేక పోయింది. ఇది జరిగి యిప్పటికి నాలుగు మాసములు అయినప్పటికినీ ఇంతవరకు ప్రభుత్వము ఏవిధమైన యాక్షను మేనేజిమెంటుమీద తీసుకోలేదు. మధ్యవర్తులు చేసిన పరిష్కారమునకు సంబంధించిన రిపోర్టుకు నకలు యివ్వమని ప్రభుత్వానికి short notice question కూడ యిచ్చాను. ఇంతవరకు దానిని గురించికూడ జవాబు లేదు. కాబట్టి ప్రభుత్వము ఆ ఫ్యాక్టరీ కార్మికులయందు యింత నిర్దాక్షిణ్యము, నిరాదరణ చూపుతున్నందులకు నేనెంతో విచారపడుతున్నాను. అక్కడి కార్మికుల గతి ఏమి కావలెనో, చాలా ఆందోళనగా ఉన్నది.

ఇదిగాక ఏటికొప్పాక ఫ్యాక్టరీలో రమారమి నెలరోజులుగా సత్యాగ్రహము జరుగుచున్నది. ఆ కార్మికులలో కొందరిని arrest చేశారు. దీనిని గురించి ప్రభుత్వానికి representations కూడ వచ్చినవి. ఇంతవరకు ప్రభుత్వం action తీసుకోలేదు. పోనీ అన్యాయము ఎక్కడ జరుగుచున్నదోనని అధికారులద్వారా ప్రభుత్వం రిపోర్టు తెప్పించటానికైనా ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరము ఏమిటి? శ్రీ లచ్చన్నగారు చెప్పినట్లుగా ప్రభుత్వంవారు తగిన సలహాలు యిచ్చినట్లయితే పాటించనివారెవరు? మేనేజిమెంటువారు పాటించరా; లేకపోతే కార్మికులు పాటించరా? ప్రభుత్వం నిర్లక్ష్యభావంతో, ఎవరో మధ్యవర్తికి యిచ్చినాముకదాయని మొండిభావంతో ఉండడం వల్ల యీ సమస్యపరిష్కారంకాకుండా ఉన్నది. గరివిడి గనుల విషయంలో తగినంత లేబర్‌ను పెట్టక పోవడమే కాకుండా ఉత్తరాది వారికి, దక్షిణాది వారికి మధ్య విభేదాలు ప్రేరేపించి అందులోని ఒక బ్యాటరీలైటును తీశాడనే సాకుతో ఒక తెలుగువానిని రాత్రింతా ఒక రాతికి విరచి కట్టి, ఒళ్లంత చితకకొట్టి

దం జరిగింది. ఈ కొట్లాట జరిగిన తరువాత మేనేజిమెంటువారు ఉత్తరాదివారి పక్కనే మాట్లాడి తెలుగువారిని అరెస్టు చేయించారు. ఈ విధంగా 23 మంది తెలుగు వారిని అరెస్టు చేశారు. ఇప్పటికింకా charge sheet పెట్టలేదు. అందు లోని కొంతమంది ప్రోత్సాహంతో, ఆ యూనియన్‌ను ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో మేనేజిమెంటు వ్యవహరిస్తున్నప్పుడు ప్రభుత్వం ఎందుకు జోక్యంతీసుకోవడం లేదో నాకు అర్థంకావడంలేదు. మేనేజిమెంటుకు పోలీసువారి మద్దతుకూడా ఉన్నది. ఇటువంటి అన్యాయాలు జరుగుతుంటే మన ప్రభుత్వం నిర్లక్ష్యభావంతో, ముభావంగా, indifferent గా ఉంటూ, ఏమీ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉన్నది. ఇప్పటికి వచ్చిన విమర్శలను బట్టి యిక ముందైనా కార్మికుల క్షేమానికై తగిన శ్రద్ధ తీసుకోవలసి ఉన్నది. లేనిచో, కార్మికులలో అసంతృప్తి కలిగి తీవ్రమైన వ్యతిరేక భావం వస్తుంది. ప్రభుత్వంమీద ఆందోళనలు, తిరుగుబాటులు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని హెచ్చరిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం—జనరల్) :- అధ్యక్షా, ఈవేళ లేబర్‌శాఖ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును నేను బలపరు స్తున్నాను. ఇంతకుముందు మాట్లాడిన సోదర సభ్యులందరు labour union గురించి, factories ను గురించి, ఇతర విషయాలను గురించికూడా మాట్లాడారు. ఇంచుమించు అందరి ఉపన్యాసాలు ఒకే ధోరణిలో నడుస్తున్నాయి. కాని, రెండు పక్షాలా ఆలోచించి మాట్లాడిన పెద్దమనుషులు ఉన్నట్లు నాకు కనిపించలేదు. కొందరు రాజకీయ దృష్టితో లేబరు నాయకులమంటూ బయలుదేరి అమాయకులైన కార్మికులను, కూలీలను వారి స్వంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకొంటూ illegal strike చేయిస్తున్నారు. అది illegal strike అని మంత్రులు చెప్పిన తరువాతకూడా strike జరిగింది. ఆ strike శాంతియుతంగానే జరిగిందని సత్యనారాయణరాజుగారు అన్నారు. "అది illegal strike, కాబట్టి వెంటనే విరమించండి" అని చెప్పిన తరువాతకూడా నెలరోజులవరకూ strike ను continue చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ? ఈ విషయాన్ని వారు ఆలోచించలేదు. 'కూలీల కడుపు కాలిపోతోంది' అన్నారు వెంకటేశ్వర్లు గారు. ఆ కూలీకి నెలకు రు. లు 62/- ఇస్తున్నాయను కోండి. B.A., ప్యాస్ అయి, గుమాస్తా పనికూడా దొరకకుండా ఎంతమంది బాధపడు తున్నారో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మా factory లో బస్తాలు మోసే కూలీలు ఒక రోజుకు 6 లేక 7 రు. లు సంపాదిస్తున్నారు. వారికి ఇష్టంలేనప్పుడు యీ wage ని 2 లేక 3 వందల రూపాయలకు ఇంకొక కూలీకి అమ్ముకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో "ఆకలి వేస్తోంది, కడుపు కాలిపోతోంది" అనడం చూస్తే. వారు యీ విషయముపై అమాయకులైన కూలీలను తమ వైపు త్రిప్పుకొని బ్రతక

డానికి ఒక ఎత్తు వేస్తున్నారేమో అనిపిస్తున్నది. కాని, ఇది ఎంతమాత్రము నిజము కాదు. Labour President గా వుండేవారు ప్రతి కూలీ దగ్గరనుంచీ సంవత్సరానికి ఒకరోజు కూలి మాత్రమే వసూలు చేయాలి. అయితే వారు ఒక్కరోజు కూలి మాత్రమేనా నిజంగా వసూలు చేసేది? కూలీకి రు. లు 60/- జీతం అనుకోండి. అయితే, రోజుకు రెండు రూపాయలు. రెండు రూపాయలు మాత్రమే వసూలు చేయాలి. కాని 5 నుంచి 10 రు. ల వరకూ వసూలు చేయడం జరుగుతున్నది. అటువంటప్పుడు, కూలీలంతా కలసి "మీరు ఇంత డబ్బు వసూలు చేస్తున్నారుకదా, ఎంత ఖర్చుఅయినది జమాఖర్చుచెప్పండి అని అడిగితే ఈనాయకులు జమాఖర్చులు చెప్పకుండా threaten చేసినప్పుడు ఈ కూలీలంతా కలిసి ఇంకొకసంఘంగా ఏర్పడ డంఏమి తప్పు? మొత్తం అందరినీకలిపి ఒక union గా ఏర్పరుస్తామని ప్రభుత్వం వారంటున్నారు. అట్లా ఎప్పుడూ చేయలేరు అని కొందరు, చేయగలరేమో అని కొందరు అంటున్నారు. కాని అట్లా ఏర్పాటు చేయలేరనే నా అభిప్రాయం. ప్రజా స్వామిక ప్రభుత్వం కనుక ఎవరి భావాలతో వారుంటారు. మన అసెంబ్లీలో మాత్రం మలాలూ, పార్టీలూలేవా? మనం ఆ కార్మికులను, కూలీలను రాజకీయ దృష్టితో చూస్తున్నప్పుడు వారు స్వలాభంకోసం. ఆత్మరక్షణకోసం, illegal strike చేసేవారిని వదలి ఇంకొక union ను start చేసుకోవడం ధర్మమా, అధర్మమా అని ప్రశ్నిస్తు న్నాను. లేబరు నాయకులు కూలీలలో లేనిపోని అలజడులను కలుగజేస్తున్నారు. Jugdesను కూడా విమర్శిస్తున్నారు. Retired Judgeఅయితే లంచం పుచ్చుకుంటాడు అంటున్నారు. అసలు Judge లంచం పుచ్చుకుంటే వారు ఏమిచేయగలరు? ..

*(Mr. Speaker in the Chair)*

ఉద్యోగంలో ఉన్న Judge అయితే లంచం తీసుకోడట: retire అయిన Judge అయితే లంచం పుచ్చుకొంటాడట. ఇది ఎంతటి పొరపాటైన విషయమో ఆలోచించండి. ఇలాంటి మాటలు అనడం న్యాయంకాదని మనవి చేస్తున్నాను. ఇంకా, అన్ని తీర్పులూ labour కు against గానే వస్తున్నాయంటున్నారు. వీరు అన్యా యంగా ప్రవర్తిస్తున్నారు కనుక వీరికి against గానే Judgements వస్తున్నాయనే భావం వారికి ఎందుకు కలుగలేదో నాకు తెలియడంలేదు. మంత్రిగారికి law తెలుసునా? labour officers కు law తెలుసునా? అని అడుగుతున్నారు. ప్రతి చిన్న విషయానికి law తెలియవక్కరలేదు. Common sense ఉండేచాలు. అసెంబ్లీ సభ్యులు, లేబరు నాయకులు Law చదివి Pass అయిన వారేనా? Pass అయికూడా తప్పు మార్గంలో ప్రవర్తిస్తున్నారా? లేబరు, మిల్లుయజమానులు భార్యాభర్తలవలె అన్యోన్యానురాగాలతో ప్రవర్తించినవాడే పనులు సక్రమంగా జరుగుతాయి. ఎవ్వరికీ ఇబ్బందులు ఉండవు. కాని భార్యాభర్తల మధ్య తగవులు కల్పించి, వారిని విడదీసి మనువులు మార్చే విధంగా పనిచేస్తే లాభంలేదు. కార్మికులుకూడా నిజాన్ని గ్రహించ గలుగుతున్నారు.

కాబట్టి ప్రభుత్వంవారు చట్టాన్ని అమలు చేసినట్లయితే, కూలీలు జ్ఞానం తెచ్చుకొని సక్రమ మార్గంలో నడుస్తారు. Illegal strikes చేయడానికి అవకాశాలుండవు. ఉత్పత్తి వృద్ధి అవ్వడానికి అవకాశాలుంటాయని మనవి చేస్తున్నాను.

Lock-outs అయి పోతున్నాయంటున్నారు. దీనికి కారణం ఏమిటి? Illegal strike లు మాత్రమే దీనికి కారణం. కూలీలకు అందరు అన్ని మాటలు చెబితే వారు మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అనే స్థితిలోకి వస్తున్నారు. వీరు చెప్పేదే న్యాయమట ప్రభుత్వంచే నియమింపబడిన లేబరు ఆఫీసర్లు, మొట్ట మొదట వీరికి ఉద్యోగాలిచ్చిన యజమానులు కూడా దుర్మార్గులే నంటున్నారు. ఈ స్థితిలో మంత్రులు ఎన్నాళ్ళు పరిపాలన చేయగలరు' అని అడుగుతున్నారు. ఎన్నాళ్లు వీరికి శక్తి ఉన్నదో, ఎన్నాళ్ళు అవకాశం ఉన్నదో ఎన్నాళ్ల న్యాయంగా ప్రవర్తిస్తారో అన్నాళ్లూ పరిపాలన చేయగలరని మనవి చేస్తున్నాను.

వీరు ప్రభుత్వంలోకివస్తే ఎన్నాళ్ల చేయగలరు? తప్పుపద్ధతిలో నడిపించే 'వీరు' ఎన్నాళ్ళు పరిపాలన చేయగలరని మరొకసారి అడుగుతున్నాను. మనం ఎప్పుడు ఒకవైపువారినే తీసుకొని మాట్లాడకూడదు. అన్నివిషయాలను చూడాలి. హిందూ దేశంలోని అందరియొక్క క్షేమాన్ని కాంక్షించవలసి యున్నది

విశాఖపట్టణంలో ఎన్నోసంస్థలు ఏర్పడడానికి అవకాశాలున్నప్పటికినీ వారు చేసే illegal strikes కారణంగా ధనవంతులు క్రొత్త Farms ను ప్రారంభించుట లేదు లేబరు నాయకులు రాజకీయాలలోనికిదిగి పేరు సంపాదించాలని ప్రయత్నం చేస్తున్నారు. కాని అమాయకులైన కూలీలను తమ రాజకీయాలకోసం తప్పుదారిన నడిపించవద్దని నేను కోరుతున్నాను.

*శ్రీ డి. కొండయ్య చౌదరి:- On a point of information, Sir. గౌ॥ సభ్యులు ఎవరైనా Point of order ను raise చేసినప్పుడు అధ్యక్షుడు ఆ Point of order ను వినకుండానే "కూర్చోండి" అని చెప్పడం సభ్యులయొక్క హక్కులకు భంగంకాదా? ఈ విషయమై మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకరు:- దీనిమీద Ruling ఏమీ అక్కరలేదు. మనలోమనం యిటువంటి విషయాలను సర్దుబాటు చేసుకోవాలి.

*Sri D. Kondayya Chowdari:-* I can understand if the member is heard and then a ruling is given by the Hon. Speaker. But if the Hon. Speaker would not hear the Hon. Member but asks him to sit down, does it not amount to a breach of privilege?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:- సభ్యుడు point of order లేకపోయినా మాట్లాడుటకు ప్రయత్నిస్తే Speaker గారు allow చేయవచ్చునా?

మిస్టర్ స్పీకర్:- అదికూడా ఒక పాయింటే.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి).— Point of order ఉన్నదో, లేదో వినకముందే ఎట్లా తెలుస్తుందో నాకు తెలియడంలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు లేబరును గురించి మాట్లాడండి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా:- వీరంతా Point of order ను గురించి మాట్లాడినట్లే నేనూ మాట్లాడుతున్నాను. ఈ విషయంలో నా అభిప్రాయం చెప్పడంలో తప్పేమిఉన్నది ?

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటారా; లేబరునుగురించి మాట్లాడతారా ?

శ్రీమతి సి. అమ్మన్నరాజా:- కూర్చోడానికి లేవలేదు. మాట్లాడడానికే నిలబడినాను.

మిస్టర్ స్పీకర్:- అయితే Labour ను గురించి మాట్లాడండి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా.- అధ్యక్షా! Fire Service Department చాల మంచిపని చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పినారు. వారు తమ జీవితాలను కూడ లక్ష్యపెట్టకుండ ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షిస్తూఉంటారు. అందువల్ల వారికి అభివందనములను తెలుపవలసిఉన్నది. ఈ అగ్నిప్రమాదములు ఎక్కువగా పల్లెటూర్లలో జరుగుతుంటవి. ఈ డిపార్టుమెంట్ పల్లెలకు చాలా దూరంలో ఉండుట వల్ల వారికి ప్రయోజనం లేకుండ పోతున్నది. పల్లెలకుగూడ వీరి సర్వీసు లభించునట్లు చేయాలని ప్రార్థించుచున్నాను.

రికార్డులు. మాన్యుస్క్రిప్ట్సు రక్షణకు ఒక సంస్థనుపెట్టి, కొంత ఖర్చుచేస్తున్నారు. తంజావూరులో పాత తెలుగు గ్రంథములు చాలా ఉన్నవి. అందులో ఉపకరించే గ్రంథాలను ఈ డిపార్టుమెంటు నుండి కొందరిని పంపించి వాటికి కాపీలను తయారుచేయించి తెప్పించిన చాలా బాగుంటుంది. మద్రాసు రికార్డు ఆఫీసులోను, లైబ్రరీలోను మనకు కావలసిన గ్రంధాలు చాలాఉన్నవి. వాటిని తెప్పించుటకు ప్రయత్నం చేయాలని కోరుచున్నాను.

రెలిజియస్ ఎండోన్మెంట్సును మిస్‌లేనియస్‌పద్దుక్రింద పెట్టకుండ ప్రత్యేకంగా పెట్టి దానిని గురించి ఆ మంత్రిగారు—(క్రొత్తవారు అనుకోండి) చెప్పిఉంటే బాగుండేది. దేవాలయములు అనేకమున్నాయి. కొన్నాళ్ళవరకైన ఒక మంత్రి స్థిరంగా ఆ డిపార్టుమెంటుకు ఉండకపోవడంవల్ల చాల కష్టములు కలుగు చున్నవి. దేవాలయములకు సరిగా రిపేరుగాని దేవుళ్ళకు నైవేద్యంగాని జరుగుటలేదు.

Area committee వల్ల గ్రామాలలో కలతలు ఎక్కువై పనులు ఏమీజరగటం లేదు. ఇప్పుడు ఆ కమిటీలను రద్దు చేస్తారని వింటున్నాం. అలా జరిగితే చాలసంతోషమే. దేవాలయాలక్రింద చాలా భూములున్నవి. వాటినన్నింటిని తీసుకొనే ప్రయత్నంలో ఉన్నాము. కొన్ని వందల ఎకరములు లీజ్ క్రింద ఇచ్చివేసి దేవాలయాల డబ్బు దేవునికి అందకుండ కొంతమంది ధనికులు అనుభవించడం జరుగుచున్నది. ఇది చాల ఘోరమైన విషయం. ఈ విషయంలో తగు శ్రద్ధతీసుకొని ఈ విధానాన్ని పూర్తిగా సంస్కరించాలని క్రొత్త మంత్రిగారిని కోరుచున్నాను. యాత్రికులలో పురుషులకంటే స్త్రీలే ఎక్కువగా వుంటారు. వారి కష్టసుఖాలు తెలుపుటకు దేవాలయాల బోర్డులలో, కమిటీలలో స్త్రీలనుగూడ మెంబర్లుగా వేసిన అవకాశముండును.

State Labour Advisory Board కు సంబంధించిన వివరములు సరిగా తెలియలేదు దానిలో ఉండే సభ్యులెవరో, వారుచేసే పనులేమిటో తెలియజేయాలని కోరుచున్నాను.

"Scholaiships under Women's Welfare Department" అని ఒక పద్దు బడ్జెటులో ఉన్నది. ఆ స్కాలర్‌షిప్పుఏమిటో ఎటువంటివారి కిస్తారో తెలుసుకోవలయునని కోరిక ఉన్నది. మంత్రిగారి సమాధానంలో వివరిస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు అర్పించుచున్నాను.

شری ٹی - انجیا [Sri T. Anjaiah (Armore)] جناب اسپیکر صاحب آج لیبر کے بارے میں جو ڈسکشن ہو رہا ہے اس کو سنتے ہوئے مجھے اسکا افسوس ہو رہا ہیکہ جو ڈیمانڈ پیش ہوا ہے اس میں لیبر کا نام تک نہیں ہے - آندھرا پردیش میں یہ محسوس کیا جا رہا ہے کہ لیبر کا کوئی فورس (Force) نہیں ہے اور اسپر ڈسکشن کی کوئی ضرورت نہیں ہے آج کے ڈیمانڈ میں ،، ادر مسلینیس ڈپارٹمنٹس ،، لکھا گیا ہے - معلوم نہیں کہ لیبر کا نام خاص طور پر کیوں نہیں رکھا گیا ہم محسوس کرتے ہیں کہ آندھرا پردیش کی اس حکومت میں مزدورں کے مسائل حل ہونے کی کوئی گنجائش نہیں ہے - مزدوروں کی طاقت بڑھانا چاہئیے تھا لیکن ہم دیکھ رہے ہیں کہ آجتک نہ تو لیبر اڈوائیزری کمیٹی بلائی گئی اور نہ اس سے ڈسکشن کیا گیا - میں مانتا ہوں کہ لیبر منسٹر کافی اچھے آدمی ہیں - شخصی حیثیت سے میں ان کی عزت کرتا ہوں لیکن لیبر کے مسائل جب آتے ہیں تو ہم یہ محسوس کرتے ہیں کہ ان مسائل کے حل ہونے کی گنجائش نہیں ہے - کیا پیٹلسٹس (Capitalists) مزدوروں پر ظلم کرتے ہیں - مزدوروں کے جائز ڈیمانڈس ختم ہو رہے ہیں -

میں لیبر منسٹر صاحب سے اپیل کروں گا کہ جہاں کہیں ہڑتالیں ہوں اور مزدوروں کے مطالبات ہوں تو آپ مالکوں اور پولس کی مدد نہ کیجئے - یقین مانئیے کہ کوئی مزدور کارخانہ کو ختم کرنا

نہیں چاھتا ۔ ھر یونین میں دو دو تین تین یونین بن رھے ھیں ۔ مزدوروں کی یونین ختم ھورھی ھے ۔ آلوین کے اندر ایسا انسیڈنٹ (Incident) ھوا ھے ۔ اس میں بابوخان اور برلا ھیں ۔ مزدورں کے اتحاد کو توڑنے کی کوشش کر رھے ھین ۔ ایك انسیڈنٹ لیبر منسٹر کی طرف سے ھوا ھے ۔ ایك ایگریمنٹ ھوا ھے کہ مالکوں کا جو پیسہ ھوگا وہ مزدوروں کا ھوگا ۔ ایسی بائینڈنگ یا ایگریمنٹ ھندوستان تو کیا شاید آفریقہ کے جیسے علام ملکوں میں بھی دیکھنے میں نہین آیا ھے ۔

شری ین وینکٹ سوامی ۔ مزدور کو مالك مان لیا چاھئے

شری انجیا صاحب نے جو کہا ھے ایسا کوئی ایگریمنٹ نہیں ھے ۔

شری ٹی ۔ انجیا ۔ ایگریمنٹ میں یہ موجود ھے ۔ لیبر منسٹر صاحب کو یہ معلوم ھے ۔ اس قسم کی بائنڈنگ کا ایگریمنٹ ھوا ھے ۔ اس قسم کی لیبر پالیسی کے بعد ......

شری ین وینکٹ سوامی ۔ اگر موجود ھے تو پڑھکر سنائیے ۔

شری ٹی ۔ انجیا ۔ اچھا پڑھکر سناتا ھوں ۔

مسٹر اسپیکر ۔ ضرورت نہیں ھے ۔ وقت ھوگیا ھے ۔ پانچ منٹ ھو چکے ھیں اور ایك منٹ میں ختم کیجئیے ۔

شری ٹی ۔ انجیا میں منسٹر صاحب سے اپیل کرونگا کہ آئندہ سال کے تعلق سے یونین کے بارے میں اور مالك اور مزدوروں کے بارے میں حکومت کی کیا پالیسی رھیگی اسکا اظہار اسمبلی مین فرمائیں مالك اگر مزدوروں پر ظلم کرین تو ان کو بھی جیل میں رکھئیے ورنہ ان کی ھمت اور بڑھیگی ۔ جسطرح خلاف ورزی کی صورت میں مزدوروں کو جیل میں رکھا جاتا ھے اسی طرح مالکوں کے ساتھہ بھی یہی سلوك کرنا چاھئے ان کو بھی جیل میں رکھنا چاھئے کیونکہ حکومت کے پاس مالك و مزدور دونوں برابر ھیں اگر سکنڈفائیو ایر پلان کو کامیاب بنانا چاھتے ھیں تو حکومت کا فریضہ ھے کہ مالکوں پر بھی چیك (Check) کرے ۔ سرمایہ دار مزدور کو اکسپلائیٹ (Exploit) کر رھے ھیں ۔ ویج بورڈ کا فیصلہ کب نافذ ھونےوالا ھے اس کو ابتك کیوں روکا گیا ھے ۔ اسکا کیا مقصد ھے ۔ مجھے امید ھے کہ منسٹر صاحب خاموش نہیں بیٹھین گے ۔ بہت سے مزدور یہ محسوس کر رھے ھیں کہ ھڑتال کرنا چاھئے لیکن ھڑتالوں سے کوئی فائدہ نہیں ھے ۔ لیکن مزدوروں کے ساتھہ اس قسم کا سلوك کیا جائیگا تو آخر مزدور بھی مجبور ھوجائینگے اور ان کو اپنا ھتیار استعمال کرنا پڑیگا ۔

*శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం (చిల్లంచర్ల):. అధ్యక్షా, ఈ రోజు లేబర్ డిమాండులపై చర్చ జరుగుతున్నది. ఈ సందర్భములో నేను ఎక్కువగా చెప్పవలసిన విషయములు లేవు. కాని కార్మిక రంగాన్ని కలవర పరుస్తున్న 3,4 విషయాలను గురించి కొంత చెప్పదలచుకున్నాను.

మేనేజిమెంటులో లేబర్‌ను ఎసోసియేట్ చేయించాలని క్రిందటి బడ్జెటు సమయములోనే చెప్పబడింది. ఆ సందర్భములోనే అటువంటి దానికి అవకాశములేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదే సందర్భములో I.L.O వ్యవహారములు. conventions, revaluation గురించిGovernment of India వారి పాలసి ప్రకారం experimental గా మేనేజి మెంటులో workers ను associate చేయించే విషయం తెలియజేశాను. కనీసం ఈ సంవత్సరమైనా దానిని అమలు చేయాలని కోరుతున్నాను, అలా అమలు చేయక పోవటం Government of India వారి policy కి విరుద్ధమే కాక మన లేబర్‌ను మనమే నమ్మలేని వారమవుతున్నామని స్పష్టమవుతుంది. వేజ్ బోర్డు విషయములో హనుమంతరావు కమిటి సిఫార్సులను అమలుచేయాలని కోరుతున్నాను. ఈ కమిటి నివేదికను సభ్యులకు అందచేయాలని కోరుతున్నాను. ఎడ్మినిష్ట్రేటివ్ రీజన్స్‌వల్ల కాని, ఇతర కారణాలవల్ల కాని ఆ కమిటి రిపోర్టును అంతా అచ్చు వేయించటం కష్టమైతే కనీసం వారు చేసిన రికమెండేషన్ అయినా అచ్చువేయించి లేదా సైక్లోస్టైయిల్ చేయించి కాపీలు సభ్యులకు అందచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దాని వల్ల గవర్నమెంటుకు గల సాధక బాధకాలను సభ్యులు ఆలోచించటానికి వీలు అవుతుంది. అది ఈ సమావేశంలోపుగానే చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Labour Commissioners and Agreements అనే విషయములో కొంత విమర్శచేయక తప్పటంలేదు. ఒక ఎగ్రిమెంటు గురించి అంజయ్యగారు చెప్పారు. ఆ ఎగ్రిమెంటులోని స్పిరిట్ వారు ఉదహరించింది కాకపోవచ్చును. ఆల్విన్ మెటల్ వర్కర్స్ యూనియన్ విషయంలో లేబర్ కమిషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో అనేక anti-labour trends వున్నాయి ఆ portion ను చదివివినిపిస్తాను.

"The Commissioner of Labour will address the Secretary, Allwyn MetalWorks that their demand regarding increase in dearness allowance be put up before the Board of Directors for sympethetic consideration. This proposal will not in any way affect the agreement between the parties already in force. Whatever be the decision of the Board of Directors, it will be final and binding on the parties."

అనేది లేబర్ కమిషనర్ సమక్షములో జరుగకూడదని ప్రొసీడింగ్స్ రూపంలో ఉండకూడదని నేను మనవి చేస్తున్నాను. లేబర్ కమిషనర్ దురుద్దేశ్యముతో చేయక పోవచ్చును. లేబర్ మంత్రిగారికి తెలియక పోవచ్చును. దానిలో

అన్యాయం జరిగే అవకాశం ఉంది. దానిలో Board of Directors కు undue advantages ఉండే అవకాశము లేకపోలేదు. ఈ undue advantages ను ఇవ్వకుండా వుండటంలోనే లేబరుడిపార్టుమెంటుయొక్క గొప్పతనము ఉన్నది. వీలైనంత వరకు labour leaders కు భాగస్వామ్యం ఉండేటట్లుగా administrative control వారికి ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ విధముగానే యింకా అనేక యూనియన్స్ ఉన్నాయి. నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్రలోను, తెలంగాణాలో కూడా వున్నది. ఈ రెండు ఒకటి కావాలనే pressure గవర్నమెంటు తరఫునుండే వస్తుంది. అలా గవర్నమెంటు తరఫునుండి ఒకటి కావాలనే pressure ప్రస్తుత వాతావరణములో రాకూడదనినేను అనుకొంటున్నాను. వారినుండి వస్తే ఎవరికి ఏమి అభ్యంతరం ఉండదు. దానిలోకొంత శ్రేయస్సు ఉంది. అది natural integration క్రింద రాదు. అది either official or unofficial గానైనా సరే గవర్నమెంటు level లో ఉండకూడ దనే నేను కోరుతున్నాను.

ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి నా ధన్యవాదాలను అర్పిస్తున్నాను.

*శ్రీ కె. రాజమల్లు:- అధ్యక్షా! ఈ ప్రభుత్వ కార్మిక విధానము గురించి చాల మంది సభ్యులు మాట్లాడారు. వారి ప్రసంగాలలో వారు ప్రభుత్వమునకు ఖచ్చితమైన లేబర్ పాలసీలేదని చెప్పారు కార్మికమంత్రి యువకులు. ఉత్సాహవంతులు కార్మికుల శ్రేయస్సు కొరకు లెజిస్లేషనులో మార్పులు తీసుకు వచ్చేవారని అనుకున్నాము. కాని అవన్నీ నిజం కావేమోనని నేడు అనిపిస్తున్నది. వారు కార్మిక రంగములో ఏవిధమైన మార్పు తీసుకురాలేదు. ట్రేడ్‌యూనియన్స్ పెట్టుకొనే హక్కును వారు అంగీకరించలేదు. యూనియన్స్ అంటే మేనేజిమెంటువారు మండిపడుతున్న విధంగా ప్రభుత్వమువారు అసహ్యించుకొంటున్నారు. 10 సంవత్సరాల క్రింద కార్మిక యూనియన్స్‌ను పెట్టుకోవటం ఎంతో తేలికగా ఉండేది. ఇప్పుడు ఆవిధముగా ఉండటములేదు. కార్మికులకు సంబంధించిన పాలిటిక్స్‌ను ప్రోత్సహించటానికిబదులు వారినిఒక యూనియన్‌గా వుంచటానికిబదులు వారిలో ముఠాలు, గ్రూపులు ఏర్పరచి, లేనిపోని అపోహలను కల్గించటానికి ఈనాడు ప్రయత్నములు జరుగుతున్నవి. ఉదాహరణకు ఒక సంగతిని మనవి చేస్తాను. ఇదివరకు ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో ఒక యూనియనే ఉండేది. ఒకసారి మీటింగ్ జరిగింది. అందులో కొంత చర్చ జరిగి ఒక ఎగ్రిమెంటుకు రావటం జరిగింది. "Minutes of the meeting held in the office of Supdt. of Engineering", Electricity Department on 30-6-55, 10వ ఐటములో ఈ విధంగా ఉంది.

"10. Unfair practices in the Union· The Department has not encouraged rival union, nor has it any hand in its operations; in fact, a breif note has been issued that the Employees' Union has no locus standi with the department, while the Deccan Chronicle dated 20-3-55 gave some special instances that are being investigated."

అయితే బి. రామకృష్ణారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకేశాఖలో ఒకే యూనియన్ ఉండాలని ఒక Press Note జారీ చేయడం జరిగింది. కాని ఆ Press Note కు వ్యతిరేకంగా ఒకేచోట రెండు యూనియన్లను ప్రోత్సహించడం జరిగింది. ఇట్లా చేస్తూంటే Unitv కి బదులుగా disunity ఏర్పడుతుంది. ఇది మంచిది కాదని మనవి చేస్తున్నాను. దీనికి లేబరు మంత్రి గారు కూడ ఒప్పుకొంటారనుకుంటాను. ఏటికొప్పాకలో సమ్మె విషయాలలో, కార్మిక నాయకులే మరో కార్మిక నాయకులను విమర్శించడం జరిగింది. అది కార్మికోద్యమానికి అంత మంచిది కాదని చెప్పుతున్నాను. ఈ రోజున I. N T. U. C., H. M. S. మొద లయిన అనేక Trade Unions ఉన్నాయి. ఏ యూనియన్‌కు బలం ఎక్కువగా యుండి, ఆఫీస్‌బేరర్స్‌ను ఎన్నుకుంటుందో, ఆ యూనియన్ పెట్టేటటువంటి డిమాండ్లను. ఆ యూనియన్ కోర్కెలను విని, న్యాయం కలుగ జేయడానికి ప్రభు త్వం సిద్ధంగా ఉండాలి. కాని ఈ నాడు అది జరుగుట లేదు. ఏ I. N. T. U. C. వాళ్ళో చెప్పినట్లయితే ప్రభుత్వం వింటున్నది. మిగతా యూనియన్స్ చెప్పితే విన డం లేదు. ఒకేచోట ఒకే సంఘం ఉండాలన్న నిర్ణయాన్ని హృదయ పూర్వకం గానే చేశారా? అని అడుగుతున్నాను? ఈ విషయంలో పక్షపాతం జరుగుతోందని మనవి చేస్తున్నాను. రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక యూనియన్లు చెప్పే విషయాలు — అది I. N. T. U. C. కానీయండి, మరే సంఘమైనా కానీయండి, వినమని ప్రభు త్వానికి మనవి చేస్తున్నాను. ఈనాడు I. N. T. U. C. ని పెట్టుకొని అవకాశవాదు లు ఎన్నో కార్మిక వ్యతిరేక ప్రయత్నాలు చేస్తున్నారు.

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో యం. ఎ. ఖాదరలీ అనే ఆయన అసమర్థత కారణంగా ఒకాయన చనిపోయారు. ప్రభుత్వం ఆయనను తొలగించింది. కాని మరల ఆయనను re-appoint చేయాలని ఆలోచిస్తున్నారు. వారు I. N. T. U. C కి favourable గా ఉంటారనే కారణంతో అట్లా చేయాలను కొంటున్నారు. ఎవరైనా తప్పుచేస్తే తప్పకుండా తొలగించవలసినదే; కాని re-appoint చేస్తున్నప్పుడు ఏ షరతుల మీద తీసుకుంటున్నారో తెలియచేయాలి. కేవలం I. N. T. U. C ని బలపరుస్తారని మాత్రం re-appoint చేయకూడదు. అట్లాగే యం. ఎ. ఖయ్యూమ్ అనే ఆయనను డిస్మిస్ చేస్తే ఆయన I. N. T. U. C వైస్‌ప్రెసిడెంటు అయ్యాడు. తిరిగి ఆయనను కూడ reinstate చెయ్యాలని చూస్తున్నారు. కాని ఈ రోజున లేబరు డిపార్టుమెంటు కార్మికుల శ్రేయస్సుకోసం పనిచేయుటలేదు. ఏ యూనియన్‌లో ఎంత

మంది కార్మికులు ఉన్నారు? ఎన్ని ఫ్యాక్టరీలు ఉన్నాయి? కార్మికుల కష్టాలు యేమిటి? మొదలైన విషయాలన్నీ చూసేపని లేబరు డిపార్టుమెంటుది. అది ఆపని చేయుట లేదు. Industrial awards, Conciliation agreements ను ఈ రోజున implement చేయకుండా ఉన్నారు. అటానమస్ బాడీస్ యిచ్చిన డెసిషన్స్ ఆమోదించకపోతే కార్మికులగతి యేమిటి? ఈ విషయంలో అనేక ఉదాహరణలు చెప్పుతాను. P. W. D లో agreement జరిగింది. కాని యింతవరకు అమలు జరుప లేదు. ఈ విధముగా ప్రభుత్వమే ఖానూనులు చేసి అమలు జరుపకపోతే కార్మికులకు మేలుచేసేవారు ఎవరు? 30 సంవత్సరాలనుంచి 300 మంది కార్మికులు టెంపరరీగా పనిచేస్తూంటే వారిని ఇంతవరకు పెర్మినెంటుచేయలేదు. పైగా కేజువల్ లేబరును వేసుకుంటూ పనిచేయించుకుంటూ ఉంటారు. ఆరు నెలలో, సంవత్సరమో, రెండు సంవత్సరాలో అయినవెంటనే పెర్మనెంటు చేయాలి. తరువాత కన్‌సిలియేషన్ రిపోర్టును పబ్లిష్‌చేయటంలేదు. ఆ రిపోర్టు పబ్లిష్ చేసినట్లయితే అది కార్మికులకు favour గా ఉందా? లేకపోతే against గా ఉంటే, యే విధముగా ముందుసంగతి ఆలోచించుకోవాలి అన్న విషయాలు కార్మికులు ఆలోచించుకొంటారు. కాబట్టి ఆ రిపోర్టులు పబ్లిష్ చెయ్యాలని కోరుచున్నాను. తరువాత యూనివర్సిటీ కార్మికులకు Rs. 6/– D. A. యిచ్చి నిలిపివేశారు. ఈ ప్రభుత్వం అన్నమాటను నిలుపుకోలేక పోతోంది. పైగా ఈ శాఖా మంత్రిగారు అపోజిషన్‌కంటె నాలుగు మాటలు ఎక్కువ చెబుతారు. మాటలవల్ల సంతృప్తి పరుస్తున్నారు. సమ్మెమానివేసి, కార్మికులు తమతమ పనులలోకి పోతే 6/–రూ॥ లు D. A. సంగతి ఆలోచిస్తామని వైస్ చాన్సలర్ హామీ యిచ్చారు. కాని యింతవరకు రు. 6/– లు యివ్వలేదు.

Government Printing Press లో వారికి D. A. రు. 12/- లు ఇస్తున్నారు. ఆదే రు. 12-0-0 లు P.W.D.; Water Workers, Electricity Department కార్మికులకు ఇవ్వలేదు. University కార్మికులకు కూడా ఇవ్వలేదు: అది అటానమస్ బాడీ అనిపించుకోదు. కాని మున్సిపల్ కార్మికులకు Rs. 6/- D. A. గా యిస్తున్నారు. అటువంటప్పుడు ఆ రు 6/- లు University కార్మికులకు కూడా యివ్వాలని మనవి చేస్తున్నాను.

లేబర్ కమీషనర్‌ను గురించి రెండు విషయాలు చెబుతాను. వీరు ఎప్పుడు Office లో ఉండరు. నెలకు 25 రోజులు ఆంధ్ర ప్రాంతానికే Tour పై వెళ్లుతూ వుంటారు. పరిశ్రమలన్నీ హైదరాబాద్ ప్రాంతంలోనే ఎక్కువగా ఉండగా, వీరు ఆంధ్ర ప్రాంతానికి ఎక్కువగా వెళ్ళడంలో అర్థమేమిటో నాకు బోధ పడటం లేదు. Labour Department లో కూడా రాజకీయాలు ప్రవేశించాయి. ఈ Department లో పనిచేసే Officers ను నేను ఏమీ blame చేయను. మంత్రులకు దానిలో

interest ఉంది. మంత్రులే కలుగచేసికొని వారిని వత్తిడి చేస్తే వారు మాత్రం ఏమి చేయగలరు? మంత్రుల మాట వినని officers పై action తీసికోవడం జరుగు తుంది. కొంత మంది మీద తీసుకొన్నారు కూడా. Labour Department లోని రాజకీయాలను గురించి ఒక్క ఉదాహరణ చెబుతాను. అయిదు సంవత్సరాల క్రితం "బీడీ కామ్‌గార్ యూనియన్" అనేది Register చేయబడింది. అప్పుడు దానికి ఒక కాంగ్రెస్ వ్యక్తి ప్రెసిడెంటుగా వుండేవాడు. కొంత కాలం అయిన తరువాత సోషలిష్టు వ్యక్తిని ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు. ఆయన Working Committee ని ఎన్నుకొని, ఆ విషయం Labour Officer కు తెలియచేశారు. ఆ Labour Officer ఈ Union కు లోగడ ఇచ్చిన Recognition withdraw చేయబడిందని తెలియ చేశారు. తరువాత కొంత మంది కాంగ్రెస్ వారు వెళ్ళి దానిని revise చేయమని కోరగా, revise చేసినట్లు order యిచ్చారు. ఇప్పుడు Union కు President కాంగ్రెస్ వ్యక్తో, లేక సోషలిష్టు వ్యక్తో వారికి తెలియదు. కాని కాంగ్రెస్ వారు వెళ్ళి represent చేయగానే Union recognise చేయబడిందని, registration ఒప్పుకోబడిందని ఆ Labour Officer తెలియ చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ వారు Labour Department లో కూడా రాజకీయాలు ప్రవేశ పెట్టారు. ఇటువంటివి మంచివి కావని నేను మనవి చేస్తున్నాను.

*శ్రీ డి. సంజీవయ్య:- అధ్యక్షా: ఈ Demand మీద 17 మంది గౌరవసభ్యులు మాట్లాడి చాలావరకు నిర్మాణాత్మకమైన సూచనలు చేసినందుకు సంతోషిస్తూ వారిని నేను అభినందిస్తున్నాను. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రిగారు demand ను ప్రవేశపెడుతూ చేసిన ఉపన్యాసంలో, మన రాష్ట్రంలో ఎన్ని factories ఎన్ని labour unions ఉన్నాయో, ఎన్ని cases labour tribunal కు refer చేశారో తెలుపలేదని అన్నారు. వీటిని గురించిన లెక్కలన్నీ నా వద్ద ఉన్నాయి. అవన్నీ చదివి కాలం వృధాచేయడం ఇష్టంలేక చదవలేదు. వారు ఆ విధంగా అన్నారు కాబట్టి, వారు అడిగిన లెక్కలే కాకుండా మిగతావన్నీ కూడా తెలియ చేస్తాను. 1-11-1956 నుంచి 23-2-1958 ఆఖరు వరకు labour tribunal కు 82 కేసులు refer చేయగా, 62 కేసులు తీర్మానమైనవి, ఇంక 20 కేసులు పరిష్కారం కావలసి ఉన్నాయి. హైద్రాబాద్ labour courts కు 16 కేసులు పంపగా 3 పరిష్కారమైనాయి, మిగిలినవి pending గా ఉన్నాయి. గుంటూరు labour courts కు 36 కేసులు పంపగా 15 కేసులు తీర్మానమై, మిగిలినవి pending గా ఉన్నాయి. 1956 సంవత్సరంలో register అయిన factories ఆంధ్రలో 386, తెలంగాణాలో 220 మొత్తం factories యింతవరకు register అయినవి 603 కలుపుకొని, ఆంధ్రలో 2,985, తెలంగాణాలో 370 ఉన్నాయి.

ఇక ప్రమాదాలు చాలా ఎక్కువైనాయని కొందరు సభ్యులన్నారు. అది నిరాధారమైన విషయమని నేను చెబుతున్నాను. ఆంధ్రప్రాంతంలో 1956 సంవత్సరంలో 18 fatal, 1241 non-fatal accidents జరిగాయి. తెలంగాణాలో fatal 6, non-fatal 2,838 జరిగాయి ,ఆంధ్రలో 1956 సంవత్సరంలో fatal accidents 18 ఉంటే 1957 సంవత్సరంలో 14 మాత్రమే ఉన్నాయి. Non-fatal 1956 లో 1241 ఉంటే 1957 లో 927మాత్రమే తెలంగాణాప్రాంతంలో 1956 లో fatal 6, non-fatal 2,838 ఉంటే 1957 లో ఒక fatal case, non-fatal cases 1325 మాత్రమే జరిగాయి.

సుదర్శనంగారు Factory Acts ను ఎంతవరకు అమలు జరుపుతున్నారు? కార్మికులకు కలుగచేస్తున్న వసతులేమిటని అడిగారు. Canteens ఆంధ్రలో 64 తెలంగాణాలో 16; rest sheds ఆంధ్రలో 90, తెలంగాణాలో 19; క్రిషిస్ ఆంధ్రలో 87, తెలంగాణాలో 15 ఉన్నాయి.

రాజమల్లుగారు "labour unions కు encouragement ఇవ్వడంలేదు. అవి దెబ్బ తింటున్నాయని" చెప్పారు. Unions దెబ్బతినడంలేదు. Number of unions registered as on 1-7-1957 లో 681 ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 54 unions register అయినాయి. మొత్తం 723 unions ఉన్నాయి. వాటిలో మొత్తం membership 1,78,690 చట్టాలను strict గా అమలు జరపడం లేదని, officers సరిగా ప్రవర్తించడం లేదని కొంతమంది సభ్యులు విమర్శించారు. అవి కొంత వరకు నిజమై ఉండవచ్చు అందరూకూడా ధర్మరాజులు, సత్య హరిశ్చంద్రులు ఉంటారని చెప్పడానికి నేను సిద్ధంగాలేను. Officers వల్ల లోపాలేమైనా ఉంటే, ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తే తప్పకుండా చర్య తీసుకొంటుంది. Judicial Bodies ను గురించి విమర్శచేయడం మంచిది కాదను కుంటాను.

మిస్టర్ స్పీకర్:- Judicial Bodies ను గురించి attack చేయకూడదని రూలింగు, అల్లా attack చేయడం తప్పు, ఇంకెప్పుడూ చేయకండి,

శ్రీ డి. సంజీవయ్య:— తీవ్రంగా విమర్శ చేశారు. గొప్పతప్పు. చాలా తప్పు.

మిస్టర్ స్పీకర్:— Judges యొక్క ప్రవర్తనను గురించికానీ, ఆ Judges ను మీరు appoint చేశారు, వారీవిధంగా తీర్మానాలు చేశారు, ఈ విధంగా చేయలేదు, పక్షపాతం అని కాని, అటువంటి మాటలు కాని ఇక్కడలనకూడదు, ఇది మన రూలింగు. ఇదివరకు తెలియక చెప్పినా ఇకముందు మాత్రం చెప్పవద్దు.

శ్రీ బి. శ్రీరామమూర్తి:- Constitution of the Tribunal గురించి ఏమైనా ప్రశ్నించవచ్చా?

మిస్టర్ స్పీకర్:— ప్రభుత్వాన్ని మీరు రాజ్యాంగం ప్రకారం Judges ను ఏర్పాటు చేయమని అడగవచ్చు Experienced hands ను వేయమని అడగవచ్చు అంతేకాని ఆ Judges కు law తెలియదని, ఎందుకు పనికిమాలిన వారని చెప్ప కూడదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- Labour leaders ను వేయండని చెప్పవచ్చా?

శ్రీ డి. సంజీవయ్య:- ఆ విధంగా చెబితే నాకేమి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ :- ఇదివరకు ఏమి జరిగిందో నాకు తెలియదు. ఇకముందు జరగవలసింది చెప్పాను. ఆ విధంగా చెయ్యక, యింకో విధంగా చేస్తేతప్పు.

శ్రీ డి. సంజీవయ్య:- రాజ్యాంగ చట్టంప్రకారం Judges appointment ను గురించి వారికి ఉండవలసిన qualifications గురించి మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు. కాని ఆ Judges ఇచ్చిన Judgements కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయి, కార్మికుల కడుపుల్లో మంటలు లేస్తున్నాయని అనడం అన్యాయం, గొప్పతప్పు మీరు రూలింగు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అధ్యక్షా! ఇప్పుడుమీరు చెప్పింది మాకు clear గా understand కాలేదు. Judgements ఇస్తూ Acts లోని లోపాలను చూపించి నపుడు. ఆ లోపాలను overcome చేయడానికి ప్రభుత్వం అనేక సార్లు ఆ చట్టాలను సవరించడం మీకు తెలుసును, మాకు తెలుసును. Judges తమ Judgements లో Acts లోని లోపాలను చూపిస్తూ విమర్శచేస్తే ప్రభుత్వం Acts లోని లోపాలను సవరించుకొంటోంది. అదేవిధంగా Judgements ను మనం విమర్శించ వచ్చా? లేదా? Tribunals అంటే ఏమిటో మీరు చెప్పవలసి ఉంది. Are the Tribunals Judicial bodies? Are they subordinate to the Government? అవి ఇచ్చే తీర్పులు ప్రభుత్వానికి recommendations మాత్రమే కాని, final orders కావు. Do you call it a Judicial body? ఒక High Court Judge తీర్పు ఇస్తే అది final, అది అందరిమీద bind over గా ఉంటుంది. దానిలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీల్లేదు. అందుచే తాము దీనిపై బాగా ఆలోచించి రేపు ఒకరూలింగు యివ్వండి.

*Mr. Speaker:*– So, the hon. Member wants me to give a clear ruling tomorrow,

శ్రీ డి. సంజీవయ్య:- ఇక లచ్చన్నగారు మాట్లాడుతూ, అక్కడ ఎక్కడో గాంధిభవనంలో జరిగిన కొట్లాటలు గురించి ఇక్కడ చెప్పారు. ఎవరో ఏదో ఒకవిషయంపై వివాదపడితే దానికి ప్రభుత్వము ఎలా బాధ్యత వహిస్తున్నదో నాకు అర్థంకావడం లేదు. వీరు "యేటికొప్పాక" strike గురించి చాలవరకు తీవ్రంగా మాట్లాడారు. వీరుకూడ కొంతకాలం ఈ కార్మిక శాఖకు మంత్రిగా ఉండి, చట్టాలను బాగా అర్థం చేసుకొని, అవగాహన చేసుకొని, జీర్ణించుకొన్నవారు. బాధ్యతా యుతమైన పదవిని నిర్వహించినవారు.

ఆ చట్టాలలో ఏమి ఉన్నయో, ఎటువంటి provisions ఉన్నాయో, ఎటువంటి procedure follow కావలసి ఉన్నదో, అవి అన్నీ మరచిపోయారో, లేక కావాలని విమర్శించారో తెలియదు. దానిని illegal strike అని declare చేసినాకూడ దానిని నడిపించిన కార్మిక నాయకుల విజ్ఞత ఏమిటో కార్మికులపట్ల ఏవిధమైన శ్రేయస్సును కోరి సమ్మె సాగిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి:- On a point of order Sir, ఇక్కడ శాసన సభావేదికమీద కార్మికుల నాయకుల యొక్క విజ్ఞత, దూరదృష్టిని విమర్శనచేసే అధికారము మంత్రిగారికి ఉన్నదా?

మిస్టర్ స్పీకర్:- ఉన్నది, కూర్చోండి.

శ్రీ డి. సంజీవయ్య:- కార్మిక మంత్రియొక్క విజ్ఞత లేక వారి దూరదృష్టి ఇవన్నీ విమర్శించే అధికారాలు గౌరవసభ్యులకు ఉన్నప్పుడు, అటువంటి అధికారమే మంత్రిగారికి కూడ ఉన్నదని అనుకుంటున్నాను. అందువల్ల ఈ విషయాలు బాగా అర్థం చేసుకున్న తరువాతనే విమర్శచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

తరువాత, సుదర్శనరావుగారు కార్మికులయొక్క సంక్షేమము దృష్టిలో ఉంచుకొని కేవలం చట్టాలను అమలు పరచడమే కాకుండా, వారికి కావలసినటువంటి సౌకర్యాలు కల్పించాలని, వారిపిల్లల చదువుకోసం, ఆరోగ్యంకోసము అనేక విధముల నిర్మాణాత్మకమైన సూచనలు ప్రభుత్వము ముందు పెట్టారు. వాటిని బాగా ఆలోచన చేసి ఈ కార్మిక వర్గానికి ఎంత వరకు సహాయము చెయ్యడానికి అవకాశం ఉంటుందో అంతవరకు సహాయం చెయ్యడానికి ప్రభుత్వము సంసిద్ధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. నరసింగరావుగారు university workers strike గురించి మాట్లాడారు.

ఈ ఏటికొప్పాకలో ఏమిజరిగిందో, అదే ఈ University workers విషయంలో ఇక్కడ జరిగిందనే విషయం వారికి చెప్పినా, పట్టుదలతో వారి కార్యక్రమాన్ని కొనసాగిస్తే, దానికి ప్రభుత్వము ఎలా బాధ్యత వహించాలో తెలియ

దములేదు. కార్మిక నాయకులుగా వారికి అటువంటి పట్టుదల ఉన్నట్లైతే, prestige question గా అనుకొని ఈ యజమానులకు ఎంత బలం ఉన్నదో చూదాము అనే టటువంటి ధోరణిలో, వారు ఆలోచిస్తే యజమానులు కూడ అటువంటి పద్ధతులనే అవలంభిస్తారు. సామరస్యాన్ని సమకూర్చాలంటే, మేము చెప్పేమాటలు యజ మానులు వినాలి అనేటటువంటి పద్ధతిని మాత్రం అవలంబిస్తే మనము ఏమాత్రము ఈ కార్మికుల—యజమానుల మధ్య సామరస్యాన్ని సాధించవ్వము Give and take policy ఉండాలి. One way Traffic పద్ధతి పెట్టుకో గూడదు. Prestige మీద నిలబడగూడదు. సరియైన వాతావరణాన్ని కల్పిస్తేనే పరిష్కారానికి మార్గము ఏర్పడుతుందని వారికి నేను మనవి చేస్తున్నాను.

తరువాత Local Bodies గురించి చెప్పారు. ఈ Dearness Allowance గురించి ప్రభుత్వము ఎప్పుడు కూడ అడ్డుపడలేదు. అనేక చోట్ల ఇచ్చినట్లు నాకు జ్ఞాపకము ఉన్నది. ఇంకా కొంత మందికి ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీమతి లక్ష్మి కాంతమ్మ గారు ఏటికొప్పాక strike గురించి కొన్ని సూచ నలు చేశారు. ఇది Tribunal కి ఎందుకు పంపించకూడదు? అని అడిగారు. ప్రతి issue Tribunal కి పంపిస్తే అది ప్రభుత్వానికి రావలసిన అవసరం ఏముంది? ఏదైన సమస్య ఉత్పన్నము అయినప్పుడు తక్షణమే దానిని Tribunal కు పంప వచ్చు. యజమానులు కార్మికుల మీద ఏదైనా చర్య తీసుకున్నప్పుడు, ఇది సక్రి మము అయిన చర్యయేనా? సరియైన పద్ధతులలో తీసుకున్నారా? ఏ Procedure ను follow కావలసి ఉంటుందో ఆ procedure ను follow అయినారా? దాని ప్రకారంగా Charges frame చేసారా? ఈ విషయాలన్నీ పరీక్షించే అధికారము Labour Com- missioner కు ఉన్నది. ఆ తరువాత ప్రభుత్వానికి ఉన్నది. సరియైన పద్ధతులలో చేస్తే Tribunal కు పంపవలసిన అగత్యము ఏమి ఉంటుంది? అని అడుగుతున్నాను. అందువల్ల "ఏటికొప్పాక" Strike విషయంలో, యజమానులు చేసింది న్యాయమని వారు తీసుకున్న చర్య procedure ను follow చేసి తీసుకున్నారని మనవి చేస్తున్నాను. దానిని Tribunal కు పంపలేదని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పంపించడము అనేది ఇకముందు ఉండదని కూడ స్పష్టముగా చెబుతున్నాను.

Employment Exchanges గురించి చక్కని సలహా ఇచ్చారు. నిరుద్యోగం వల్ల బాధ పడేవారికి ఉద్యోగాలు కల్పించే నిమిత్తం కల్పవృక్షాలుగా ఇవి పని చెయ్య వలసి ఉంటుంది. దోషాలు ఉంటే తొలగించాలని అన్నారు. దానికి ప్రయత్నము చేస్తాము.

ఉద్యోగాలు కల్పించే విషయమై ఏదైన పరిశ్రమ నెలకొల్పాలంటే, ముఖ్య అవసరాలు మూడు ఉన్నాయి.

1. Man Power (Technical knowledge గల వారుగా ఉండాలి.)

2. Money.

3. Machinery.

ఇటువంటి వాటిలో Training ఇయ్యాలని. Training సంస్థలు ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. భారతదేశము మొత్తం మీద ఈ Technical Training ఇవ్వడానికి అనేక చోట్ల ఈ సంస్థలు నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడ వారితో అంగీకరిస్తుంది.

ఓసెట్టి అప్పారావుగారు విశాఖపట్టణంలో ఏదో Union ఉన్నదనీ, దానికి ఒక బడా నాయకుడు ఉన్నాడని చెప్పారు. ఆ బడా నాయకుడు, అప్పారావు గారా లేక ఇంకెవరైనానా? వీరిద్దరికి మధ్యన ఈ సంఘర్షణ వచ్చిందా, అనే సందేహం నాకు కలిగింది. అది ఇక్కడ చెప్పేదానికన్న, Vishakapatnam కే వెళ్ళి వీరు బడానాయకులో, వారు బడా నాయకులో, మల్ల యుద్ధం చేసో, ఇంకా ఏ రకంగానో అయినా తేల్చుకొని విజయకాంతను చేబట్టితే నేను సంతోషిస్తానని, వారికి మనవి చేస్తున్నాను.

ఏటికొప్పాక గురించి వారు కూడా చెప్పారు. అందరికీ ఒకటే సమాధానం. శ్రీ బసవ మానయ్యగారు ఏమిటో బాగా చదివారు. I could not follow. Short-hand writers కూడా వ్రాసుకున్నారో లేదో నాకు నమ్మకం లేదు. ఏమయినా వర్షం వచ్చిన తరువాత పెద్ద వెల్లువ ప్రవహించినట్టుగా వారనేక సంగతులు చెప్పారు. Statistics గురించి, Religious Endowments గురించి, Labour ను గురించి, Fire Stations గురించి ఎన్నో రకాలయిన suggestions చెప్పారు. అవన్నీ రికార్డులలో ఉంటాయి. ఏవయినా useful suggestions ఉంటే ప్రభుత్వం పరిశీలించి అంగీకరిస్తుందని సమాధానం చెబుతున్నాను. శ్రీ రాజగోపాలనాయుడుగారు Employment Exchanges గురించి ఒక చిన్న సలహా యిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతి శాఖను కొన్ని లెక్కలు అడుగుతుంది. "ఎంతమందిని మీరు చేర్చుకున్నారు. Employment Exchanges ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించినారు" అని అడుగుతుంది. ఎవరయినా Employment Exchanges ద్వారా ఉద్యోగం ఏర్పాటు చేయకుండా ఇతరత్రా స్వతంత్రంగా ఉద్యోగాలు యిస్తే అట్టివారిపై చర్య తీసుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అటువంటి పద్ధతినే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు జరపడానికి ప్రయత్నం చేయాలన్నారు. అదేమిటో భారత ప్రభుత్వానికి వ్రాసి ఆ వివరాలు తెప్పించి పరిశీలన చేస్తాం. Bus Workers కు కల్పించిన వసతులను లారీ వర్కర్లకు కూడా కల్పించాలన్నారు. ఇంతకు ముందే అనేక కార్మిక నాయకులు యీ విషయాన్ని నా దృష్టికి తెచ్చారు. అది పరిశీలనలో వున్నది. దానిని పరిష్కారం చేయడా

నికి సత్వర ప్రయత్నం చేస్తాం. అంతే కాకుండా ఈ ఉద్యోగ సాధన కార్యాలయాలకు సంబంధించి భారత ప్రభుత్వంవారు ఒక చట్టాన్ని తీసుకొని రావాలని చూస్తున్నారు. సర్వీసు కమీషనుకు వెళ్లకుండా యితరత్రావుండే ఖాళీలన్నీ Employment Excanges ద్వారా భర్తీ చేయవలసి ఉంటుందనే ఉద్దేశ్యంతో చేయబోతున్నారు. అది వస్తే యావత్భారత దేశానికి వర్తించే చట్టంగా వుంటుంది కాబట్టి మనకుండే కష్టాలు కూడా తొలగిపోతాయి. శ్రీ కె. యల్. నరసింహారావుగారు R. T. D గురించి ముఖ్యమంత్రిగారు కాంగ్రెసు Workers కు interview యిచ్చారని, ఇతరులు వస్తే interview యివ్వలేదని చెప్పారు. ఇతరులు అడిగి ఉంటే interview యిచ్చే వారు. ఎవరడిగినా తప్పకుండా interview యిస్తారు. దానికేముంది? కమ్యూనిస్టు శాసన సభ్యులు వస్తే interveiw యివ్వడం లేదా? వారిచ్చిన కాగితాలు తీసుకొని చర్య తీసుకోవడం లేదా? అందువల్ల అటువంటిదేమీ జరిగిఉండదు. ఆ సమయంలో ఎవరో వచ్చి ఉంటారు. చూచి ఉంటారు. వారడిగిన దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రతి మంత్రి మీద, ముఖ్యమంత్రిగారి మీద ఉంటుంది కాబట్టి ఆ విషయుగా చెప్పి ఉంటారు.

శ్రీ కె. యల్ నరసింహారావు :- Recognised union కు జాస్తి అవకాశం యివ్వకుండా ఎవరితోనో మాట్లాడారు.

* శ్రీ యన్. సంజీవరెడ్డి :- దానికి కొన్ని పద్ధతులున్నాయి. ఆ శాఖను నిర్వహించే డిప్యూటీ సెక్రటరీలున్నారు. కాగితాలను డిప్యూటీ సెక్రటరీలకు పంపి. చర్చలఫలితాలపై వారిచ్చే నివేదిక ననుసరించి చర్యతీసుకుంటాము. నా స్నేహితులను పిలువనంపించుకొని మాట్లాడ్డంలో తప్పేమీలేదు. ప్రతిరోజు ఎంతమందినో పిలువనంపించుకొని మాట్లాడుతాను. ఆ individual right నాకుంది. కాంగ్రెసు వాదులతో మాట్లాడేహక్కు కూడా నాకుఉంది. Deputation రావడానికి అందరికీ హక్కుంది. మీ Deputation ను Official గా చూచాను. Official గా వ్రాస్తే official గా చర్యలు పుచ్చుకున్నాం. వాళ్ళను పిలిచినట్టే నన్ను పిలువలేదంటే ఎట్లా? ఎవరిపైన ప్రేమవుంటే వారిని ఎక్కువగా పిలుస్తాం. ఎక్కువగా చూస్తాం 'నాకూ ప్రేమచూపలేదు' అంటే ఇదెక్కడిది? ఇదేమీ అయ్యేపని కాదు.

శ్రీ కె. యల్. నరసింహారావు :- నేను చెప్పేది ఆదేనండీ.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, శ్రీ సంజీవరెడ్డిగారు వారి కిష్టంవచ్చినవారిని చూడవచ్చును. అది వారి స్వంతవ్యవహారం. కాని ఒక యూనియను రిప్రజెంటేషనుకని ముఖ్యమంత్రి వద్దకు పోతే వారిపాత్ర వేరుగా ఉంటుంది.

శ్రీ యస్. సంజీవరెడ్డి :- చేసినపనికూడా అదే. వారడిగిన పని చేశామని చెప్పాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అవతల యూనియన్‌కు అవకాశం యిచ్చి వీరికివ్వలేదు.

శ్రీ యస్. సంజీవరెడ్డి :- వారిని individual గా చూసేహక్కు ముఖ్య మంత్రికి వున్నది. వీరడిగినదానికి సమాధానం యిచ్చాము Deputy Secretary ని చూడమన్నాము. R. T. D. వాళ్ళను examine చేశారు రిపోర్టులన్నీ వచ్చాయి. పరిశీలన చేశారు. అంతేగానీ, "ముఖ్యమంత్రి ఎవరో స్నేహితులను చూశారు. ఆ విధముగా నన్ను చూడలేదు" అనకూడదు. I do not think any Chief Minister can possibly see anybody like that.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ముఖ్య మంత్రిగానే పోటీ యూనియన్ వారిని కలుసుకొన్నారని పత్రికలలో వచ్చింది. Radio కూడా announce చేసింది.

మిస్టర్ స్పీకర్:- ఎవరిని చూస్తే వారినల్లా రేడియో announce చేస్తుంది.

శ్రీ డి. సంజీవయ్య: శ్రీ జి. వెంకటస్వామి గారు మాట్లాడుతూ Management "లేబర్ సతా జారహాహై" అంటే సతాయిస్తున్నారు, వాళ్ళను కష్ట పెడుతున్నారు, అన్నారు. వాళ్ళను కష్ట పెట్టే పరిస్థితి ఎక్కడయినా ఉంటే తప్పకుండా Labour Department దృష్టికి తీసుకు రావచ్చును. కార్మిక మంత్రి దృష్టికి తీసుకు వస్తే అట్టి అక్రమాలు జరుగకుండా తప్పకుండా చేస్తాం. శ్రీ సి. పి తిమ్మా రెడ్డిగారు religious endowments మీద మాట్లాడుతూ ఆశ్రమానికిసహాయం కావాలన్నారు. ఆంధ్రప్రాంతంలో Common Good Fund ఒకటిఏర్పాటు చేశారు. మత సంస్థలుదానికి విరాళాలిస్తాయి. అక్కడనుంచి ఏదయినా సహాయంపొంది ఆ ఆశ్రమాన్ని అభివృద్ధి చేసి వేదాంతమో, విజ్ఞానమో పెంపొంద జేయడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. శ్రీ సత్యనారాయణ రాజు గారు ఏటికొప్పాక గురించి మాట్లాడారు. దానికింతకు ముందే సమాధానం యిచ్చాను. ఆ తరువాత శ్రీ రాజా సాగి సూర్య నారాయణ రాజు గారు మాట్లాడుతూ కార్మికుల, యజమానుల మధ్య సంబంధం భార్యా భర్తల మధ్య సంబంధంవలె ఉండాలన్నారు. అది బాగానే వుంటుంది. ఒకోసారి కొట్లాడుకున్నా మళ్ళీ కలుసుకునే అవకాశాలున్నాయి. ఒకరి నొకరు అర్థం చేసుకొనే పరిస్థితులుండాలి. కార్మిక నాయకులు అటువంటి వాతావరణాన్ని తప్పకుండా కలుగ జేస్తారని నమ్ముతున్నాను. వారింకో విషయం చెప్పినారు. ఆంధ్ర ప్రాంతంలో ధనం ఉన్నవారున్నా అక్కడ labour disputes ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఎందుకు పెట్టుబడి పెట్టాలని విరుత్సాహంగా వున్నారు. అటువంటి పరిస్థితులు కల్పించవద్దు అని శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు చెప్పారు. ఇదే మాట

నేను అజాం జాహి మిల్ వర్కర్సు సంఘంలో ఉపన్యాసం చేస్తూ చెప్పినట్టు జ్ఞాపకం ఉంది. అందువల్ల కార్మిక నాయకులు అట్టి వాతావరణాన్ని కల్పించి మన ఆంధ్ర దేశం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను. శ్రీమతి అమ్మన్నరాజాగారు ఫైర్‌స్టేషన్సు గురించి ఫైర్ సర్వీసెస్ గురించి మాట్లాడారు. పల్లెటూర్లలో ఎక్కువగా గుడిశెలు కాలిపోతున్నాయి కాబట్టి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో 33 చోట్ల fire stations ఉన్నాయని చెప్పాను. ప్రతి గ్రామంలోనూ ఒక fire station ను పెట్టడానికి అవకాశంలేదు. నా మొదటి ఉపన్యాసంలో "90 వేల పైగా ఉండే గ్రామాలకు సంబంధించిన ఉత్సాహవంతులగు యువకులను ప్రోగుచేసి కమిటీలను ఏర్పాటుచేసి ఎక్కడయినా fire outbreak అయితే దాని నాపడానికి దానినుంచి ఆస్తులను, ప్రాణాలను రక్షించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి" అని చెప్పాను. ఈ సంవత్సరం అదులాపురంలోనూ, నిజామాబాదులోనూ, రెండు క్రొత్త Stations పెడుతున్నారని కూడా చెప్పాను. తంజావూరులో బెంగుళూరులో, మదరాసులో ఉన్న పాత తెలుగుగ్రంథాలనుతెప్పించడానికి ప్రయత్నం చేయాలన్నారు. అద్ది విద్యామంత్రిగారు చూస్తున్న విషయము. తప్పకుండా వారికి దానిని మనవిచేస్తాను. ఒకవేళ ఆ పుస్తకాలు యిక్కడికి తీసుకురావడానికి అవకాశం లేకపోతే వాటి copies అయినా తీసుకురావడానికి ప్రయత్నించాలని చక్కని సలహా యిచ్చినారు. అది అమలు పరచడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. తరువాత మత సంస్థలకు ఏరియా కమిటీలను వేస్తున్నప్పుడు వారిలో స్త్రీలను ఒకరినైనా ఎందుకు వేయకూడదన్నారు. "ఒక్కరుకాదు, 50% అడగటానికి మీకు హక్కు ఉంద"ని నేను అన్నాను. 50% కాకపోయినా కొంతమందినయినా ఆసక్తితో పనిచేసేవారిని వేయవచ్చు. దేముడంటే నమ్మకంలేని నాస్తికులను వేస్తే యేమి లాభం? ఆస్తికులుగా వుండి జీర్ణదేవాలయాల పునరుద్ధరణకోసం కంకణం కట్టుకుని ముందుకు వచ్చేవారుంటే తప్పకుండా స్త్రీలనుగాని, పురుషులను గాని, కమ్యూనిస్టులనుగాని ఎవరినైనా వేయడానికి అభ్యంతరం లేదు.

శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి-జనరల్) :- ఆడవాళ్ళకు ప్రత్యేకమయిన అభ్యంతరం పెట్టకూడదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య:- అభ్యంతరం పెట్టడంలేదనే చెప్పాను. శ్రీ అంజయ్యగారు మాట్లాడుతూ పోలీసు జులుం జరుగుతున్నది, జరుగకూడదన్నారు. ఎక్కడ జరిగినాయో నాకు తెలియదు. కొట్లాటలు జరిగి తలకాయలు పగిలే పరిస్థితి వస్తే తప్పకుండా Police protection మాత్రమే కాదు, 144 Section అమలుచేయవలసి వస్తుంది. గుంటూరులో జరిగిన సంఘటన జ్ఞాపకం చేస్తున్నాను. అందువల్ల అట్టి

పరిస్థితి తీసుకురాకుండా తీవ్రమైన చర్యలు తీసుకొనే అవకాశం ప్రభుత్వానికి కల్పించకుండా చేయవలసిన బాధ్యత ప్రత్యేకంగా లేబరునాయకుల మీద వున్నది. అందువల్ల వారు తప్పకుండా సహకరిస్తారనుకొంటున్నాను. Alwyn agreement లో నుంచి కొన్నిభాగాలను వారు చదివినారు. ఆ అగ్రిమెంటు యింతకుముందు తెచ్చి నాకు చూపించారు. అది Labour Commissioner సమక్షంలో యజమానులూ, కార్మికులూ చేసుకున్న agreement. ఇంత అమాయకమైన పరిస్థితిలో కార్మిక నాయకు లెందు కున్నారో నాకేమీ అర్థం కావడంలేదు. ఒకవైపు Retired High Court Judge ఇచ్చిన judgement లు సరిగాలేవని, న్యాయంగా లేవని విమర్శించడానికి తాహతు కలిగిన వారు అక్కడ ఏమి agreement వ్రాసుకున్నాం? "ఎక్కడ సంతకం పెడుతున్నాం? మన death warant ను sign చేస్తున్నాను" అనే ఆలోచన చేసుకోకుండా అర్థంలేకుండా, అవగాహన చేసుకోకుండా దానికి ఒప్పుకునే నాయకులున్నారంటే నాకు చాలా బాధగావుంది అటువంటివి జరుగకుండా లేబరు కమీషనరు కార్మికులకు బాహాటంగా జరిగే అన్యాయాలను అరికట్ట లేదన్నారు.

Labour Commissioner అది ఏ పరిస్థితులలో చేయవలసి వచ్చినదో నాకు తెలియదు. Labour నాయకులు అయిన వారు దానిని బాగా పరిశీలించిన పిమ్మట చెబితే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. శ్రీ ఎం. ఎస్. రాజలింగంగారు మంచి సలహాలు యిచ్చారు. భాగస్వామ్యము విషయములో మేము పదేపదే Government of India కు వ్రాస్తున్నాము. రెండుమాసాల క్రితము దానిని గురించి చర్చించే నిమిత్తం ఒక Senior Officer ను పంపాము. అక్కడ జరిగిన సంప్రతింపులు నా దగ్గరకు ఇంకా రాలేదు. వచ్చిన తరువాత చర్య తీసుకోవడానికి ప్రయత్నిస్తాము. ఈ సందర్భములో I. L. O. Conventions వున్నాయి. ఈ సలహాను పాటించడానికి నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వానికి అభ్యంతరం లేదు వీలైన చోటల్లా భాగస్వామ్యము కల్పించాము. Report గురించి దానిలో recommendations అయినా సరే ఇమ్మన్నారు. ఈ సమావేశము అయ్యేలోపున summary అయినా ఇప్పించవలసినదిగా వారు కోరారు. చాలా కాలముగా వున్న report త్వరగా pubilsh చేసి సభ్యులకు అందచేయడానికి ప్రయత్నము చేస్తామని హామీ యిస్తున్నాను. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో ఉన్న రెండు సంఘాలను విలీనీకరణ చేయాలనే సందర్భములో గవర్నమెంటు pressure ఉన్నదని అన్నారు. నాకు ఏమీ తెలియదు. వారికి తెలుసునేమో నాకు తెలియదు. ఆఖరున మాట్లాడిన రాజమల్లుగారు unions క్రొత్తగా రావడము లేదని అన్నారు. దానికి సమాధానము చెప్పాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 56 సంఘాలు ఏర్పడినవి. అందువల్ల ఇది నిరాధారమైన నేరారోపణ. Implementation లో ఆలస్యము జరుగుతుంది అంటున్నారు అనవసరముగా. ఇది ఒక పద్ధతి అయిపోయింది. ఆఫీసరులు ఆఫీసుకు రావడము లేదు. వారు ఎవ్వరు

ఇచ్చినా మాట్లాడ్డము లేదు అంటున్నారు. దానిని ignorant generalisation అని అంటారు. ఫలానాచోట జరిగిందని దానిని మంత్రిగారికో Commissioner గారికో చెప్పినట్లయితే వారు చర్య తీసుకొనక పోతే నేరారోపణ చేస్తే బాగుంటుంది కాని అది లేదని, ఇది లేదని Sweeping allegations చేయడము మంచిది కాదని వారికి మనవి చేస్తున్నాను. 30 సంత్సరాలనుంచి పని చేస్తున్నవారికి శాశ్వతముగా ఉద్యోగము కల్పించాలన్నారు. High Ways Department లో ఉన్న వారి సంగతి ఈ విధముగానే ఉంది. అందరికి తెలిసిన విషయమే. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము ఉద్యోగాలు యిస్తారా. Contingencies లోనుంచి వారికి జీతాలు యిస్తారు. సంవత్సరం కాగానే ఉద్యోగము నుంచి బయటకు పోయినట్లు తిరిగి కొత్త సంవత్సరము రాగానే వారికి ఉద్యోగాలు ఇవ్వడము జరుగుతూనే ఉంటుంది. High ways లో వున్న ఉద్యోగులకు కొన్ని సౌకర్యాలు కల్పించినట్లు నేను విన్నాను. వారికి కల్పించుకొన్నపుడు water works, లో గాని electricity శాఖలో గాని పనిచేసే వారికి ఈ విధముగా contingencies లో నుంచే జీతాలు draw చేస్తారు. అటువంటివారికి సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నము చేస్తాను. University labour ను గురించి వాగ్దానాలను యిచ్చినానని చెప్పారు. ఆ వాగ్దానాల ప్రకారము ప్రవర్తించ లేదని ఒక allegation చేశారు. నేను ఎవరికివాగ్దానము చేసినానో నాకు తెలియదు. ఏమిచేయలేదో నాకు తెలియదు. దానిని గురించి పరిశీలన చేసి చూస్తానని మనవి చేస్తున్నాను. ఈయన అందరిని మాటలలోనే ముగ్గులను చేస్తున్నాడు పనిచేయడము లేదు అనే పేరు అయినా నాకు లభించినందులకు సంతోషము. నామాటలకు వీరు మోసపోయి, ముగ్ధులై వెళ్లిపోతున్నారు అనేది తెలుస్తున్నది. అట్లా కొంతపని కూడా చేయించుకొనగలరని ఆశిస్తాను. Labour Commissioner office లో వుండడని allegation చేస్తున్నారు. ఏటికొప్పాకలో గాని, ఎక్కడయినా strike జరిగి వుంటే అక్కడకుగాని, లేక వుయ్యూరులో పంచదార మిల్లువారు strike notice ఇస్తే అక్కడకుగాని పోకూడదా? అని అంటారు. ఆఫీసులో లేకపోతే ఆఫీసులో లేడని అంటారు. ఒకవైపు ఆ ప్రదేశాలకు వెళ్లాడని, ఇంకొక వైపు ఆఫీసులో ఉండడని allegations చేస్తున్నారు. ఎక్కడయినా తగాదాలు వచ్చినపుడు అక్కడకు వెళ్లి ఆదుర్దాతో ఆసక్తితో పరిష్కరిద్దామని అక్కడకు వెళ్లవలెనా లేక ఆఫీసులో కూర్చొనవలెనా? ఆయన శక్తికొలది పని చేస్తున్నాడు. ఆయన ఆంధ్రలోనే Tour చేస్తాడు తెలంగాణాకు రాడు అని ఒక ఆరోపణ వుంది. తెలంగాణాలో ఎక్కువ పరిశ్రమలున్నవి. ఆంధ్రలో తక్కువవున్నవి. కాని అదృష్టమో దురదృష్టమో కాని ఆంధ్రలోనే ఎక్కువ గలభాలు, కల్లోలాలు జరుగుతూ వుంటాయి. అటువంటి ప్రాంతాలకుపోయి వాటిని పరిదిద్దవలసిన బాధ్యత వారిమీద వుంది కనుక అక్కడకు వెడుతున్నారు. ఇక్కడ ఏదైన ఆగత్యము వస్తే ఇక్కడకు తప్పక వస్తారు. సిరుపూర్, సిర్‌సిల్కు మొదలైన పెద్దపరిశ్రమలవారు ఒక

agreement చేసుకొన్నారు. D. B. R. మిల్లులో ఉన్న తగాదాను ఆల్విన్ లో ఉన్న తగాదాను పరిష్కారము చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. తగాదాలు హెచ్చుగా లేవు కాబట్టి ఈ ప్రాంతాలలో పర్యటన చేయలేదేమోనని భావిస్తాను. ఆఫీసులలో కూడా politics వస్తున్నాయి అంటున్నారు. ఎక్కడనుంచి వస్తున్నవో నాకు తెలియదు మా మిత్రులు అక్కడకు వెళ్ళి వారికి అటువంటి రాజకీయాలు నేర్పుతున్నారేమో కాని వాస్తవముగా అటువంటి రాజకీయాలు లేవు. ఏ మంత్రివచ్చి ఈ రాజకీయాలు వారిలో ప్రవేశ పెడుతున్నారు. అదినాకు అర్థమగుటలేదు. అటువంటి ప్రవర్తన గలిగినవారు మంత్రివర్గలో లేరని నేను వారికి మనవి చేస్తున్నాను. ఏమైన విషయాలు ఉంటే నాతో చెప్పి చేయించుకోవాలి కాని చెప్పకుండా అసెంబ్లీ వచ్చేటప్పటికి ఒక జాబితా తయారుచేయడము చదవడం మంచిదికాదు. నాతో చెప్పుట జరుగుటలేదు. ఏపని అయినా నాతోచెప్పి చేయించుకొంటే బాగుంటుంది. శాసనసభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. వారు చేసిన సూచనలను తప్పక అమలు జరుపడానికి ప్రయత్నిస్తాను అని హామీ యిస్తున్నాను. ఇప్పుడు ప్రతిపాదించిన కోత తీర్మానాలన్నింటి ఉపసంహరించు కొని ఏకగ్రీవముగా యీ పద్దుకు ఆమోదము తెలిపెదరని ఆశిస్తున్నాను.

*Mr. Speaker.* The question is:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous departments by Rs. 100

బాల్య వివాహము, ద్విభార్య సంబంధముల వివాహము, జూదములు, మొదలగు దురాచారములను అరికట్టలేనందులకు, కనీసము పశుబలిని గూడ ఆపలేనందులకు.

The motion was negatived .

*Mr. Speaker:* The question is

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

నిర్మల బీడి పర్కుర్పు కూలీల తగాదాలను మరియు వారి నష్టపరిహారమును తగురీతివి పరిశీలన చేయలేనందులకు

The motion was negatived

*Sri Pillulamarri Venkateswarlu*: I demand a division, Sir

The House then divided

Ayes – 27 Noes – 88

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

భైంసా గ్రామములో కూలీలకు మరియు గుమాస్తాలకు ఆదివారము సెలవులు యివ్వక వారికి సరయిన సౌకర్యములు ఇవ్వక చట్టవిరుద్ధతను అపుదల చేయలేక యజమానులకు సహాయపడుచుంచినందులకు

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

సస్యముల అంచనా సరిఅయిన పద్ధతులలో చేయక దొంగలుబ్దములను చూపించినందులకు.

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

అవి, ఇవి అంటూ అసులెక్క చూపించనిపద్దు అన్యాయమని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు

The motions were negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

అంటరానితనము మరియు బాల్యవివాహములు ద్విభార్య వివాహములను అపుదల చేయలేనందులకు

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,32,600 for other Miscellaneous Departments by Rs. 100

For the failure of the Government to publish the recommendations of the Wage Boards constituted by the previous Hyderabad Government.

The motion was negatived.

*Sri Pillalamarri Venkateswarlu*: I demand a division, Sir

The House then divided.

Ayes – 28 Noes – 92

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

For the failure of the Government to refer industrial disputes in the Government or quasi - Government concerns to the Tribunals or Industrial Courts.

The motion was negatived.

*Sri Pillalamarri Venkateswarlu*: I demand a division, Sir.

The House then divided

Ayes - 28 Noes - 93

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the costitution of industrial Courts and Tribunals and their functions.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Micsellaneous Departments by Rs. 100

వ్యవసాయ కూలీలకు కనీసవేతనాల చట్టాన్ని రాష్ట్రమంతటా అన్వయింప జేయుటలో జాప్యంచేస్తున్నందులకు

The motion was negatived.

*Sri R. Narayana Reddy*: I demand a division, Sir.

The House then divided

Ayes - 28 Noes - 95

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by - Rs. 100

గ్రామాలలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల నిర్ణయం చట్టముప్రకారం లేని కారణాన కూలీలకు కలుగుతున్న యిబ్బందుల గురించి

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

To discuss the Government labour policy.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,04,31,600 for other Miscellaneous Departments by Rs. 100

నాగార్జునసాగర్ కార్మికుల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించక పోవడం గురించి చర్చించుటకుగాను

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,04,31,600 under Demand No. XXVI-Other Miscellaneous Departments".

The motion was adopted.

*The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 13th March, 1958.*